వరంగల్ వార

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 17 జనవరి 2026 16 పేజీలు



## మా సర్కార్ బడికి సాటి రాదు
# ఏ కార్పొరేట్ బడి

- ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడం మన అందరి బాధ్యత
- తల్లిదండ్రుల సహకారంతోనే మా బడి అభివృద్ధి
- ప్రధానోపాధ్యాయుడు లడె రవీందర్

3లో



# మేడారంలో జన జాతర

2లో





- జనసంద్రమైన జంపన్న వాగు
- భక్తులతో కిటకిటలాడిన మేడారం వీధులు
- సంక్రాంతి అనంతరం పోటెత్తిన భక్తజనం
- 10 లక్షల పైగా దర్శనానికి వచ్చినట్లు అంచనా



ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త : దక్షిణాది కుంభమేళాగా ఖ్యాతికెక్కిన మేడారం సమ్మక్క సారలమ్మ మహాజాతరకు శుక్రవారం భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. మహా జాతరకు పది రోజులు సమయం ఉండగానే సంక్రాంతి పండుగ సెలవులలో భక్తుల రాక ఒక్కసారిగా పెరిగింది. ఒక్కరోజులోనే 10 లక్షల మందికి పైగా భక్తులు సమ్మక్క సారక్క దర్శనానికి వచ్చినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.

# ఆ ఊరు కాకతీయులదే

- రాణిరుద్రమ రెండవ కూతురు ముమ్మడమ్మ
- ఆనాటి ముమ్మునూరు ప్రాంతం నేటి మామునూరు
- ఆ ప్రాంతంలో నిర్మించిన శివుని (ముమ్ముడమ్మ) దేవాలయం ప్రత్యేక సాక్ష్యం
- కాకతీయుల కాలంలో ప్రత్యేక పూజలందుకున్న శివుని (ముమ్ముడమ్మ) దేవాలయం
- నేడు భూమిలో కనుమరుగవుతున్న శివుని దేవాలయం
- పురావస్తు శాఖ ముమ్మడమ్మ చరిత్ర తీయాలంటున్న గ్రామస్థులు

2లో

వరంగల్ సిటి జనవరి16 ప్రభాతవార్త : తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను నలుదిశలకు విస్తరింపజేసిన ఘనత ప్రధానంగా కాకతీయులకే దక్కుతుంది. మూడు శతాబ్దాలకు పైగా సాగిన వారి సుదీర్ఘ పాలనలో, కాకతీయు లు తెలంగాణ చరిత్రపై చెరగని ముద్ర వేశారు. ఓరుగల్లును రాజధానులు గా చేసుకొని సుమారు 300 సంవత్సరాల పాటు రాజ్యాన్ని పాలించిన వారు, అనేక ఆలయాలు, కోటలు, చెరువులు, ప్రజోప యోగ కట్టడాలను నిర్మించి శిల్పకళా వారసత్వాన్ని సృష్టించారు. ఆనాటి కట్టడాలు నేటికీ చరిత్రకు మోన సాక్షాలుగా నిలుస్తున్నాయి.



# శర్మజీ శభాష్..!



జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త, జనవరి 16ః జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో వైద్యఆరోగ్యశాఖ అభివృద్ధిలో అరుదైన ఘట్టం ఆవిష్కృతం కాబోతుంది. ఉత్తర తెలంగాణ వరప్రదాయినిగా ఉన్న ఎంజీఎంకే పరిమితం అయిన ఎంఆర్ఐ సేవలు త్వరలో జయశంకర్ భూపాల పల్లి జిల్లాలో అందుబాటులోకి రానున్నాయి. నీతిఆయోగ్ వెనుకబడిన జిల్లాల్లో ఒకటిగా ఉన్న జయశంకర్ భూపాలపల్లి జిల్లా... సిఎస్ఆర్( కార్పోరేట్ సోషల్ రెస్పాన్స్ బులిటి)నిధులు సమకూర్చు కునేందుకు అన్ని అర్హతలు కలిగి ఉంది. ఇదే అంశంను ప్రధాన అస్త్రంగా మలుచు కున్న కలెక్టర్ రాహుల్‌శర్మ జిల్లాకు వివిధ ప్రైవేటు కంపెనీల ద్వారా నిధుల వరద పరిస్తున్నారు.



- జిల్లా వైద్యాభివృద్ధికి కలెక్టర్ రాహుల్‌శర్మ విశేషకృషి
- ప్రజలకు అందుబాటులో తెస్తున్న మెరుగైన వైద్యసదుపాయలు
- హెచ్‌డిఎఫ్‌సి సిఎస్ఆర్ నిధులు రూ. 12కోట్లతో ఎంఆర్ఐ మిషన్ మంజూరు
- ఎంజీఎం తరువాత ఉమ్మడి జిల్లాలో భూపాలపల్లిలోనే ఎంఆర్ఐ ఏర్పాటు
- మార్చి నెలఖారులోగా వినియోగంలోకి ఎంఆర్ఐ మిషన్
- కలెక్టర్ ప్రోత్స హంతో ఇప్పటికే జీజీహెచ్‌లో సిటీ స్కాన్ ఏర్పాటు

2లో

# శభాష్ శర్మ జీ...

జిల్లా వైద్యాభివృద్ధికి కలెక్టర్ రాహుల్‌శర్మ విశేషకృషి

ప్రజలకు అందుబాటులో తెస్తున్న మెరుగైన వైద్యసదుపాయలు

హెచ్‌డిఎఫ్‌సి సిఎస్ఆర్ నిధులు రూ. 12కోట్లతో ఎంఆర్ఐ మిషన్ మంజూరు

ఎంజీఎం తరువాత ఉమ్మడి జిల్లాలో భూపాలపల్లిలోనే ఎంఆర్ఐ ఏర్పాటు

మార్చి నెలఖారులోగా వినియోగంలోకి ఎంఆర్ఐ మిషన్

కలెక్టర్ ప్రోత్సహంతో ఇప్పటికే జీజీహెచ్‌లో సిటీ స్కాన్ ఏర్పాటు



**జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త, జనవరి 16:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో వైద్యఆరోగ్యశాఖ అభివృద్దిలో అరుదైన ఘట్టం ఆవిష్కృతం కాబోతుంది. ఉత్తర తెలంగాణ వరప్రదాయినిగా ఉన్న ఎంజీఎంకే పరిమితం అయిన ఎంఆర్ఐ సేవలు త్వరలో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అందుబాటులోకి రానున్నాయి. నీతిఆయోగ్ వెనుకబడిన జిల్లాల్లో ఒకటిగా ఉన్న జయశంకర్ భూపాలపల్లి జిల్లా... సిఎస్ఆర్( కార్పోరేట్ సోషల్ రెస్పాన్స్‌బులిటి)నిధులు సమకూర్చుకునేందుకు అన్ని అర్హతలు కలిగి ఉంది. ఇదే అంశంను ప్రధాన అస్త్రంగా మలుచుకున్న కలెక్టర్ రాహుల్‌శర్మ జిల్లాకు వివిధ ప్రైవేటు కంపెనీల ద్వారా నిధుల వరద పరిస్తున్నారు. ఇప్పటికే జిల్లా కేంద్రంలోని జీజీహెచ్‌కు (ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి) రూ.3.5 కోట్లతో సిటీస్కాన్ మంజూరు చేయించిన కలెక్టర్ రాహుల్‌శర్మ ఇప్పుడు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు సిఎస్ఆర్ నిధుల ద్వారా జీజీహెచ్‌లో రూ. 12 కోట్లతో ఎంఆర్ఐ మిషన్‌ను మంజూరుచేయించదంతో పాటు ఆ బ్యాంకుతో ఎంఓయు కుదుర్చుకున్నారు. జిల్లా ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు విశేష కృషి చేస్తున్న కలెక్టర్ రాహుల్‌శర్మను జిల్లా ప్రజలు " శభాష్ శర్మ జీ" అంటూ కీర్తిస్తున్నారు.

## ఎంజీఎం తరువాత భూపాలపల్లిలోనే

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జీజీహెచ్‌లో ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ఆధునిక వైద్యపరికరాలు ఒక్కోక్కటిగా అందుబాటులోకి వస్తున్నాయి. వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో మాత్రమే అందుబాటులో ఉన్న ఎంఆర్ఐ సేవలు ఈ సంవత్సరం మార్చి నెలఖారుకు నాటికి జిల్లాలో అందుబాటులోకి రానున్నాయి. రోగుల్లో ఉన్న వ్యాధి లక్షణాలకు గుర్తించేందుకు వైద్య పరికరాలు ఎంతో అవసరం. పెరుగుతున్న సాంకేతికతతో వ్యాధి లక్షణాలు కనుక్కోవడం సులభతరం అయ్యింది. క్యాన్సర్ వంటి వ్యాధి లక్షణాలను గుర్తించేందుకు ఎంఆర్ఐ మిషన్ సేవలు ఎంతో అవసరం. క్యాన్సర్ వంటి వ్యాధులతో పాటు కండరాలకు సంబంధిత వ్యాధుల గురించి తెలుసుకునేందుకు ఎంఆర్ఐ యంత్రం ద్వారా పరీక్ష నిర్వహించి వ్యాధిని గుర్తిస్తారు. ప్రైవేట్‌లో ఎంఆర్ఐ పరీక్షకు రూ. 5వేల ఖర్చు అవుతుంది. ఎంఆర్ఐ పరీక్ష నిమిత్తం జిల్లా ప్రజలు వరంగల్, కరీంనగర్, హైదారాబాద్ వంటి నగరాలకు వెళ్తున్నారు. జీజీహెచ్‌లో అందుబాటులోకి వస్తున్న ఎంఆర్ఐతో జిల్లా ప్రజలతో పాటు ములుగు, పెద్దపల్లి, మంచిర్యాల, మహారాష్ట్ర లోని సరోంచ పరిసరాల ప్రాంతాల ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుంది.

## కలెక్టర్ ప్రత్యేక చోరవ

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల శర్మ జిల్లా వైద్యరంగ అభివృద్ధికి రాచబాట వేస్తున్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడంతోపాటు ఆధునిక వైద్యపరికరాల ద్వారా వ్యాధుల నిర్ధారణ ఇక్కడే చేసి వైద్యం అందించే లక్ష్యంతో కలెక్టర్ రాహుల్‌శర్మ పనిచేస్తున్నారు. సిఎస్ఆర్ నిధుల ద్వారా ఆస్పత్రులను అభివృద్ధి చేసే బాధ్యతను కలెక్టర్ తన భుజాలపై మోసే ప్రయత్నం చేస్తున్నారు. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు సిఎస్ఆర్ నిధుల ద్వారా రూ. 40 లక్షలతో జీజీహెచ్‌లో డ్రాగన్ కంపెనీకి చెందిన రెండు వెంటిలేటర్స్‌ను ఏర్పాటు చేయడం, ఈసీఐఎల్ కంపెనీ ఆధ్వరంలో రూ. 3.5 కోట్లతో సిటీస్కాన్ మిషన్‌ను జీజీహెచ్‌కు అందించడంలో కలెక్టర్ విజయవంతం అయ్యారు. మరోవైపు జీజీహెచ్‌లో ఎంఆర్ఐ సదుపాయం కల్పించాలని ముందు నుంచి సంకల్పంతో ఉన్న కలెక్టర్ రాహుల్‌శర్మ ఆదిశగా విజయవంతం అయ్యారు. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు సిఎస్ఆర్ నిధుల కింద రూ. 12 కోట్లతో ఎంఆర్ఐ మంజూరు అవడంతో పాటు ఎంఓయు కుడా కుదుర్చుకోవడం జరిగింది. 2025.26 ఆర్థిక సంవత్సరం సిఎస్ఆర్ నిధుల కింద హెచ్‌డిఎఫ్‌సి జిల్లాకు ఎంఆర్ఐ మిషన్ మంజూరు చేసింది. గత 23 సంవత్సరాల్లో ఒక ఏరియాకు ఒక ప్రైవేట్ సంస్థ ఇంత పెద్ద మొత్తం లో సిఎస్ఆర్ నిధులు కేటాయించడం ఇదే మొదటి సారి గమనార్హం. కలెక్టర్ ప్రత్యేక చోరవ కారణంగానే హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు తన చరిత్రలో ఇంత పెద్దమొత్తంలో సిఎస్ఆర్ నిధులు కేటాయించడం అది కుడా భూపాలపల్లికి కావడం విశేషం.

## మార్చినెలఖారు వరకు వినియోగంలోకి

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు సిఎస్ఆర్ నిధుల ద్వారా జిల్లాకు మంజూరుచేసిన ఎంఆర్ఐ సేవలు మార్చినెలఖారు నుంచి రోగులకు అందుబాటులోకి రానున్నాయి. రూ.12 కోట్లతో 1.5 టెస్లా సామర్థ్యం కలిగిన జీఈ కంపెనీకి చెందిన మిషన్ జర్మనీ దేశం నుంచి రానుంది. 1.5 టెస్లా సామర్థ్యం కలిగిన ఎంఆర్ఐ మిషన్‌తో రోజుకు 50 వరకు స్కాన్‌లు తీసే అవకాశం ఉంది. ఇప్పటికే జీజీహెచ్‌లో ఎంఆర్ఐ మిషన్ ఏర్పాటుకు టార్న్ కీ పద్దతిలో ఏర్పాట్లు కుడా చేయడం జరిగింది. 24 గంటలు విద్యుత్ సరఫరా ఉండటంతో పాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగితే పవర్ బ్యాకప్ ఉండేలా ఏర్పాట్లు చేయనున్నారు. ఎంఆర్ఐ మిషన్‌కు 24 గంటల ఏసీ సదుపాయం కుడా చాలా ముఖ్యం. ఎంఆర్ఐ మిషన్ రాకముందే అన్ని ఏర్పాట్లు చేసేలా కలెక్టర్ రాహుల్‌శర్మ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగింది. విధులు నిర్వర్తించేందుకు అవసరమైన ఎంఆర్ఐ ఆపరేటర్ల నియమాకం చేపట్టేందుకు అధికారులు సిద్దం అవుతున్నారు.

# మేడారంలో జన జాతర

జనసంద్రమైన జంపన్న వాగు.

భక్తులతో కిటకిటలాడిన మేడారం వీధులు.

సంక్రాంతి అనంతరం పోటెత్తిన భక్తజనం.

10 లక్షల పైగా తల్లుల దర్శనానికి వచ్చినట్లు అంచనా.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** దక్షిణాది కుంభమేళాగా ఖ్యాతికెక్కిన మేడారం సమ్మక్క సారలమ్మ మహాజాతరకు శుక్రవారం భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. మహా జాతరకు పది రోజులు సమయం ఉండగానే సంక్రాంతి పండుగ సెలవులలో భక్తుల రాక ఒక్కసారిగా పెరిగింది. ఒక్కరోజులోనే 10 లక్షల మందికి పైగా భక్తులు సమ్మక్క సారక్క దర్శనానికి వచ్చినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. మేడారం వీధులు, గద్దెల పరిసర ప్రాంతాలు, జంపన్న వాగు ప్రాంతం భక్తులతో కిటకిటలాడాయి. మేడారం చేరుకున్న భక్తులు ముందుగా జంపన్న వాగులో పుణ్యస్నానాలు ఆచరించారు. అనంతరం శివసత్తుల పూనకాల మధ్య అమ్మవార్ల నామస్మరణతో గద్దెల వైపు కదిలారు. తలపై బంగారు బుట్టలు మోస్తూ, వడి బియ్యం, బంగారం, చీరలు, సారెలు, పసుపు–కుంకుమ వంటి నైవేద్యాలతో సమ్మక్క–సారలమ్మ వనదేవతలకు భక్తులు మొక్కులు చెల్లించారు. తమ కోరికలను తీర్చే కొంగు బంగారంగా ప్రసిద్ధిగాంచిన అమ్మవార్ల దయతో కుటుంబాలు సుఖశాంతులతో ఉండాలని, పిల్లా పాపలు పాడిపంటలతో వర్ధిల్లాలని భక్తులు మనస్ఫూర్తిగా ప్రార్థించారు. నూతల గద్దెల ఆవిష్కరణను భక్తులు తనివితీర కనులారా తిలకించారు. అడవుల్లో మార్మోగిన డప్పుల శబ్దాలు, భక్తుల నినాదాలతో మేడారం ప్రాంతం భక్తి పారవశ్యాన్ని సంతరించుకుంది. మొక్కులు చెల్లించిన అనంతరం భక్తులు కుటుంబ సమేతంగా కంకవనాల మధ్య పచ్చని ప్రకృతిలో వంటావార్పు చేసుకున్నారు. పిల్లలతో కలిసి ఆటపాటలతో, బంధుమిత్రులతో కలిసి భోజనాలు చేస్తూ జాతర ఆనందాన్ని ఆస్వాదించారు. అమ్మవార్ల కృపతో తిరిగి తమ ఇళ్లకు ప్రయాణమవుతూ ఈ మహాజాతరను జీవితంలో మరపురాని అనుభూతిగా మలుచుకున్నారు. భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. ట్రాఫిక్ నియంత్రణ, వైద్య సేవలు, తాగునీరు, పారిశుధ్య ఏర్పాట్లపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.



# ఆ ఊరు కాకతీయులదే

రాణిరుద్రమ రెండవ కూతురు

ముమ్మడమ్మ ఆనాటి ముమ్మనూరు ప్రాంతం నేటి మామునూరు

ఆ ప్రాంతంలో నిర్మించిన శివుని (ముమ్మడమ్మ) దేవాలయం ప్రత్యేక సాక్ష్యం

కాకతీయుల కాలంలో ప్రత్యేక పూజలందుకున్న శివుని (ముమ్మడమ్మ) దేవాలయం

నేడు భూమిలో కనుమరుగవుతున్న శివుని దేవాలయం

పురావస్తు శాఖ ముమ్మడమ్మ చరిత్ర తీయాలంటున్న గ్రామస్థులు

**వరంగల్ సిటి జనవరి16 ప్రభాతవార్త :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను నలుదిశలకు విస్తరింపజేసిన ఘనత ప్రధానంగా కాకతీయులకే దక్కుతుంది. మూడు శతాబ్దాలకు పైగా సాగిన వారి సుదీర్ఘ పాలనలో, కాకతీయులు తెలంగాణ చరిత్రపై చెరగని ముద్ర వేశారు. ఓరుగల్లును రాజధానులు గా చేసుకొని సుమారు 300 సంవత్సరాల పాటు రాజ్యాన్ని పాలించిన వారు, అనేక ఆలయాలు, కోటలు, చెరువులు, ప్రజోపయోగ కట్టడాలను నిర్మించి శిల్పకళా వారసత్వాన్ని సృష్టించారు. ఆనాటి కట్టడాలు నేటికీ చరిత్రకు మోన సాక్ష్యాలుగా నిలుస్తున్నాయి.

## ముమ్మడమ్మ పేరు తో మామునూరు

కాకతీయులు రాణి రుద్రమ, ప్రతాపరుద్రుడు కాలంలో రాజకీయంగా మాత్రమే కాక, సాంస్కృతికంగా, ధార్మికంగా, శిల్పకళా పరంగా కూడా అత్యంత ప్రాముఖ్యత కలిగిన యుగంగా పేరు సంపాదించుకున్నారు. ఈ కాలంలో రాజులతో పాటు రాజకుమార్తెలు, రాణులు కూడా గ్రామాభివృద్ధి, ఆలయ నిర్మాణాలు, ప్రజాహిత కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నట్లు చరిత్ర చెబుతోంది. రాణి రుద్రమ దేవి రెండవ కూతురు ముమ్మడమ్మ కు పడమర దిక్కున ఉన్న కొంత భాగాన్ని ఇచ్చినట్టుగా అక్కడి నిర్మాణాలు ఆధారాలు చూపిస్తున్నాయి. కాలాక్రమేనా ముమ్మడమ్మ తలపెట్టిన అభివృద్ధి పనులు దేవాలయ నిర్మాణాలు నాడు ఆ ప్రాంతమంతా ముమ్మనూరుగా నామకరణం చేసినట్టుగా ఆ ప్రాంత ఆనవాళ్లు కనిపిస్తున్నాయి. ముమ్మనూరు ప్రాంతాన్ని కాకతీయ మహారాణి రుద్రమదేవి కుమార్తె అయిన ముమ్మడమ్మ పేరు నుంచి వచ్చిందని కాలక్రమేణా నేటి మామునూరు గా మారినట్లు చారిత్రక ఆధారాలు సూచిస్తున్నాయి.

## కనుమరుగవుతున్న శివుని దేవాలయం

ముమ్మనూరు (మామునూరు) పరిసర ప్రాంతాల్లో లభించిన పురాతన ఆలయ అవశేషాలు, శిల్పఖండాలు కాకతీయుల కాలానికి చెందినవి గా



గుర్తించబడ్డాయి. రుద్రమదేవి పెద్ద కుమార్తె ముమ్మడమ్మ కాకతీయుల సంప్రదాయాన్ని కొనసాగిస్తూ గ్రామాభివృద్ధి, ఆలయ నిర్మాణాల ద్వారా తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్నారని చరిత్ర సూచిస్తోంది. ముమ్మనూరు నేటి మామునూరు లో నిర్మించిన శివుని(ముమ్మయమ్మ) దేవాలయం నేడు భూమిలో కనుమరుమవుతుంది. రాణిరుద్రమ నుండి ప్రతాపరుద్రుడు (12601323)వరకు ఓరుగల్లు లో ఎన్నో దేవాలయాల నిర్మాణాలు జరిగాయి. ముమ్మడమ్మ ప్రాంతం నేటి మామునూరు లో శివుని (ముమ్మయమ్మ) దేవాలయం లో నిత్యం పూజలతో విరాసిల్లిన దేవాలయం నేడు భూమిలో కనుమరుగవుతుండడం తో మామునూరు ప్రాంత వాసులు ఆవేదన చెందుతున్నారు. పురవాస్తు అధికారులు నిర్లక్ష్యం వీడి ముమ్మడమ్మ కట్టించిన దేవాలయం, ముమ్మనూరుఆనవాళ్లు వెలికి తీయాలని కోరుతున్నారు.

## కాకతీయుల చరిత్ర, ఆనవాళ్లు కల్గిన ప్రాంతం మామునూరు..



అరవింద్ ఆర్య చరిత్రకారుడు కార్యదర్శి టార్చ్ టీమ్ ఆఫ్ రీసెర్చ్ ఆన్ కల్చర్ అండ్ హెరిటేజ్.. కాకతీయుల చరిత్ర నేపథ్యం కల్గిన ప్రాంతంగా మామునూరు కు ప్రత్యేక స్థానం ఉంది. మామునూరు గ్రామానికి మొదటగా ముమ్మనూరు అనే పేరు ఉండేది. ఈ పేరు కాకతీయ మహారాణి రుద్రమదేవి కుమార్తె అయిన ముమ్మడమ్మ పేరు నుంచి వచ్చింది. కాలక్రమేనా ముమ్మనూరు అనే పేరు నేటి మామునూరు గా మారినట్లు చారిత్రక ఆధారాలు సూచిస్తున్నాయి. మామునూరు పరిసర ప్రాంతాల్లో లభించిన పురాతన ఆలయ అవశేషాలు, శిల్ప ఖండాలు కాకతీయుల కాలానికి చెందినవిగా గుర్తించబడ్డాయి.

# గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్టు.

**టేకుమట్ల జనవరి 16 ప్రభాతవార్త:**

టేకుమట్ల మండలంలో గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు. టేకుమట్ల ఎస్సై దాసరి సుధాకర్ తెలిపారు. వివరాల్లోకి వెళితే టేకుమట్ల మండల కేంద్రానికి చెందిన కొలుగూరి సునీల్ (35) గత కొన్ని సంవత్సరాలుగా పెయింటింగ్ వర్క్ చేసేవాడు. పెయింటింగ్ పనిలో భాగంగా 6 నెలల క్రితం కాదాసి మహేష్ బన్నీ పెయింటింగ్ పనిచేయడానికి కొలుగూరి సునీల్ వద్దకు వచ్చేవాడు. మహేష్ అప్పటినుండి టేకుమట్ల మండల కేంద్రంలో నివాసం ఏర్పాటు చేసుకున్నాడు. పెయింటింగ్ పనిచేయడం వలన ఎక్కువ డబ్బులు సంపాదించుకో పోతున్నామని ఇద్దరు వ్యక్తులు అనుకున్నారు. గతంలో మహేష్ గోదావరిఖనిలో ఉన్నప్పుడు గంజాయి వ్యాపారం చేసి తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు



సంపాదించిన విషయం సునీల్ కు చెప్పగా, ఇద్దరు కలిసి గంజాయి తక్కువ ధరకు కొనుగోలు చేసి టేకుమట్లలో గంజాయి అలవాటు ఉన్న వ్యక్తులకు ఎక్కువ ధరకు అమ్ముదామని నిర్ణయించుకున్నారు. మహేష్ కు ఉన్న పాత పరిచయాల ద్వారా తక్కువ ధరకు గంజా తెప్పించగా ఇద్దరు కలిసి టేకుమట్ల పరిసర ప్రాంతాలలో అమ్మి డబ్బులు ఎక్కువగా సంపాదించి జల్సాలు చేసేవారు. సంక్రాంతి సెలవులు కావడం వల్ల విద్యార్థులు గ్రామాలకు వస్తారని. ఉద్దేశంతో కొలుగూరి సునీల్, మహేష్ ఇద్దరు కలిసి మహారాష్ట్రంలోని చంద్రాపూర్ కి వెళ్లి 1.2 కేజీల గంజా తీసుకొని జమ్మికుంటకు ట్రైన్ లో వచ్చి అక్కడి నుండి సునీల్ టీవీఎస్ స్టార్ ప్లస్ బైక్ పై సునీల్, మహేష్ టేకుమట్ల కు వస్తుండగా. టేక్ మోటార్స్ శివారులో పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీ చేస్తుండగా పోలీస్ సిబ్బందిని చూసి సునీల్, మహేష్ లు బైక్ పై పారిపోయే ప్రయత్నం చేయగా. పోలీస్ వారు పట్టుకొని వారి వద్ద నుండి 1.2 కేజీల గంజాయి, రెండు మొబైల్స్, టీవీఎస్ స్టార్ ప్లస్ బైకు సాధనం చేసుకొని. కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు టేకుమట్ల ఎస్సై దాసరి సుధాకర్ తెలిపారు.

## నేరాలు-దారుణాలు

### ఆర్థిక సమస్యలతో ఆత్మహత్య

**మొగుళ్లపల్లి, జనవరి16: ప్రభాత వార్త:**



కుటుంబ ఆర్థిక సమస్యలతో యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని మేదరమెట్ల గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. ఎస్సై అశోక్ తెలిపిన వివరాల ప్రకారం మేదరమెట్ల గ్రామానికి చెందిన బాలవేణి అంజి(21) తన కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాదులో నివాసం ఉండేవారు. సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామానికి వచ్చారు. ఈ క్రమంలో కుటుంబ ఆర్థిక పరిస్థితుల గురించి చర్చించేవాడు. బుధవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో తన ఇంటి పక్కన గల ఇంటిలో చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న సమయంలో మృతుడు తల్లి చూసి కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు వచ్చి కిందికి దించారు. చికిత్స నిమిత్తం చిట్యాల సామాజిక ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో మార్గమధ్యంలో మృతి చెందాడు మృతుడు తల్లి బాల వేణి రాధా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## అప్పల్‌రావుపేట గ్రామంలో చోరి

**నెక్కొండ, జనవరి 16, ప్రభాతవార్త**



మండలంలోని అప్పల్‌రావుపేట గ్రామానికి చెందిన యాసం కుమారస్వామి అను అతడు ఇంటికి తాళం వేసి మేడారం జాతరకు వెళ్లాడు. శుక్రవారం గంటలకు అతని చిన్న కుమారుడైన యాసం సంపత్ రాజు అతని తండ్రి ఇంటి వద్దకు వెళ్లగా తాళం పగలగొట్టి ఉండగా ఇంటిలోకి వెళ్లి చూడగా ఇంట్లోనే గల బీరువా పగలగొట్టి అందులోని బట్టలు చిందరవందరగా పడేసి,బీరువాలో గల బంగారు ఆభరణాలు సుమారు నాలుగు తులాలు, వెండి సుమారు 10 తులాలు,నగదు సుమారు 20000 రూపాయలు వాటి మొత్తం విలువ 1,95,000 ను ఎవరో గుర్తు తెలియని దొంగలు దొంగలించారు. అతని అన్న ఇంటి తాళం పగలగొట్టి ఇంటిలోనికి వెళ్ళినారు. కానీ ఎలాంటి వస్తువులు పోలేదు అతని చిన్న కుమారుడు యాసం సంపత్ రాజు ఫిర్యాదు మేరకు నెక్కొండ సీఐ మహేందర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పాముకాటుతో మహిళా మృతి

**నల్లబెల్లి, జనవరి 16, ప్రమాతవార్త**



ఇంట్లో నిద్రిస్తున్న ఓ మహిళకు పాము కాటు వేయడంతో మృతి చెందిన సంఘటన మండలంలోని రేలకుంట గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం మండలంలోని రేలకుంట గ్రామానికి చెందిన బల్ల ఐలమ్మ (58 )ఉదయం ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో పాముకాటుకు గురైంది ఆమె పరిస్థితి విషమించడంతో గమనించిన కుటుంబ సభ్యులు 108 ద్వారా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందినట్లు సమాచారం. ఈ సంఘటన తో సంక్రాంతి పండుగ వేళ విషాదఛాయలు అలముకున్నాయని గ్రామస్తులు పేర్కొన్నారు.

## అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు

**నర్మెట, జనవరి 14 ప్రభాతవార్త :**

మకరసంక్రాంతి కనుమ పండుగలను మండలప్రజలు గురు, శుక్రవారాలలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఆడపడుచుల రాకతో గ్రామాలన్ని సందడిగా మారాయి. పిండివంటలు, గాలిపటాలు రంగవల్లులో పలు గ్రామాలలో యువత మూడు రోజులపాటు క్రికెట్ క్రీడలతో జరుపుకున్న సంబరాలు అంబరాన్ని వింటాయి. ఇప్పలగడ్డ గ్రామపంచాయతీ పరిధిలో రత్నతండాలో నూతనంగా నిర్మించ తలపెట్టిన దుర్గామాత ఆలయానికి నూతన సర్పంచ్ ధరావత్ రాజమణి రూ.ఒక లక్ష 25వేల ఒక వంద 16 విరాళంగా అందజేశారు. ఆలయ నిర్మాణ కమిటీకి శుక్రవారం నగదును అందజేయగా సర్పంచ్ కుటుంబ సభ్యులను కమిటీ సన్మానించింది. కార్యక్రమంలో ధరావత రాజునాయక్, యువకులు, కమిటీ సభ్యులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



## గ్రామాలలో వెల్లివిరిసిన సంక్రాంతి సంబురాల



**నర్సంపేట, జనవరి 16, ప్రభాతవార్త**

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని డివిజన్‌లోని పలు గ్రామాలలో పండుగ సంబరాలు ఘనంగా జరిగాయి. ప్రతి సంవత్సరం జనవరి మాసంలో వచ్చే మూడు రోజుల పండుగ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు అయిన బోగి, రెండవ రోజు సంక్రాంతి, మూడవ రోజు కనుమ పండుగలను జరుపుకుంటారు. పండుగ ముందు నుంచి ప్రతి ఇంట్లో ఆడపడుచులు రకరకాల పిండి వంటలను తయారు చేసుకోవడం ఇంటి ముందు వాకిళ్లలో రంగు రంగుల ముగ్గులతో అలరించి, ముగ్గుల మధ్యలో ఆవు పేడతో తయారు చేసిన బొడ్డెమ్మల మధ్యలో గడి గరుకపూస పెట్టి చుట్టు నవదాన్యాలను ఉంచుతారు. ఇలా మూడు రోజులు ఇండ్ల ముందు రంగు రంగుల ముగ్గులు వులుస్తాయి. కొన్ని గ్రామాలలో హరిదాసులు ఇంటింటికి తిరుగుతారు. ఈ సంవత్సరం నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన సర్పంచ్‌లు కొత్త ఉత్సాహంతో ఆటల పోటీలు నిర్వహించారు. ఇంటిల్లిపాతి సభ్యులందరు సంతోషంగా మూడు రోజులు గడిపారు. నర్సంపేట పట్టణంలో కూడా పండుగ సందర్భాన్ని పురస్కరించుకొని ఆటల పోటిలతో పాటు శాంతి సేవ రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పశువుల పోటీలు పలువురిని ఆకట్టుకున్నాయి. డివిజన్ వ్యాప్తంగా సంక్రాంతి సంబురాలను ప్రజలు ఉత్సాహంగా జరుపుకున్నారు.

## కన్నుల పండువగా కనుమ పండుగ

**నెక్కొండ, జనవరి 16, ప్రభాతవార్త**

నెక్కొండలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం కనుమ పండుగ కన్నుల పండువగా సాగింది. ఆలయంలో కొలువుతీరిన దేవతా మూర్తులకువిశేష పూజలు చేసి రుద్రాభిషేకం చేశారు. అనంతరం గోపూజ కార్యక్రమాన్ని సంప్రదాయ బద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పల్లె సంస్కృతి వ్యవసాయ జీవన విధానానికి ప్రత్యేకగా నిలిచే గోమాతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి వేద మంత్రోచ్చారణల మధ్య గో పూజ చేశారు. సకల దేవతా స్వరూపంగా నిలిచిన గోమాతలను పుష్ప మాలలతో అలంకరించి, గంధం పసుపు కుంకుమ, అక్షతలతో ఆరాధించారు గోవులకు పచ్చిక, ధాన్యాలు, అరటిపండ్లు తదితర ప్రత్యేక ప్రసాదాలను సమర్పించారు. అనంతరం ఆలయ అర్చకులు బివియన్ శాస్త్రి వేద ఆశీర్వచనం చేసి భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు.గోవులకు దానా బస్తా అందించారు.కనుమ పండుగలో గోపూజ నిర్వహించడం ద్వారా వ్యవసాయ అభివృద్ధి కుటుంబసభ్యులు గ్రామ సమృద్ధి సిద్ధిస్తాయని పేర్కొన్నారు. గోపూజ ద్వారా భారతీయ సంప్రదాయాలు, విలువలు తరతరాలకు అందుతాయన్నారు. రైతు జీవనానికి ఆధారమైన గోమాతలకు కృతజ్ఞతాభావంతో కనుమ పండుగ రోజున ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు.కనుమలో గోపూజ ప్రాశస్తం, విశేషాన్ని వేద జ్యోతిష పండితులు బూరుగుపల్లి శ్రవణ్ కుమార్ శాస్త్రి ఈ సందర్భంగా వివరించారు. ఆధ్యాత్మిక దృష్టిలో గోమాతను సర్వదేవత స్వరూపిణిగా భావిస్తారని, ఈ గోపూజ ద్వారా సకలదేవతల ఆశీస్సులు లభిస్తాయని, కేవలం పూజకే పరిమితం కాకుండా గోవుల పట్ల మానవ బాధ్యతని

తెలియజేసే సందేశం ఇందులో అంతర్లీనంగా నింపబడి ఉందని ,కనుమ లో గోపూజ కృతజ్ఞత, సంప్రదాయం, ఆధ్యాత్మికత, వ్యవసాయ జీవనం చేసే అన్నదాతల ఆచారాలను సమ్మిళితం చేసే బహుళ ప్రయోజనకర కార్యక్రమంగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి మెంబర్ కొంగర హైమావతి, శ్రీరామలింగేశ్వర సేవాసమితి బాధ్యులు డింగరి శేష పవన్ కుమార్, భూపతి వీరన్న, మార్త రాజు, నంగునూరి కృష్ణమూర్తి, డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్లు, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన తండాల్లో రోడ్డు పనులు ప్రారంభం



**చెన్నారావుపేట, జనవరి 16, ప్రభాతలవార్త**

మండలంలోని ఉమ్మడి ఎల్లాయిగూడెం గ్రామ పరిధిలోని గిరిజన తండాల్లో శుక్రవారం బీటీరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం అయ్యాయి. ఈ మేరకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో చెరువుకొమ్ముతండా గ్రామం నుండి పదహారుచింతల్‌తండా గ్రామ పరిధిలోని నక్కలగుట్టతండా వరకు ఐటిడిఏ ద్వారా రోడ్డు నిర్మాణానికి రూ.96లక్షలు మంజూరి అయ్యాయి. అట్టి బీటీ రోడ్డు నిర్మాణ పనులను ఆయా గ్రామాల సర్పంచ్‌లు మైబూసింగ్ రాథోడ్, భూక్య ఉమ మోహన్‌నాయక్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలకు కట్టుబడి దశల వారిగా అమలు చేస్తుందన్నారు. ముఖ్యంగా గిరిజనులకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రానున్న రోజుల్లో ఎమ్మెల్యే సహకారంతో మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సునిత వీరన్ననాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు నర్సునాయక్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన పెద్ది

**నర్సంపేట, జనవరి 16, ప్రభాతవార్త**

బిఆర్ఎస్ పార్టీ నర్సంపేట పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకట



నారాయణ గౌడ్ అత్త వేముల పూలమ్మ శుక్రవారం మృతిచెందగా నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి వారి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించ్నారు. అనంతరం వారి కుటుంబాన్నీ ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్, ఖానాపూర్ మాజీ ఎంపీపీ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, జిల్లా నాయకులు, బిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్లు, యువజన విభాగం నాయకులు, పట్టణ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.




# సురక్షిత ప్రయాణం.. సుఖమయ జీవనం

**"అరైవ్ అలైవ్"**

**కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ పిలుపు**

ప్రభాతవార్త ప్రతినిధి జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన "అరైవ్ అలైవ్ " కార్యక్రమంలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆదేశాల మేరకు జయశంకర్ భూపాలపల్లి అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్ ఆధ్వర్యంలో భూపాలపల్లి పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఉద్యోగులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ.. రోజురోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనేనని తెలిపారు. ద్విచక్ర



వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లు, ఇతర వాహనాల్లో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. ఇవి చిన్న నియమాలుగా కనిపించినప్పటికీ, ప్రమాద సమయంలో ప్రాణాలను కాపాడే అత్యంత కీలక భద్రతా చర్యలని వివరించారు. అధిక వేగంతో వాహనాలు నడపడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, మొబైల్ ఫోన్ వినియోగిస్తూ వాహనం నడపడం వంటి ప్రమాదకర అలవాట్లను పూర్తిగా నివారించాలని కోరారు. అలాగే ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్డు సంకేతాలను తప్పనిసరిగా పాటిస్తూ వాహనాలు నడిపితే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. "అరైవ్ అలైవ్ " కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం ప్రతి వ్యక్తి సురక్షితంగా తన గమ్యస్థానానికి చేరుకోవడమేనని పేర్కొంటూ, ఇందుకోసం ప్రభుత్వ ఉద్యోగులు ముందుగా రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ ప్రజలకు ఆదర్శంగా నిలవాలని అడిషనల్ ఎస్పీ పిలుపునిచ్చారు. అనంతరం రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటిస్తూ, ట్రాఫిక్ నిబంధనలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కృషి చేస్తామని పోలీస్ ఉద్యోగులతో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు.

## బాధిత కుటుంబాలకు పుట్ట మధు పరామర్శ

కాటారం, జనవరి 16, ప్రభాతవార్త



కాటారం మండలం ధన్వాడ గ్రామంలో బొలిశెట్టి లింగయ్య, మంథని సారక్క లు ఇటీవల మరణించగ వారి కుటుంబాలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ శుక్రవారం పరామర్శించారు. మృతుల ఆత్మశాంతి చేకూరేలా వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వారి వెంట బిఆర్ ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, బిఆర్ ఎస్ పార్టీ కాటారం మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు, మాజీ ఎంపిటిసి తోట జనార్ధన్, కాటారం సర్పంచ్ పంతకాని సడవలి, ప్రతాపగిరి సర్పంచ్ వూర వెంకటేశ్వరరావు, కొండగొర్ల వెంకటస్వామి, గాలి సడువలి, జక్కు శ్రవణ్, శ్రీలక్ష్మి చౌదరి, ఉప్పు సంతోష్, తొంబర్ల రమణ, బోడ తిరుపతి, బోడ కొండల్, తూటి మనోహర్, కొండపర్తి మురారి, జిమ్మిడా వంశీతో పాటు ఉన్నారు.

## ముగ్గుల పోటీలతో గ్రామంలో చైతన్యం

**సర్వాయిపేటలో ముగ్గుల పోటీలకు ఐక్యత**

**సృజనాత్మకతకు నిదర్శనంగా ముగ్గుల పోటీల కార్యక్రమం**

పలిమెల, జనవరి 16, ప్రభాతవార్త



సంక్రాంతి పండుగను పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలం సర్వాయిపేటలో గ్రామ సర్పంచ్ లంగారి రాజు ఆధ్వర్యంలో గ్రామస్థుల భాగస్వామ్యంతో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలిమెల ఎస్సై జంగిలి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రమేష్ మాట్లాడుతూ.. సర్వాయిపేట గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా కనిపించని ఐక్యతను ఇప్పుడు చూస్తున్నామన్నారు. గ్రామస్థులు, మహిళలు, విద్యార్థులందరూ కలిసి పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఈ ఐక్యతను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తూ సృజనాత్మకతను పెంపొందించాలన్నారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నతమైన ప్రభుత్వ ఉద్యోగాలను లక్ష్యంగా పెట్టుకొని కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సర్పంచ్ లంగారి రాజు మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. విద్యార్థులకు అన్ని విధాలుగా సహకరిస్తామని, ముఖ్యంగా స్కాలర్‌షిప్‌లు, పాఠశాలల సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు. అందరూ కలిసి గ్రామాభివృద్ధికి తోడ్పడి సర్వాయిపేట గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కుమ్మరి శంకరమ్మ, ఏఐపీఎస్ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు దుర్గం ఆనంద్, సర్వాయిపేట వార్డు సభ్యులు బౌతు సమ్మయ్య , యూత్ నాయకులు బౌతు రాం చందర్, మాజీ సర్పంచ్ కుమ్మరి మల్లయ్య, మాజీ ఎంపీటీసీ సిరిశెట్టి రాజన్నతో పాటు నాయకులు దుర్గం మల్లయ్య, కుమ్మరి బాపు రావు, లంగారి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు. ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా రూ. 2016/, రెండవ బహుమతిగా రూ. 1516/ , మూడవ బహుమతిగా రూ. 1016/, నాల్గవ బహుమతిగా రూ. 516/ నగదును ఎస్ఐ రమేష్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంతో గ్రామంలో పండుగ వాతావరణాన్ని నెలకొల్పడంతో పాటు సామాజిక చైతన్యానికి నిదర్శనంగా నిలిచింది.



## కాళేశ్వరం దేవస్థానం ఆదాయం రూ.34,42,588

మహదేవపూర్, జనవరి 16, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో గల శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం కాళేశ్వరం యొక్క హుండీలను శుక్రవారం ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్. మహేష్ ఆధ్వర్యంలో హుండీలు విప్పి డబ్బులు లెక్కించడం జరిగినట్లు తెలిపారు. హుండీల పర్యవేక్షణాధికారిగా ఇన్స్పెక్టర్ యం. అనిల్ కుమార్ పాల్గొన్నారు. 3 నెలలకు గాను 34,42,598/ రూపాయల ఆదాయం వచ్చినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి ఎస్ మహేష్, పర్యవేక్షణాధికారి యం. అనిల్ కుమార్, యూనియన్ బ్యాంక్ సిబ్బంది, దేవస్థానం అర్చక స్వాములు, సిబ్బంది, , శ్రీ వల్లి సేవ ట్రస్ట్ కరీంనగర్, శ్రీ వెంకట అన్నమాచార్య సేవా సమితి సభ్యులు, నరసింహ సేవా సమితి హైదరాబాద్ సభ్యులు, శ్రీ రాజరాజేశ్వర సేవ సమితి సభ్యులు పాల్గొన్నారు.

## పంచాయతీ అభివృద్దే ధ్యేయం

**సర్పంచ్ బాల్నే జగదీశ్వర్ రెడ్డి**

**చిదినేపల్లిలో పారిశుద్ధ్య పనులు వేగవంతం**

కాటారం, జనవరి 16, ప్రభాతవార్త

కాటారం మండలం చిదినేపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని బొప్పారంలో శుక్రవారం పారిశుద్ధ్య పనులు వేగవంతం చేయడం జరిగినదని సర్పంచ్ బాల్నే జగదీశ్వర్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ బాల్నే జగదీశ్వర్ రెడ్డి, ఉప సర్పంచ్ కొర్రల రాజయ్య, పంచాయతీ కార్యదర్శి దేవేందర్, గ్రామ ప్రజలు డా. మంతెన రాజయ్య, ఎలా చిన్నయ్య, మంతెన వెంకట్, మంతెన అన్వేష్, మురుకుట్ల నవీన్, మంతెన రమేష్ ,పందుల చంద్రయ్య, ఎలా రాములు పాల్గొన్నారు. గ్రామంలో ప్రతి వాడలో చెత్త తీయడం, ఊరి మొదట్లో పేరుకుపోయిన పిచ్చి మొక్కలు బ్లేడ్ బండి సహాయంతో తొలగించడం జరిగినదని తెలిపారు.



## ఎరైవ్ - ఎలైవ్ ' కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతపై అవగాహన

**పలిమెలలో పోలీసుల అవగాహన కార్యక్రమం**

పలిమెల, జనవరి16, ప్రభాతవార్త



'ఎరైవ్ – ఎలైవ్ ' కార్యక్రమంలో భాగంగా పలిమెల పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం పలిమెల గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలిమెల ఎస్సై జంగిలి రమేష్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలను పాటించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రాణాపాయాలు జరిగే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనాలు నడిపే ప్రతి వ్యక్తి వద్ద చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు వాహనానికి సంబంధించిన పత్రాలు ఉండాలని తెలిపారు. రోడ్డు భద్రత నిబంధనలు ఉల్లంఘించినట్లయితే భారీ జరిమానాలు విధించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్‌ను పాటిస్తూ ప్రమాదాలను నివారించేందుకు సహకరించాలని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వారందరి చేత రోడ్డు భద్రత నియమాలను పాటిస్తామని ఎస్సై ప్రతిజ్ఞ చేయించారు. అవగాహన కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది, విద్యుత్ శాఖ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, గ్రామ యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

## నియమాలు పాటిస్తూ వాహనాలు నడపాలి

మొగుళ్లపల్లి, జనవరి16,ప్రభాత వార్త:



వాహనాలు నడిపే సమయంలో వాహన దారులు రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ వాహనాలు నడపాలని తహసిల్దార్ జి. సునీత, ఎంపిడిఓ సురేంద సురేందర్ గౌడ్, ఎస్, ఐ అశోక్ వాహన దారులకు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో రోడ్డు భద్రత ప్రమాదాల నివారణ పై అవగాహణ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...వాహన దారులు రోడ్డు భద్రత నియమాలు పాటిస్తే వాహన దారులు ప్రమాద బారిన పడకుండా ఉంటామన్నారు. ప్ర వాహన ధరుడు విధిగా హెల్మెట్ వాడాలని, సిట్ బెల్ట్ తప్పక ధరించాలని సూచించారు. వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మా సర్కార్ బడికి సాటి రాదు ఏ కార్పొరేట్ బడి

**-ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడం మన అందరి బాధ్యత**

**-తల్లిదండ్రుల సహకారంతోనే మా బడి అభివృద్ధి**

**-ప్రధానోపాధ్యాయుడు లడె రవీందర్**

**నల్లబెల్లి, జనవరి 16, ప్రభాతవార్త**

ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా సకల సౌకర్యాలు ఏర్పాటుచేసిన ఆ కార్యక్రమాలు అడవి



కాసిన వెన్నెల కనుమరుగయ్యే ఉండడం పట్ల పలువురు విద్యావంతులు మేధావులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి తరుణంలో మా సర్కారు బడికి సాటి రాదు ఏ కార్పొరేట్ బడి అని నినాదిస్తూ మండలంలోని అత్యధిక విద్యార్థులు కలిగిన పాఠశాలగా నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన మండల ప్రాథమిక పాఠశాలను విద్యార్థుల కళకళలతో ఉపాధ్యాయులు



తీర్చిదిద్దారు. వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన మండల ప్రాథమిక పాఠశాలలో 202425 సంవత్సరంలో కేవలం 57 మంది విద్యార్థులు ఈ పాఠశాలలో విద్యను అభ్యసించగా గత విద్యా సంవత్సరంలో ఐదవ తరగతి పూర్తి చేసుకుని పదిమంది విద్యార్థులు మరో పాఠశాలకు వెళ్లిపోయారు. ఈ నేపథ్యంలో నాలుగో తరగతి విద్యార్థులు ప్రభుత్వ గురుకుల ప్రవేశ పరీక్షలు రాసి ఆరుగురు విద్యార్థులు అర్హత సంపాదించి వెళ్ళిపోయారు. దీంతో 57 మంది విద్యార్థులు ఉన్న మండల ప్రాథమిక పాఠశాలలో 16 మంది విద్యార్థులు వెళ్లిపోగా 41 మంది విద్యార్థులకే పరిమితం అయిపోయిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను పాఠశాల ఓ తరుణంలో మూసివేసే పరిస్థితి నెలకొంది. ఇది గమనించిన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లడె.రవీందర్ తో పాటు సహ ఉపాధ్యాయులు జి.శోభారాణి, జి.రాంబాబు,పి.బద్రీనాథ్, కే.గోవర్ధన్, పి.రవికుమార్, లు మండల కేంద్రంలోని ప్రతి ఇంటి తలుపు తట్టి ప్రభుత్వ పాఠశాలలో ఉన్నటువంటి సౌకర్యాలను ఉపాధ్యాయుల విద్య అర్హతలను విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి ప్రభుత్వ బడులే ముద్దు ప్రైవేట్ పాఠశాలలు వద్దు అనే నినాదంతో ముందుకు సాగారు,దీంతో 2025 26 విద్యా సంవత్సరంలో ఏకంగా 75 మంది విద్యార్థులు ఈ పాఠశాలలో ప్రస్తుతం విద్యను అభ్యసిస్తున్నారు.

మండలంలోని ఏ మండల ప్రాథమిక పాఠశాలలో లేనంత విద్యార్థులు ఈ ప్రాథమిక పాఠశాలలో ఉండడం విశేషం. అర్హత అంకితభావం అనుభవం కలిగిన ఉపాధ్యాయులతో నిర్వహిస్తున్న ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడం మన అందరి బాధ్యతని పాఠశాల ప్రధానోపాధ్యాయులతో పాటు సహ ఉపాధ్యాయులు స్థానికులను కోరారు. మరోపక్క మండల కేంద్రంలో పేరు గాంచిన కార్పొరేట్ పాఠశాలలు రెండు ఉన్నప్పటికీ ప్రభుత్వ పాఠశాల వైపే విద్యార్థుల తల్లిదండ్రులు మొగ్గు చూపడం అభినందనీయమని మేధావులు విద్యావంతులు పేర్కొన్నారు. మధ్యాహ్న భోజనానికి విద్యార్థులకు ప్రభుత్వం అందించే కొలత ప్రకారం మేనుకు అదనంగా పాఠశాల ప్రాంగణంలోనే కూరగాయలు ఆకుకూరలు పండించి విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించి విద్యార్థులు సంపూర్ణ ఆరోగ్యంతో మన ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించేలాగా చేయడమే తమ వంతు




కర్తవ్యమని ఉపాధ్యాయ సిబ్బంది పేర్కొన్నారు. ఏది ఏమైనాప్పటికీ అనుభవం అంకితభావం అర్హత కలిగిన ప్రభుత్వ ఉపాధ్యాయుల చే నిర్వహించబడుతున్న ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడం మన అందరి బాధ్యతని పలువురు వారి అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

## మోంథా తుఫాను నష్టాన్ని పరిశీలించిన కేంద్ర ప్రభుత్వ బృందం



**నెక్కొండ, జనవరి 16, ప్రభాతవార్త**

ఇటీవల సంభవించిన మోంథా తుఫాన్ ప్రభావంతో జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు కేంద్ర ప్రభుత్వ బృందం శుక్రవారం పలు ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించింది.నలుగురు ప్రతినిధులు కేంద్ర వ్యవసాయ రైతు సంక్షేమ సంచాలకులు పొన్ను స్వామి నేతృత్వంలో నిశాంత్ మిశ్రా, శ్రీనివాస్, రాహుల్ బఖేటిలతో కూడిన కేంద్ర బృందం, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలిసి నెక్కొండ మండలంలోని చంద్రుగొండ, బొగ్గులకుంట తండా, దీక్షకుంట గ్రామాల్లో పర్యటించిన కేంద్ర బృందం, తుఫాన్ కారణంగా ధ్వంసమైన రోడ్లు, కల్వర్టులు, బ్రిడ్జీలు, నీట మునిగిన వరి పంట, దెబ్బతిన్న పంట పొలాలు, పశువుల నష్టం తదితరాలను క్షుణ్ణంగా పరిశీలించింది.వట్టేవాగు వరద పంటలను నష్టం జరిగిన పంటపొలాలను పరిశీలించారు. దీక్షకుంట గ్రామంలో కూలిపోయిన ప్రభుత్వ పాఠశాల భవనాన్ని కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక రైతులు తమ పంటలకు జరిగిన నష్టాన్ని కేంద్ర బృందానికి వివరించారు.ఈ కార్యక్రమంలో డీఆర్ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి, జిల్లా ఉద్యానాధికారి శ్రీనివాసరావు ,జిల్లా పశుసంవర్ధక అధికారి శ్రీనివాసరావు, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ గౌతమ్, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా పశుసంవర్ధక అధికారి బాలరాజు, ఆర్డీఓసుమా, డీఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, జిల్లా సంక్షేమ అధికారి, జిల్లా పంచాయతీ రాజ్ ఇంజినీర్ ఇజ్జగిరి, ఇరిగేషన్, రెవెన్యూ, విద్యాశాఖలతో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.తుఫాన్ వల్ల జరిగిన నష్టాన్ని సమగ్రంగా అంచనా వేసి, నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించనున్నట్లు ేబృందం తెలిపింది.

## విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన ఎమ్మెల్యే

**నర్సంపేట, జనవరి 16, ప్రభాతవార్త**




మండలంలోని లక్నేపల్లి గ్రామంలో యంగ్ స్టార్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ క్రీడోత్సవాల ముగింపు కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, వారి కుమారుడు వియుక్త్ రెడ్డి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలు నిర్వహించడం చాలా సంతోషకరమని,దీంతో సంక్రాంతి వంటి పండు గలు గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడే పండుగలని, ఇలాంటి కార్యక్రమాల ద్వారా మహిళల్లో సృజనాత్మకత వెలుగులోకి వస్తుందని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తోంది. మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం,రూ.500కే గ్యాస్ సిలిండర్,ఇందిరమ్మ ఇళ్ల పథకం వంటి పథకాలతో మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తోందని అన్నారు.మహిళలు బలపడితేనే గ్రామాలు,రాష్ట్రం అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు.యువతలో ఐకమత్యం పెరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మద్దిమేడారానికి పోటెత్తుతున్న భక్తజనం

**నల్లబెల్లి, జనవరి 16, ప్రభాతవార్త**

మండలంలోని నాగరాజు పల్లి శివారు మద్ది మేడారం జాతర శుక్రవారం భక్తుడు పోటెత్తడంతో జాతర ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. సంక్రాంతి పర్వదినం సెలవులను పురస్కరించుకొని గత నాలుగు రోజుల నుండి మద్ది మేడారం జాతర సమ్మక్క సారలమ్మ వనదేవతలను భక్తులు దర్శనం చేసుకున్నారు. శుక్రవారం వనదేవతలకు ఎత్తు బెల్లం (బంగారం) పచ్చని సమర్పించారు అనంతరం జాతర పూజారి దురిశెట్టి నాగరాజు సమ్మక్క. సారక్క. పగిడిద్దరాజు. గోవిందరాజు. జంపన్నతో పాటు నాగేంద్ర స్వామి పుట్టకు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాద వితరణ చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాతర చైర్మన్ పబ్బు రాజేష్. పరిసర గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా సాగిన శ్రీలక్ష్మిచెన్నకేశవస్వామి జాతర

**చెన్నారావుపేట, జనవరి 16, ప్రభాతవార్త**

మండలంలోని లింగగిరి గ్రామంలో గల శ్రీలక్ష్మిచెన్నకేశవస్వామి జాతర కన్నుల పండుగగా జరిగింది. మకరసంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఇక్కడ జాతర కోలాహలంగా జరుగుతుంది. ప్రతి యేటా మాదిరిగానే ఈ ఏడాది కూడా జాతర నిర్వాహణకు ఏర్పాట్లు ముమ్మరంగా చేశారు. గురువారం ఉదయం నుండే భక్తులు ఆలయం వద్దకు తరలివచ్చారు.



భక్తులంతా గుట్టపైకి చేరుకొని ఆలయంలో భగవంతున్ని దర్శించుకున్నారు. శ్రీలక్ష్మినర్సింహస్వామితో పాటు శ్రీదేవి, భూదేవిలకు ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్నారు. గుట్టముందు ఎదుగా ఉన్న గద్దె వద్ద భక్తులు కానుకలు కట్టారు. సంతానం కలుగాలంటూ పెళ్లి అయిన యువతులు పూజలు నిర్వహించి కొరివిదండాలు తీశారు. అర్ధరాత్రి అయినా కూడా జాతర భక్తులతో నిండిపోయింది.

**-గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు...**

భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా



గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో తగిన ఏర్పాట్లు చేపట్టారు. సర్పంచ్ మెడబోయిన రజిత కుమారస్వామి నిత్యం ఏర్పాట్లను పర్యవేక్షించారు. త్రాగునీటి సౌకర్యం, విద్యుత్ దీపాల ఏర్పాటు ఆలయం పైకి వెళ్లేందుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వసతి కల్పించారు.

**-పోలీసుల పటిష్ట బందోబస్తు....**



జాతరలో ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా చెన్నారావుపేట పోలి3సుల ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు చేపట్టారు. నర్సంపేట ఏసీపీ రవీందర్‌రెడ్డి, నెక్కొండ సీఐ శ్రీనివాస్, స్థానిక ఎస్ఐ రాజేష్‌రెడ్డి, నెక్కొండ ఎస్ఐ మహేందర్‌రెడ్డి, ఖానాపురం ఎస్ఐ రఘుపతితో పాటు 60మంది సిబ్బంది విధుల్లో పాల్గొన్నారు.

**-మొక్కులు చెల్లించుకున్న నేతలు....**



లింగగిరి జాతరకు వివిధ పార్టీల నేతలు తరళివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తన కుమారుడు దొంతి అవియుక్త్ రెడ్డితో కలిసి గుట్టపైకి చేరుకొని శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి మొక్కులు చెల్లించుకున్నారు. వీరి వెంట పాలాయి శ్రీనివాస్, సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, సిద్దెన రమేష్ ఉన్నారు. సర్పంచ్ ఎమ్మెల్యే దొంతికి శాలువా కప్పి సన్మానించారు. అలాగే మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆలయానికి చేరుకున్నారు. గుట్టపైన స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. వీరి వెంట పార్టీ అధ్యక్షులు బాల్నె వెంకన్న, జక్క అశోక్‌యాదవ్, కొమ్ము రమేష్‌యాదవ్, కంది కృష్ణచైతన్యరెడ్డి, మురహరి రవి ఉన్నారు. కాగా గ్రామ సర్పంచ్ మాజీ ఎమ్మెల్యేకు కండువా కప్పి ఘనంగా సన్మానించారు.

## ఆలయనిర్మాణానికి విరాళం

**నర్మెట్:** ఇప్పలగడ్డ గ్రామపంచాయతీ పరిధిలో రత్నతండాలో నూతనంగా నిర్మించ తలపెట్టిన దుర్గామాత ఆలయానికి నూతన సర్పంచ్ ధరావత్ రాజమణి రూ.ఒక లక్ష 25వేల ఒక వంద 16 విరాళంగా అందజేశారు.



ఆలయ నిర్మాణ కమిటీకి శుక్రవారం నగదును అందజేయగా సర్పంచ్ కుటుంబ సభ్యులను కమిటీ సన్మానించింది.

# మేడారంలో టీజీవోస్ ములుగు జిల్లా గోడపత్రిక, టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరణ

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.



తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా గోడపత్రిక, టేబుల్ క్యాలెండర్‌ను మేడారం సమ్మక్కసారలమ్మ సన్నిధిలో జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకర ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ టీజీవో అసోసియేషన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. మేడారం జాతర నిర్వహణలో ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వారికి కేటాయించిన విధులను సమర్థంగా నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టీజీవో అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడు ఎం. సంపత్‌రావు (అడిషనల్ కలెక్టర్ - లోకల్ బాడీస్), కార్యదర్శి కందుల జీవన్‌కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ డి. రాజు, జాయింట్ సెక్రటరీ రాజేశ్వరరావు, డీఆర్‌డీఓ శ్రీనివాస్‌రావు, కొమురయ్య, యశ్వంత్, ప్రకాష్‌రెడ్డి, కరిష్మా, రఫిక్ పాల్గొన్నారు.

# ములుగు వార్త

## వ్యవసాయ రంగానికి ప్రతీక సంక్రాంతి పండుగ

**జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ మెంబర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి**

మంగపేట జనవరి16, ప్రభాత వార్త.



వ్యవసాయ రంగానికి ప్రతీక మకర సంక్రాంతి పండుగ అని సంక్రాంతి పండుగను పంటలు చేతికి వచ్చేవేళ నిర్వహించుకోవడం తరతరాలుగా వస్తున్న ఆచారం అని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ మెంబర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు గురువారం మకర సంక్రాంతి పర్వదినం సందర్భంగా వికాస్ అగ్రి పౌండేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సాంబశివరెడ్డి మాట్లాడుతూ వరునుడు సకాలంలో కరుణించి వర్షించి పంటలు బాగా పండి రైతు సంతోషంగా ఉన్నప్పుడే నిజమైన సంక్రాంతి అని అన్నారు ఆర్థికంగా కుదేలైన వ్యవసాయ రంగాన్ని అన్ని విధాలుగా ఆదుకునేందుకు రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు సన్నధాన్యానికి బోనస్ సాగునీటి వనరుల సామర్థం పెంపు రైతు భరోసా వంటి పథకాలు వ్యవసాయ రంగానికి ఉద్దీపన ఇస్తాయని సాంబశివరెడ్డి అన్నారు అనంతరం గంగిరెద్దు విన్యాసాలు హరిదాసు కీర్తనలు సాంబశివరెడ్డి బృందం తిలకించింది ఈ సందర్భంగా గంగిరెద్దు గోవుకి సాంబశివరెడ్డి స్నేహలత దంపతులు బియ్యం అరటి పండ్లు తినిపించి నూతన వస్త్రాలను మరియు నగదు కానుకలను బహుకరించారు ఈ కార్యక్రమంలో వికాస్ అగ్రి ఫౌండేషన్ డైరెక్టర్లు జెడ్డి పూర్ణ ప్రసాద్ శెట్టిపల్లి తిరుపతిరావు సాంబశివరెడ్డి కుటుంబ సభ్యులు స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు

## మేడారం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్‌గా చింత చంద్రావతి

మంగపేట జనవరి16, ప్రభాత వార్త.



మేడారం లో శ్రీ సమ్మక్క సారలమ్మ ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ గా ప్రమాణ స్వీకారం చేయనున్న ట్లు కమలాపురం గ్రామానికి చెందిన చింత చంద్రావతిని ఎంపిక చేసారని శనివారం నాడు జరిగే ప్రమాణ స్వీకారానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేస్తున్న రాష్ట్ర మంత్రి సీతక్క జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ అన్న హాజరువుతున్నారని తెలిపారు. మేడారం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ ప్రమాణస్వీకార మహోత్సవ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు, మండల సీనియర్ నాయకులు, గ్రామ సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు, యువజన నాయకులు, ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంస్థలు,,కార్యకర్తలు, అందరూ తప్పనిసరిగా హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు.

## అంగరంగ వైభవంగా ఆభరణాల ఊరేగింపు

**వైభవంగా మకర జ్యోతి దర్శనం**

**దీపాల కాంతులల్లో దివ్యదర్శనం**

ఏటూరు నాగారం ప్రభాతవార్త జనవరి 16:



మండల కేంద్రంలోని శ్రీ ఆనంద ధర్మశాస్త అయ్యప్ప ఆలయంలో బుధవారం మకర జ్యోతి మహోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం ఆలయ అర్చకులు ఆనంద్ శర్మ మణికంఠునికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి నెయ్యి అభిషేకం, మరియు పంచామృతాలతో అభిషేకం నిర్వహించి అర్చనల అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం సాయంత్రం 4 గంటలకు స్థానిక శివాలయం లో అర్చకులు రాజకుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అయ్యప్ప స్వామివారి ఆభరణాలు, పల పుష్పాలు, నూతన వస్త్రాలను భక్త జన సమూహం నడుమ అంగరంగ వైభవంగా శివాలయం నుండి పురవీధుల గుండా నృత్యాలతో డిజె ఆటపాటలతో ఆధ్యాంతం కన్నుల పండుగగా ఊరేగింపు నిర్వహించి స్వామివారి ఆలయం కు చేరుకోగా అర్చకులు ఆనంద్ శర్మ అయ్యప్ప స్వామివారిని ఆభరణాలతో ప్రత్యేక అలంకరణ అనంతరం స్వామివారి శరణు ఘోషల నడుమ, టపాకాయల మోతలతో 6.45 నిమిషములకు ఆలయ కమిటీ చైర్మన్ బొలుసాని గౌరీ శంకర్ జ్యోతి ప్రజ్వలన నిర్వహించగా గగనతలంలో మకర జ్యోతి దర్శనంతో భక్తజనం పులకించిపోయారు. అనంతరం అర్చకులు స్వామివారికి పుష్పాభిషేకం నిర్వహించ నఅనంతరం స్వామి వారు దీపాల కాంతుల్లో భక్తులకు దివ్యదర్శనం ఇచ్చారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదము, అల్పాహారం అందజేశారు. మండల కేంద్రంలో అయ్యప్ప ఆలయం నిర్మించిన తర్వాత మొట్ట మొదటిసారిగా జ్యోతి దర్శనం ఏర్పాటు చేయడంతో పలువురు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బొలుసాని గౌరీ శంకర్, ఉపాధ్యక్షులు అల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బోడసత్యం, కోశాధికారి పర్వతాల లాలయ్య, వంగరి గోపి, అజ్మీర సమ్మయ్య, కూచన నరసింహారావు, ప్రశాంత్ ,బోడ శంకర్, జగదీశ్వర్, బొల్లె ఆదినారాయణ, చంద్రమోహన్, మాధవాచారి, అటిక కృష్ణ, చింత సాంబయ్య, దొడ్డ కృష్ణ, ఆకుల రంజిత్, బచ్చుసత్యనారాయణ ,వెలగందుల మాధవ్, వైద్యనాథ్, అయ్యప్ప మాలధారణ స్వాములు ,భక్తులు ,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పసర లో ముఖ్యమంత్రి స్వాగత తోరణం కొత్త శోభ

గోవిందరావుపేట ప్రభాతవార్త.

మేడారం జాతరకు ఈ నెల 18న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాక,సందర్భంగా మండలంలోని పసర గ్రామంలో 163 వ జాతీయ రహదారిపై డబుల్ లైన్ ను కవర్ చేస్తూ స్వాగతం తోరణం ఏర్పాటు చేశారు.శుక్రవారం ఏర్పాటుచేసిన ఈ స్వాగత తోరణం స్థానికులను ఎంతగానో ఆకర్షిస్తుంది. అంతేకాక గ్రామానికి కొత్త శోభ వచ్చినట్లుగా కళకళ కనిపిస్తుందని స్థానికుల అభిప్రాయపడుతున్నారు. మరికొందరు స్వాగత తోరణం బాగుందని సెల్ఫీలు దిగుతూ ఫోటోలకు ఫోజులిస్తున్నారు. ఇప్పటివరకు ఇలాంటి స్వాగత తోరణం ఎప్పుడూ ఏర్పాటు కాకపోవడంతో తొలిసారిగా ఏర్పాటైన స్వాగత తోరణం గ్రామానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు.

## శుభ్రతే దేవత్వం.పరిశుభ్ర జీవనం ప్రతి ఒక్కరి బాధ్యత

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.



శుభ్రతే దేవత్వమని, పరిశుభ్ర జీవనం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పేర్కొన్నారు. శుభ్రమైన చేతులు, శుభ్రమైన మనసు కలసి నడిచినప్పుడే ఆరోగ్యవంతమైన, ఆనందమయ సమాజం నిర్మితమవుతుందని తెలిపారు.మేడారం జాతర వంటి మహత్తర ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పరిశుభ్ర వాతావరణం భక్తుల విశ్వాసాన్ని, ఆధ్యాత్మిక ఆనందాన్ని మరింత పెంపొందిస్తుందని అన్నారు. చుట్టూ ఉన్న మురికి, ధూళిని తొలగిస్తూ ప్రతిరోజూ శుభ్రతను జీవనశైలిగా అలవాటు చేసుకోవాలని భక్తులకు పిలుపునిచ్చారు.పరిశుభ్రత అనేది కేవలం పరిసరాల శుభ్రతకే పరిమితం కాకుండా, మన ఆలోచనలు, చర్యలు, ప్రవర్తనలో కూడా ప్రతిబింబించాలని సూచించారు. శుభ్రమైన ఆలోచనలు, సక్రమమైన చర్యలు, చిరునవ్వుతో కూడిన జీవితం ప్రతి ఒక్కరికీ మేలు చేకూరుస్తుందని తెలిపారు.శుభ్రతతో కూడిన జీవనం పవిత్రతకు మార్గమని, ఆ పవిత్రతే దేవత్వానికి సమీపమని కలెక్టర్ స్పష్టం చేశారు. మేడారం జాతరలో ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించి, శుభ్రత ఉద్యమంలో భాగస్వాములై ఆరోగ్యవంతమైన, పరిశుభ్రమైన జాతర నిర్వహణకు కలిసికట్టుగా కృషి చేయాలని ఆయన కోరారు.

## సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీ నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

మంగపేట జనవరి 16, ప్రభాత వార్త.

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ అన్న ఆదేశాల మేరకు రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ కుంజ సూర్య, ములుగు జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్సార్ ఖాన్, మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరాం రెడ్డి సూచనల మేరకు మంగపేట మండలం నరసింహ సాగర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు తాతినేని హరికృష్ణ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ నిర్వహించడం జరిగింది. ఈ ముగ్గుల పోటీలో నరసింహ సాగర్ మహిళలు అధిక సంఖ్యలో ముగ్గల పోటీలో పాల్గొన్నరు. ముగ్గుల పోటీలో గెలుపొందిన మహిళలకు గ్రామ పార్టీ అధ్యక్షుడు తాతినేని హరికృష్ణ మొదటి బహుమతిగా రూపాయలు 2000, రెండవ బహుమతిగా రూపాయలు 1500, మూడవ బహుమతిగా రూపాయలు 1000, అందజేశారు. ఈ కార్యక్రమంలో మురుకుట్ల నరేందర్ మంగపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు,గూడూరి రామ్మూర్తి, గాదె రావణ్, అన్నాల వెంకన్న, కాటి బోయిన నరసింహారావు, కోడం శ్రీకాంత్, అంకం రమేష్, గూడూరి రవి, బందు రాము, రాచకొండ యాకయ్య, కొంగరి బుజ్జి రాములు, దూదిగాని సాంబశివరావు, నైనరపు రాజు, గ్రామ మండల నాయకులు, యూత్ మండల నాయకులు, మహిళలు పాల్గొన్నారు.



# ఏఎస్పీ ఎదుట లొంగిపోయిన ఇద్దరు మావోయిస్టులు

ప్రభాతవార్త ఏటూర్ నాగారం జనవరి 16:

ఏటూరు నాగారం ఏఎస్పి మనన్ బట్ ఐపీఎస్ సమక్షంలో నిషేధిత సిపిఐ మావోయిస్టు లు ఇద్దరూ గురువారం లొంగి పోయారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ,ములుగు జిల్లా పోలీసులు మరియు సిఆర్పిఎఫ్ అధికారులు ఆదివాసీ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం చేపట్టిన"పోరు కన్నా ఊరు మిన్న – మన ఊరికి తిరిగి రండి" అనే అవగాహన కార్యక్రమం ఫలితంగా, మావోయిస్టులో జనజీవన స్రవంతిలో కలవాలంటూ వారి కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ ,మరియు వివిధ మాధ్యమాల ద్వారా విజ్ఞప్తి చేయడం మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు పోలీసు శాఖ కల్పిస్తున్న పునరావాస సదుపాయాల గురించి తెలుసుకొని, మావోయిజాన్ని విడిచిపెట్టి ప్రశాంతమైన జీవితం గడపాలనే ఉద్దేశ్యంతో నిషేధిత సిపిఐ (మావోయిస్టు) పార్టీకి చెందిన ఇద్దరు పార్టీ



సభ్యులు ఈరోజు జనజీవన స్రవంతిలో కలవడం జరిగిందన్నారు. లొంగిపోయిన వారిలో కుడియం పాండు అలియాస్ కార్తీక్ మద్దెడు ఏరియా కమిటీ సభ్యుడు మరియు ముచ కీ మంగల్, రెండవ సిఆర్పి మావోయిస్టు పార్టీ సభ్యుడు అని తెలిపారుజనజీవన స్రవంతిలో కలిసిన వీరు సిపిఐ (మావోయిస్టు) పార్టీ సభ్యుల హోదాలో మద్దేడు ఏరియా కమిటీ మరియు ఆకాష్ టీంలో పనిచేశారు. వీరికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సరెండర్ పాలసీలో భాగంగా రూ. 25,000/ పునరావాస ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందన్నారు మావోయిస్టు సంస్థ బలహీనపడుతున్న నేపథ్యంలో, క్రింది స్థాయి క్యాడర్లు నాయకత్వంపై అసంతృప్తితో రహస్య జీవితం వదిలి, కుటుంబాలతో కలిసి ప్రశాంతమైన జీవితం గడపాలని నిర్ణయించు కుంటున్నారు. తెలంగాణ ప్రభుత్వం దేశంలో అత్యుత్తమ సరెండర్ పాలసీని అమలు చేస్తూ, జనజీవన స్రవంతిలో కలిసిన వారికి నగదు రివార్డు, వైద్య సేవలు, పునరావాస సహాయం, సమాజంలో తిరిగి స్థిరపడటానికి పూర్తి మద్దతు అందించడం జరుగుతుంద అన్నారు ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ ప్రశస్త, వెంకటాపురం సిఐ రమేష్, వాజేడు ఎస్సై సతీష్, వెంకటాపూర్ ఎస్సై తిరుపతి పాల్గొన్నారు.

## ఏటూర్‌నాగారం వార్త

## బాల్యమిత్రుని కుటుంబానికి 30,700 ఆర్థిక సహాయం

గోవిందరావుపేట ప్రభాతవార్త.



తమతో పాటు పాఠశాలలో విద్యార్థి దశ నుండి బాల్యమిత్రుడుగా కొనసాగిపస్రా గ్రామానికి చెందిన దండిగల సంజీవ ఇటీవల అనారోగ్యంతో మరణించగా అతని బాల్యమిత్రులు శుక్రవారం సంజీవ కుటుంబానికి అండగా కుమారుడి పేరు మీద 30,700 రూపాయలు ఫిక్స్ డిపాజిట్ చేయించడం జరిగింది. చిన్ననాటి స్నేహితులు అందించిన ఈ ఆర్థిక సహాయం ఎంతో విలువైనదని ఎందరికో స్ఫూర్తిదాయకమని గ్రామస్తులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పసర పదవ తరగతి 20012002 బ్యాచ్ కు చెందిన మిత్రులు తిరుపతి, రబ్బానీ పాషా,రాజు, శ్రీకాంత్, మల్లేష్, రమేశ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## తెలంగాణ టూరిజం 100 వీకెండ్ డెస్టినేషన్స్ ఫోటో కాంటెస్ట్‌లో విజేతగా ఎంపికైన శ్రావణ్

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :



తెలంగాణ టూరిజం శాఖ నిర్వహించిన 100+ వీకెండ్ డెస్టినేషన్స్" ఫోటో కాంటెస్ట్‌లో ములుగు జిల్లా పాలంపేట గ్రామానికి చెందిన శ్రావణ్ తడన్ల తీసిన ఫోటోగ్రాఫ్ విజేతగా ఎంపికై పురస్కారాన్ని గెలుచుకున్నాడు.ప్రత్యేకంగా తెలంగాణకు ప్రత్యేక గుర్తింపైన చెరియల్ పెయింటింగ్ పై శ్రావణ్ తడన్ల తీసిన ఫోటోగ్రాఫ్ న్యాయనిర్ణేతలను ఆకట్టుకొని అవార్డుకు ఎంపికయ్యాడు. ఈ ఫోటో ద్వారా చెరియల్ కళాకారుల నైపుణ్యం, సంప్రదాయ రంగుల వైభవం, తెలంగాణ సాంస్కృతిక వారసత్వం అద్భుతంగా ప్రతిబింబించిందని జడ్జీలు ప్రశంసించారు.రాష్ట్ర స్థాయి పోటీలో అనేక మంది ఫోటోగ్రాఫర్లు పాల్గొనగా, శ్రావణ్ తడన్ల ప్రతిభను గుర్తించి ఈ గౌరవాన్ని తెలంగాణ టూరిజం అభివృద్ధి కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వల్లూరి క్రాంతి ఐఏఎస్ చేతుల మీదుగా సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్ లో శుక్రవారం ఈ అవార్డును అందుకున్నాడు. ఈ సందర్భంగా శ్రావణ్ మాట్లాడుతూ, తెలంగాణ టూరిజం శాఖకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఈ గుర్తింపు తనకు మరింత ప్రోత్సాహాన్ని అందించిందని తెలిపారు. భవిష్యత్తులో కూడా తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయ కళలు, పర్యాటక వైభవాన్ని ప్రపంచానికి చాటేలా తన ఫోటోగ్రఫీ ప్రయాణాన్ని కొనసాగిస్తానని అన్నారు.

## వైభవం గా శ్రీ హేమాచల లక్ష్మీనృసింహ స్వామి వరపూజ

మంగపేట జనవరి 16, ప్రభాత వార్త.



శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహస్వామి వారి దేవస్థానం, మంగపేట మండలం మల్లూరు గ్రామంలో గురువారం తెలంగాణ రాష్ట్ర మంత్రి ,దనసరి అనసూయ సీతక్క శ్రీహేమాచల లక్ష్మీ నృసింహస్వామి వారి వరపూజ మహోత్సవ సందర్భంగా స్వామి వారిని దర్శించుకున్నారు. ముందుగా వారికి ఆలయ సాంప్రదాయం ప్రకారం ఆలయ అర్చకులు పూర్ణకుంభం తో స్వాగతం పలికారు తరువాత వారి పేరు మీద అర్చన చేసి స్వామి వారి విశిష్టత వివరించారు మంత్రివర్యులకు దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఆర్.మహేష్ పట్టు వస్త్రాలు అందచేసారు దర్శనం అనంతరం మల్లూరు గ్రామంలో దేవస్థానం వారు నిర్వహించిన ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలకు మంత్రి చేతుల మీదుగా బహుమతులు ఇవ్వడం జరిగింది. కార్యనిర్వహణాధికారి ఆర్. మహేష్ ఆలయ అర్చకసిబ్బంది భక్తులు, గ్రామస్థులు, నాయకులు పాల్గొన్నారు

## పట్టుబడిన ద్విచక్ర వాహనం కోసం ధర్నా

**పోలీసుల రంగప్రవేశం**

**కేసును తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపణ**

చిట్యాల, జనవరి 16 ప్రభాతవార్త;



డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన తమ ద్విచక్ర వాహనాన్ని ఇప్పించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో బాధితుడు మోతుకూరి నగేష్, అతని కుటుంబ సభ్యులు శుక్రవారం మండల కేంద్రంలో ధర్నా నిర్వహించేందుకు ఉపక్రమించారు. విషయం తెలుసుకున్న ఎస్ఎస్ శ్రావణ్ కుమార్ తమ సిబ్బందితో చేరుకొని ధర్నాను భగ్నం చేశారు. ఉగాదాల్లోకి వెళితే మండలంలోని చింతకుంట రామయ్య పల్లి గ్రామానికి చెందిన మోతుకూరి నగేష్ గత ఏడాది నవంబర్ 21 , 2025 నాడు ద్విచక్ర వాహనంపై వెళుతుండగా డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడినట్లు చెప్పారు. ద్విచక్ర వాహనాన్ని అదుపులోకి తీసుకున్న పోలీసులు నగేష్ ను వదిలిపెట్టినట్లు చెప్పారు. పట్టుకున్న ద్విచక్ర ప్రవాహనాన్ని తెల్లవారి ఇస్తామని చెప్పి, వాహనంలో గుడుంబా దొరికిందని పోలీసులు కట్టు కథలు అల్లి నేటి వరకు ద్విచక్ర వాహనాన్ని ఇవ్వలేదని ఆరోపణలు గుప్పించారు. గ్రామానికి చెందిన కొంతమంది కాంగ్రెస్ నాయకులకు తొత్తులుగా మారి పోలీసులు తమపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని టిడిపి జిల్లా నాయకుడు ముకిరాల జనార్దన్ రావు ఆరోపించారు. పట్టుకున్న వాహనాన్ని , వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపాల్సిన పోలీసులు కాంగ్రెస్ నాయకుల మాటలను బాధితులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఎస్సైతో వాగ్వాదానికి దిగారు. ఈ విషయమై ఎస్సై శ్రావణ్ కుమారులను వివరణ కోరగా సెకండ్ ఎస్ఐ హేమలత బందోబస్తు నిర్వహిస్తున్న క్రమంలో నగేష్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుపడ్డారని, తనిఖీలు చేపట్టగా అతని వాహనంలో గుడుంబా దొరికిందని చెప్పారు. పూర్తి ఆధారాల కోసం గుడుంబాను ల్యాబ్ కు పంపినట్లు ఎస్ఐ శ్రావణ్ కుమార్ తెలిపారు. ఇది ఇలా ఉండగా బాధితులు మోత్కూరి నగేష్ చేపట్టిన ధర్నాకు మద్దతుగా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి నిలిచారు. సిఐ మల్లేష్ తో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

## కలియుగంలో గోమాతకు విశిష్టస్థానం ఉంది

గార్ల,జనవరి16,ప్రభాతవార్త:

కలియుగంలోని భారతీయ జీవన సరళిలో మాతృదేవత తర్వాత గోమాతకు విశిష్టమైన స్థానం ఉందని గోవులో ముక్కోటి దేవతలు కొలువై ఉంటారని టిటిడి మహబూబాబాద్ జిల్లా హిందు ధర్మ ప్రచార మండలి సమితి సభ్యులు మాలోతు రాములునాయక్, ఆలయ అర్చకులు రామా యణం అచ్యుతా చార్యులు అన్నారు. ధనుర్మాసోత్సవాల్లో భాగంగా ప్రతి ఏటా కనుమ పర్వదినాన గోపూజోత్సవాన్ని నిర్వహిస్తారని తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ జిల్లా శాఖ, మనగుడి ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని భూ, నీల, గోదాసమేత శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో గోపూజ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. పరుచూరి కుటుంబ రావు కనకమ్మ, అజ్మీర బన్సీలాల్ పద్మావతి, వేమిశెట్టి శ్రీనివాస్ కవిత, సతీష్ దవతులు, రంగారావు తరంగిణి, కట్టా రమేష్, తదితరులున్నారు.

## కమ్మ సేవా సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**సమసమాజ స్థాపనలో అందరూ భాగస్వాములు కావాలి**

**ములుగు జిల్లా అధ్యక్షులు నాగేశ్వరరావు**

ప్రభాతవార్త ఏటూర్ నాగారం జనవరి 16:



శ్రీ సమసమాజ స్థాపనలో కమ్మ సేవా సంఘం ముందుండి సేవా కార్యక్రమాలు చేపట్టాలని గణపతిదేవా కాకతీయ కమ్మ సేవా సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు శ్రీ సూరపనేని నాగేశ్వరావు కరెస్పాండంట్ శ్రీ కొత్త గోపాలరావు పిలుపునిచ్చారు .ములుగు జిల్లా లోని ఏటూరునాగారం, మంగపేట, గోవిందరావు పేట, వెంకటాపురం, వాజేడు మండలాలు విచ్చేసి ములుగు కమ్మ సంఘం క్యాలెండర్స్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు సూర్యదేవర కిషోర్ మరియు సభ్యులు బొప్పన వెంకటేశ్వర రావు , గూడూరు శ్రీనివాసరావు , తాతిని శ్రీనివాస్ సుంకర శ్రీనివాస్ ,అబ్బినేని బోస్ జాస్తి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## జగ్గుతండా గ్రామంలో వైభవంగా ముగ్గుల పోటీలు

బయ్యారం,జనవరి16,ప్రభాతవార్త:



బయ్యారం మండలంలోని జగ్గుతండా పంచాయతీ పరిధిలో సంక్రాంతి, కనుమ పర్వది నాన్ని పురస్కరించుకొని శుక్రవారం సంతరోడ్డులో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి జగ్గుతండా సర్పంచ్ బొల్లి జయంతివెంకటకృష్ణ, ఉపసర్పంచ్ గుంజ వీరస్వామి, బహుమతుల దాత గుంజ వివ ఆధ్వర్యంలో బహుమతులు ప్రధానం చేశారు. మొదటి బహుమతి సి.హెచ్ గీతాంజలి, ద్వితీయ బహుమతి ప్రవళిక, తృతీయ బహుమతి శరణ్య, నాల్గవ బహుమతి బి.శోభాలు గెల్చుకున్నారు. పోటీల్లో పాల్గొన్న మహిళలందరికి కన్సోలేషన్ బహుమతులు ప్రధానం చేశారు. ఈ పోటీలకు జడ్జీలుగా స్వాధ్వీ, రమణలు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఈసం పావని, బానోత్ స్వాతి, మక్కల దుర్గారావు, ఆయా పార్టీల నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కొత్తకొండలో అంబరాన్ని అంటిన సంబరాలు

### వీరభద్రుని జాతరకు పోటెత్తిన భక్తజనం

**భీమదేవరపల్లి: జనవరి 16 (ప్రభాతవార్త)**

కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల భాగంగా స్వామివారిని సంక్రాంతి సంక్రాంతి పండగను పురస్కరించుకొని గురువారం రోజున ప్రత్యేక పూజలు చేసిన మంత్రులు పొన్నం ప్రభాకర్,కొండా సురేఖ .ఆలయ ముఖ ద్వారం వద్ద నూతనంగా నిర్మించిన త్రిశూల చౌరస్తాను ప్రారంభించిన మంత్రులు. స్వామి వారిచైర్మన్ అశోక్ ముఖర్జీ, ఈవో కిషన్ రావు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి కోరమిసం ,గుమ్మడికాయ, కోడెల తో మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితుల ఆశీర్వాదం తీసుకున్నారు.అనంతరం మీడియా తో మాట్లాడుతూమంత్రి పొన్నం ప్రభాకర్మకర సంక్రాంతి సందర్భంగా భద్రకాళి సమేత కొత్తకొండ శ్రీ వీరభద్రస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు ఘనంగా జరిగాయి.సంక్రాంతి సందర్భంగా దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కాకతీయుల కాలం నాటి కొత్తకొండ వీరభద్ర స్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకున్నారు.అందరూ బాగుండాలని ఈ ప్రాంతానికి, దేవాలయ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ఆలయ అభివృద్ధికి చేసుకోవడానికి



ఇతర పనుల కోసం 70కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసిన మంత్రి కొండ సురేఖ గారికి ధన్యవాదాలు తెలిపిన పొన్నం ప్రభాకర్వీరభద్రస్వామి నీ గుమ్మడి కాయలు దేవుడుగా, కోర మీసాల దేవుడు కోరిన కోరికలు తీర్చే దేవుడికి అనేక మంది ప్రజలు వస్తారు.భవిషత్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కొత్తకొండ శ్రీ వీరభద్రస్వామి ఆలయం మరింత అభివృద్ధి జరుగుతుంది.ముఖ్యమంత్రి గారు పీసీసీ అధ్యక్షుడు గా ఇక్కడికి రావడం జరిగింది.అభివృద్ధి ప్రతిపాదనలు దేవాదాయ శాఖ మంత్రి కి పంపించడం జరిగిందని తెలిపారు.




## సుశీలమ్మకు మోకుదెబ్బ రమేష్ గౌడ్ నివాళులు

**జనవరి 16, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**



:సీనియర్ జర్నలిస్ట్, హన్మకొండ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టి డబ్ల్యూ జె ఎఫ్) అధ్యక్షులు టీవీ.రాజు గౌడ్ మాతృమూర్తి సుశీలమ్మ చెల్పూర్ మండలం వెంకటాద్రి పేట గ్రామంలో గురువారం స్వర్గస్తులయ్యారు. ఈ సందర్భంగా గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ సుశీలమ్మ పార్తీహ దేహం పై పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ హన్మకొండ జిల్లా అధ్యక్షులు తోటకూరి రాందాస్ గౌడ్, శివాని విద్యా సంస్థల డైరెక్టర్ తాడేబోయిన రాజకుమార్ గౌడ్, ఎంపిడిఓ. గోడిశాల రవీందర్ గౌడ్, తిరుపతి గౌడ్, రవీందర్ గౌడ్, టిడబ్ల్యూజె ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్, వరంగల్ జిల్లా అధ్యక్షులు పోదేటి అశోక్, ప్రధాన కార్యదర్శి చిలువేరు శ్రీ కాంత్, రాష్ట్ర కమిటీ మెంబెర్ సురేందర్ తదితరులు పాల్గొన్నారు

## వరద ప్రభావిత ప్రాంతాలలో కేంద్ర బృందం

**ధర్మసాగర్ జనవరి 16 (ప్రభాతవార్త ):**

అక్టోబర్ నెలలో మొంథా తుపాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాల కారణంగా వరద ముంపు, కోతకు గురైన రోడ్లు, కూలిన ఇండ్లను కేంద్ర అధికారుల బృందం హనుమకొండ జిల్లాలో శుక్రవారం పరిశీలించారు. జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాలలో జరిగిన పంట నష్టం, రోడ్లు, విద్యుత్, ఇండ్ల నష్టం పై అంచనా వేసేందుకు క్షేత్రస్థాయిలో కేంద్ర వ్యవసాయ శాఖ, రైతు సంక్షేమ డైరెక్టర్ కె.పొన్నుస్వామి నేతృత్వంలో కేంద్ర బృందం పర్యటించింది. ముందుగా ధర్మసాగర్ మండలం దేవునూరు గ్రామ ప్రధాన రహదారి వరద ధాటికి దెబ్బతిన్న రోడ్డును కేంద్ర అధికారుల బృందం, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తో కలిసి పరిశీలించారు. గ్రామంలో దెబ్బతిన్న పంటల వివరాలను రైతులు, స్థానికులను కేంద్ర అధికారుల బృందం ప్రతినిధులు అడిగి తెలుసుకున్నారుకొప్పూరు లో వర్షాలకు కూలిన ఇంటిని పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న హనుమకొండ సమ్మయ్య నగర్,



గోపాల్ పూర్ ఊర చెరువు కట్ట, వరద ముంపునకు గురైన అమరావతి నగర్ ప్రాంతాలను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, జిడబ్ల్యూఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ లతో కలిసి కేంద్ర అధికారుల బృందం పరిశీలించారు.ఈ సందర్భంగా కేంద్ర అధికారుల బృందం వెంట జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్, జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, పంచాయతీ రాజ్ ఈఈ ఆత్మారామ్, విద్యుత్ శాఖ ఎస్ఈ మధుసూదన్, ఆర్ అండ్ బి అధికారులు గోపికృష్ణ, ఉదయ్, ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ముంథా తుఫాను తో నష్టపోయిన ప్రాంతాల పరిశీలన

**భీమదేవరపల్లి: జనవరి 16(ప్రభాతవార్త )**



మండలంలోని కొప్పూర్ గ్రామంలో ముంథా తుఫానుతో నష్టపోయిన ప్రాంతాలను కేంద్ర హోం మంత్రిత్వ శాఖ సంయుక్త డైరెక్టర్ శ్రీ గయా ప్రసాద్ నేతృత్వంలోని కేంద్ర బృందం శుక్రవారం పరిశీలించారు. ఈ పర్యటనలో భాగంగా కొప్పూర్, విశ్వనాథ కాలనీ నష్టాన్ని అంచన వేసి నిశితంగా పరిశీలించారు. అనంతరం విశ్వనాథ కాలనీలో గ్రామంలో భారీ వర్షాలకు దెబ్బతిన్న కెనాల్ కాలువలు,నీట మునిగిన వరి పంట , దెబ్బ తిన్న రోడ్ల వివరాలను సంబందిత అధికారులను అడిగి తేలుసుకున్నారు . రైతులు పంట చేతికి వచ్చే తరుణంలో వరద ఉధృతితో వరి పంట నష్టం జరిగిందని రైతులు తమ ఆవేదనను కేంద్ర బృందానికి వివరించారు... కొప్పురు లో సందర్శించిన బృందం, తుఫాను కారణంగా పాక్షి కంగా మరియు పూర్తిగా ధ్వంసమైన ఇళ్లను పరిశీలించారు. గాలివాన ధాటికి మృతి చెందిన పశువుల వివరాలను బాధితుల నుంచి వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ పర్యటనలో హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు జిల్లా కలెక్టర్, ఆర్డిఓ భీమదేవరపల్లి తహసిల్దార్ రాజేష్ , ఎంపీడీవో వీరేశం ఇతరశాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## కనుమ పండగ ...పశువుల పండుగ



**భీమదేవరపల్లి: జనవరి 16 (ప్రభత వార్త)**

కనుమను పశువుల పండుగగా వ్యవహరిస్తారు. పంటలు చేతికి అందడంలో తమకు సహాయపడిన పశు పక్షాదులను పూజిస్తారు. సంవత్సరంలో మిగిలిన రోజులన్నీ తమతో పాటు కష్టపడి పని చేసిన ఆవులను, ఎద్దులను పూజించి ప్రేమగా చూసుకునే రోజు ఇదే. పక్షులు కూడా రైతన్ననేస్తాలే. అందుకే వాటి కోసమే అన్నట్టు ఇంటి గుమ్మానికి ధాన్యపు కంకులు వ్రేలాడ దీస్తారు.పశువుల పండుముఖ్యంగా చిత్తూరుజిల్లా, అందులో పాకాల మండలంలోని వల్లివేడు గ్రామ పరిసర అన్ని పల్లెల్లో ఈ పండగ జరుపుకోవటంలో ఒక ప్రత్యేకత వున్నది. ఆ ప్రత్యేకత ఏమిటంటే? ఆ రోజు ఇంటికి ఒకరు చొప్పున తెల్లవారక ముందే ఒక కత్తి, ఒక సంచి తీసుకొని సమీపంలో ఉన్న అడవికి బయలు దేరుతారు. అక్కడ దొరికే నానా రకాల వన మూలికలు, ఔషధ మొక్కలు సేకరిస్తారు ముఖ్యంగా చిత్తూరుజిల్లా, అందులో పాకాల మండలంలోని వల్లివేడు గ్రామ పరిసర అన్ని పల్లెల్లో ఈ పండగ జరుపుకోవటంలో ఒక ప్రత్యేకత వున్నది. ఆ ప్రత్యేకత ఏమిటంటే? ఆ రోజు ఇంటికి ఒకరు చొప్పున తెల్లవారక ముందే ఒక కత్తి, ఒక సంచి తీసుకొని సమీపంలో ఉన్న అడవికి బయలు దేరుతారు. అక్కడ దొరికే నానా రకాల వన మూలికలు, ఔషధ మొక్కలు సేకరిస్తారు. కొన్ని చెట్లఆకులు, కొన్ని చెట్ల బెరుడులు, కొన్ని చెట్ల పూలు, వేర్లు, కాండాలు, గడ్డలు, ఇలా చాల సేకరిస్తారు. కొన్ని నిర్దుష్టమైన చెట్ల భాగాలను మాత్రమే సెకరించాలి. అంటే ... మద్ది మాను, నేరేడు మానుచెక్క మోదుగ పూలు, నల్లేరు, మారేడు కాయ ఇలా అనేక మూలికలను సేకరించి ఇంటికి తీసుకొచ్చి వాటిని కత్తితో చిన్న ముక్కలుగా చేసి, ఆ తర్వాత దానికి పెద్ద మొత్తంలో ఉము చేర్చి రోటో వేసి దంచుతారు

## కనకదుర్గమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే నాయిని.

**.జనవరి 16, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

భోగి పర్వదినాన్ని పురస్కరించుకొని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి కుటుంబ సమేతంగా విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ కనకదుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం వేళ కుటుంబ సమేతంగా ఇంద్రకీలాద్రిపై అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కి ఆలయ అర్చకులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి ప్రత్యేక ఆశీర్వాదం అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, భోగి



పర్వదినం సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని, శాంతి సమృద్ధులతో ముందుకు సాగాలని అమ్మవారి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.

## వీరభద్ర స్వామి జాతరలో దాహార్తిని తీర్చుచున్న జెఎస్ఆర్ చలివేంద్రాలు

**భీమదేవరపల్లి : జనవరి 16 (ప్రభాత వార్త)**

మండలంలో కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా జె ఎస్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి ఆదేశాల మేరకు జాతరలో ఉచిత తాగునీటి కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. జాతరలో ఉచిత మంచినీటి కేంద్రాలను ఏర్పాటు చేసి భక్తుల దాహార్తిని తీర్చేందుకు ఉచిత త్రాగునీటిని కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు జె ఎస్ ఆర్ ఫౌండేషన్ నిర్వాహకులు తెలిపారు. సుమారుగా జాతరలో 6 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ అవకాశాన్ని భక్తులు వినియోగించుకోవాలని కోరారు.



## మేకల చందర్ రావు పార్థివదేహాని సందర్శించి నివాళి అర్పించిన.సర్పంచ్, ఉప సర్పంచ్, మాజీ ఎంపీటీసీ

**నడికూడ,జనవరి16 (ప్రభాత వార్త):**

మండలం కౌకొండ గ్రామంలోని 8వ వార్డుకు చెందిన మేకల చంద్రావు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ అకస్మాత్తుగా మృతిచెందగా విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ ఓదెల శ్రీలత భాస్కర్, ఉపసర్పంచ్ ముక్కెర రాజు గౌడ్ మాజీ ఎంపీటీసీ మేకల సతీష్, లుపార్థివ దేహాని సందర్శించి ఘన నివాళి అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి సంతాపం తెలియజేశారు. ఆయన మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తున్నట్లు చెప్పారు.అనంతరం కుటుంబ సభ్యులను కలిసి మనోధైర్యం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వర్డ్ మెంబర్ లింగాల తిరుపతి పేర్వల శరత్ బాబు,బిఆర్ఎస్ నాయకులు మోర్తాల శంకర్ రావు, మాజీ డైరెక్టర్ పూరేళ్ళ భాస్కర్,బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు ముక్కెర శ్రీధర్,మాజీ వర్డ్ మెంబర్ ముక్కెర శ్రీను మోర్తాలవ ఉన్నా,సంతోష్,గోల్కొండ చిన్నీ జల్గురి రమేష్ చుక్క రవి తదితరులు పాల్గొని పార్థివదేహానికి నివాళులు అర్పించారు. .

# రెవెన్యూ ఆఫీస్ ను ఖిలా వరంగల్ లోనే ఏర్పాటు చేయాలి

**ప్రభుత్వానికి విజ్ఞప్తి**

**చేసిన ప్రజా సంఘాలు**

వరంగల్ సిటి జనవరి16 ప్రభాతవార్త

ఖిలా వరంగల్ మండలం ను ఖిలా వరంగల్ స్థలం లోనే ఏర్పాటు చేయాలని అంబేద్కర్ సెంటర్ నందు నిరసన కార్యక్రమం చేశారు. శుక్రవారం మైదం రవన్న అధ్యక్షతన ఏర్పాటైన నిరసన కార్యక్రమం లో స్థానిక కార్పొరేటర్ ఉమా దేవేందర్, బిజెపి రాష్ట్ర నాయకులు పుప్పాల రాజేందర్, మైదం సంజీవ, సుద్దాల నాగరాజు మాట్లాడారు. ఖిలా వరంగల్



మండల ఆఫీసును వరంగల్ గ్రామ స్థలంలోనే ఏర్పాటు చేయాలని తద్వారా ఖిలా వరంగల్ ప్రజలకు మండల ప్రజలకు అందుబాటులో ఉంటుందని అన్నారు. గతంలో స్థానిక మంత్రి, జిల్లా కలెక్టర్ లకు విజ్ఞప్తి చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ స్థలాలు ఖిలా వరంగల్ లో ఉన్నాయని ఎమ్మార్వో ఆఫీస్ కూడా ఏర్పాటు చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని తెలిపారు. వరంగల్, హనుమకొండ జిల్లాలు ఒకటిగా మారిస్తే వరంగల్ లో కొత్తగా నిర్మాణం అవుతున్న దానిని కలెక్టర్ కార్యాలయం గా ప్రకటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎకె సుచేంద్ర, సదానందం గద్దల నర్సింగం. కొప్పుల రాము ,కొప్పుల గణేష్, చరాలు, శ్రీనివాస్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# గంగదేవిపల్లి గ్రామంలో ఘనంగా షటిల్ బట్మెంటన్ పోటీలు

గీసుగొండ ప్రభాతవార్త.

జాతీయ ఆదర్శ గ్రామమైన గంగదేవిపల్లి లో సంక్రాంతి పండుగ సందర్బంగా "సల్ల ఐలమ్మఐలయ్య" గార్ల జ్ఞాపకార్థంగా వారి మనవడు ..ఖిసల్ల రాజ్ కుమార్ఖి గ్రామ యూత్ అద్వర్యం లో "షటిల్ బ్యాట్మెంటన్..ఆటలు ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలో ..ప్రథమ బహుమతి పెండ్లి వేణు, చెంచు ప్రణయ్ కుమార్. ద్వితీయ బహుమతి పెండ్లి వినయ్ కుమార్ సింగిరెడ్డి అనిల్ గెలుపొందారు. ఈ కార్యక్రమంలో సల్ల రాజ్ కుమార్, మేడిద ప్రశాంత్, మామిండ్ల లింగమూర్తి, గోనే రమేష్, గూడ సంపత్ వారికి బహుమతులు ప్రధానం చేశారు. విజేతలు మాట్లాడుతూఈ పోటీలు నిర్వహించిన సల్ల రాజకుమార్ గారికి ధన్యవాదాలు తెలియ చేశారు. మునుముందు కూడా గ్రామ నాయకులు ఇలానే యువకులను ప్రోత్సహించాలని కోరారు.



# గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలి

**రైతు కార్మిక సంఘాల**

**ఆధ్వర్యంలో రాస్తారోకో నిరసన**

వరంగల్ సిటి జనవరి16 ప్రభాతవార్త

పేద మధ్యతరగతి ప్రజల ఉపాధిని కొల్లగొట్టి దేశ సంపదను కార్పొరేట్ పెట్టుబడుదారి శక్తులకు కట్టబెట్టేందుకు మోడీ ప్రభుత్వం రైతు కార్మిక వ్యతిరేక విధానాలను రూపొందిస్తుందని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కె ఎం) రాష్ట్ర కన్వీనర్ పెద్దారపు రమేష్, జిల్లా కన్వీనర్లు సోమిడి శ్రీనివాస్, రాచర్ల బాలరాజు, చిర్ర సూరి, చుక్క మొగిలి, వల్లందాస్ కుమార్, కార్మిక సంఘాల జిల్లా కార్యదర్శులు గన్నారపు రమేష్ ,ముక్కెర రామస్వామి, ఎలకంటి రాజేందర్, గంగుల దయాకర్ లు ఆందోళన వ్యక్తం చేశారు. సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కె ఎం) దేశవ్యాప్త పిలుపులో భాగంగా కేంద్ర ప్రభుత్వ




కార్మిక రైతు కూలీ వ్యతిరేక విధానాలను, చట్టాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో రాస్తారోకో నిరసన తెలియజేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసి శ్రామికుల హక్కులను కాలరాస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. నూతన విద్యుత్తు విత్తన చట్టాల పేరుతో ప్రైవేటు కంపెనీలకు దాసోహం అయిందని అన్నారు. కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ దేశ సంపదను కట్టబెడుతూ నియంతృత్వ విధానాలకు చట్టాలకు పాల్పడుతున్నదని ఈ విధానాలను మానుకోకపోతే బిజెపి మోడీ ప్రభుత్వం తగిన గుణపాఠం తప్పదని వారు హెచ్చరించారు.

# కుడికాలు కోల్పోయినా దేశానికి పతకాలు

**పలిమెల యువతి కావేరి జ్యోతి ప్రయాణం**

**సంకల్పానికి సరిహద్దులు లేవు..**

**అంగవైకల్య యువతి అంతర్జాతీయ పతకాల విజేత కావేరి జ్యోతి**

**లారీ ప్రమాదం నుంచి బంగారు పతకాల వరకు..**

**పలిమెల, జనవరి 16, ప్రభాతవార్త :**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల గ్రామానికి చెందిన కావేరి జ్యోతి చిన్న వయసులోనే ఒక తీవ్రమైన ప్రమాదాన్ని ఎదుర్కొంది. ఐదేళ్ల వయసులో జరిగిన లారీ ప్రమాదంలో ఆమె తన కుడికాలును కోల్పోయింది. ఆ సంఘటన ఆమె జీవితాన్ని పూర్తిగా మార్చేసింది. కానీ, ఆ ప్రమాదం ఆమె కలలను చిదిమేయలేక పోయింది. శారీరక అంగవైకల్యం ఆమెకు అడ్డంకి కాలేదు. అది ఆమె





సంకల్పాన్ని మరింత దృఢం చేసింది. కుటుంబ నేపథ్యంకావేరి జ్యోతి తండ్రి పేరు కావేరి బుచ్చయ్య, తల్లి పేరు లక్షి ్మ, సాధారణ రైతు కుటుం బం నుంచి వచ్చిన ఈ యువతి, కుటుంబ సహకారం, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో తన జీవితాన్ని కొత్త దిశలో మలచుకుంది.

**విద్యా ప్రయాణం – అడ్డంకుల మధ్య ముందడుగులు..**

కావేరి జ్యోతి తన విద్యాభ్యాసాన్ని పలిమెల ప్రాథమిక ఉన్నత పాఠశాల లో ప్రారంభించింది. అక్కడ ఫస్ట్ క్లాస్ నుంచి ఫిఫ్త్ క్లాస్ వరకు చదువు కుంది. ఆ తర్వాత మహాదేవపూర్ కస్తూరిబా బాలికల విద్యాలయంలో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యను పూర్తిచేసింది. ఇంటర్మీడియట్ చదువుల కోసం హనుమకొండలోని డిజేబుల్ గర్ల్స్ హాస్టల్‌లో ఉంటూ, గౌట్ జూనియర్ కాలేజీలో వొకేషనల్ ఇంటర్ పూర్తి చేసింది. ప్రస్తుతం ఆమె ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో డిగ్రీ (బీఏ) చదువుతూ, చదువుతో పాటు క్రీడలలోనూ అద్భుతంగా రాణిస్తోంది. క్రీడా ప్రయాణానికి నాందిఇంటర్ చదువుతున్న రోజుల్లో జేఎన్ స్టేడియంలో జరిగిన క్రీడా పోటీలను ప్రత్యక్షంగా చూసిన కావేరి జ్యోతి, అక్కడి క్రీడాకారుల ఆత్మవిశ్వాసం, కృషి చూసి తీవ్రంగా ప్రేరణ పొందింది"నేనూ చేయగలను.. నేనూ ముందుకు రావాలి" అనే ఆలోచన ఆ రోజే ఆమె మనసులో పుట్టింది. అక్కడి నుంచే ఆమె పారా అథ్లెటిక్స్‌లో శిక్షణ ప్రారంభించి, త్రోబాల్, జావెలిన్ త్రో వంటి విభిన్న క్రీడల్లో పాల్గొనడం మొదలుపెట్టింది. విజయాల పరంపతన కఠిన సాధనతో, అంకితభావంతో కావేరి జ్యోతి అనేక విజయాలను తన ఖాతాలో వేసుకుంది.!! రాష్ట్ర స్థాయి పారా అథ్లెటిక్స్ – హైదరాబాద్జావెలిన్ త్రో – బంగారు పతకంత్రోబాల్ – బంగారు పతకం జార్ఖండ్లో జరిగిన త్రోబాల్ పోటీల్లో పాల్గొంది.!!
కంబోడియాలో జరిగిన సౌత్ ఏషియన్ త్రోబాల్ గేమ్ లలోభారతదేశాన్ని ప్రాతినిధ్యం వహించికాంస్య పతకం సాధించడం ఆమె జీవితంలోని అత్యంత గర్వకారణ ఘట్టం.!! 2024లో తమిళనాడు లోని ఈరోడ్లో జరిగి13వ జాతీయస్థాయి త్రోబాల్ పోటీలులో పాల్గొంది.!! 2025లో చెన్నైలో జరిగిన సిట్టింగ్ త్రోబాల్ పోటీలులో తన ప్రతిభను చాటింది.!! అ దే 2025లో శ్రీలంకలో జరిగిమొదటి సౌత్ ఆసియన్ త్రోబాల్ పోటీలులో పాల్గొనిబంగారు పతకం సాధించి దేశానికి గౌరవం తీసుకొచ్చింది.

**సంకల్పమే ఆమె బలం**

ప్రతి పోటీ ఆమెకు కొత్త ధైర్యాన్ని ఇచ్చింది. ప్రతి విజయం ఆమెను మరింత ముందుకు నడిపించింది. ఓటమి ఎదురైన సందర్భాల్లో కూడా ఆమె వెనక్కి తగ్గలేదు. "నన్ను నేను నిరూపించుకోవాలి" అనే తపనతో ఆమె సాధన కొనసాగించింది. భవిష్యత్తు లక్ష యంప్రస్తుతం కూడా కావేరి జ్యోతి క్రమం తప్పకుండా సాధన చేస్తూ, ఇంకా ఉన్నత స్థాయిలో క్రీడల్లో రాణించాలని లక్ష యంగా పెట్టుకుంది. దేశానికి మరిన్ని పతకాలు తీసుకురావాలని, తనలాంటి అంగవైకల్యం ఉన్న అమ్మాయిలకు ప్రేరణగా నిలవాలని ఆమె ఆశ. అంతర్జాతీయ పోటీల్లో దేశానికి పేరు తేవాలన్నదే లక్ష యం: కావేరి జ్యోతి...నేను ఈ స్థాయికి చేరుకోవడానికి సహకరించిన నా తల్లిదండ్రులకు, నాకు శిక్షణ అందించిన గురువులకు, నాయొక్క ఊరి ప్రజలకు, నన్ను ప్రోత్సహించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు కావేరి జ్యోతి తెలిపింది. అంతర్జాతీయ స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొని దేశానికి, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావడమే నా ప్రధాన లక్ష యంగా పెట్టుకున్నాను. ఈ లక్ష య సాధన దిశగా కృషి చేస్తున్న క్రమంలో, ఆర్థికంగా కొంత ఇబ్బంది ఎదురవుతున్నది. కావున, ప్రభుత్వ పరంగా తగిన సహకారం అందించి నన్ను ఆదుకోవాలని వినమ్రంగా కోరుతున్నట్లు కావేరి జ్యోతి వేడుకుంది.

# మైనార్టీ సీట్లను సద్వినియోగం చేసుకోవాలి

**- మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల-కళాశాల అడ్మిషన్ల పోస్టర్ ఆవిష్కరణ**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**



జనగామ టౌన్, జనవరి 16 ప్రభాతవార్త :

జిల్లాలోని ముస్లిం మైనారిటీలందరూ స్కూల్, ఇంటర్మీడియట్ కళాశాలలో మైనారిటీ రెసిడెన్షియల్ అడ్మిషన్ల కోటను సద్వినియోగం పరుచుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా అన్నారు. మైనారిటీ అడ్మిషన్లకు సంబంధించిన పోస్టర్‌ను కలెక్టర్ శుక్రవారం కలెక్టరేట్లో విడుదల చేశారు. జిల్లాలోని ఒక బాలుర (జనగామ)లో, ఒక బాలికల (స్టేషన్ ఘన్పూర్)లోని పాఠశాల, కళాశాలలో గల సీట్లలో 80శాతం మైనారిటీలకు, 20శాతం నాన్ మైనార్టీలకు సీట్స్ అందుబాటులో ఉన్నాయని, పాఠశాలల్లో ఐదవ తరగతి, కళాశాలలో ప్రథమ సంవత్సరంలో నూతన అడ్మిషన్లతో పాటు ఆరవ తరగతి నుంచి తొమ్మిదవ తరగతి వరకు, ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో బ్యాక్లాగ్ సీట్లు అందుబాటులో ఉన్నాయని, మైనార్టీలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మైనార్టీలకు నాణ్యమైన విద్యతోపాటు ఉచిత పాఠ్యపుస్తకాలు, భోజనం, వసతి, టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్, యూనిఫామ్స్, షూస్‌తో పాటు ప్రతివిద్యార్థి ఆరోగ్యంపట్ల ప్రత్యేక శ్రద్ధ చూపడం జరుగుతుందని, అంకితభావం అత్యంత అనుభవం కలిగిన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులచే బోధించబడునని తెలిపారు. కళాశాలలో నీట్ జెఈఈ కోచింగ్ సౌకర్యం కలదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ డాక్టర్ విక్రమ్ కుమార్, మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్ కే. కుమారస్వామి, కళాశాల ప్రిన్సిపల్ పి. అనిల్ బాబు, అధ్యాపకులు తాయినాత్ సగీరా, పెట్లోజు సోమేశ్వరా చారి, రెహానా వార్డెన్ సల్మాన్, ఫసి పాల్గొన్నారు.

# గాదె ఇన్నయ్యకు మాతృవియోగం

**- ఇన్నయ్యకు తాత్కాలిక బెయిల్‌మంజూరు**

**- అంత్యక్రియలకు హాజరుకానున్న ఇన్నయ్య**



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

మావోయిస్టుపార్టీ భావజాలాన్ని వ్యాప్తిచేస్తున్నారనే కారణంతో ఇటీవల సామాజిక ఉద్యమకారుడు గాదె ఇన్నయ్యను యుపీఏ చట్టం కింద ఎన్ఐఏ అధికారులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. జనగామ జిల్లా జఫర్‌గడ్ మండలకేంద్రంలో గాదె ఇన్నయ్య నిర్వహిస్తున్న అనాథాశ్రమంలో ఇన్నయ్యను ఎన్ఐఏ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం ఆయన చంచల్‌గూడ జైలులో ఉన్నారు. ఐతే తాజాగా గాదె ఇన్నయ్య ఇంట్లో విషాదం నెలకొంది. ఇన్నయ్య తల్లి థెరిసమ్మ అనారోగ్యసమస్యలు, వయోభారంతో ఇబ్బందిపడుతున్న ఆమె గురువారం రాత్రి జనగామ జిల్లా జఫర్‌గడ్ మండలం సాగరంలోని స్వగృహంలో తుదిశ్వాస విడిచారు. శనివారం థెరిసమ్మ అంత్యక్రియలు జరగనున్నాయని సమాచారం. ఈసందర్భంగా గాదె ఇన్నయ్య కుటుంబ సభ్యులు కోర్టును ఆశ్రయించడంతో ఇన్నయ్యకు శుక్రవారం షరతులతో కూడిన బెయిల్ దొరికింది. ఇన్నయ్య తల్లి థెరిసమ్మ అంత్యక్రియలకోసం కోర్టు 48గంటల తాత్కాలిక బెయిల్ మంజూరు చేసింది. ఈసందర్భంగా సాగరంలో జరగనున్న అంత్యక్రియలకు ఇన్నయ్య పాల్గొననున్నారు.

ఛత్తీస్‌ఘఢ్‌లో వరుసగా ఎన్కౌంటర్లు చోటు చేసుకుంటున్నాయి. ఈ ఎన్‌కౌంటర్లో మావోయిస్టు అగ్రనేత కాటా రామచంద్రారెడ్డి అలియాస్ వికల్ప్ మరణించారు. ఆయన అంత్యక్రియలకు మావోయిస్టు మాజీ నేత గాదె ఇన్నయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా మావోయిస్టులకు అనుకూలంగా ఆయన వ్యాఖ్యలు చేయడం ద్వారా ప్రజలను ప్రేరేపించారే ఆరోపణలు వచ్చాయి. దీంతో ఉపాచట్టం కింద ఆయనపై ఎన్ఐఏ కేసు నమోదు చేసింది. ఆ క్రమంలో డిసెంబర్ 21న ఇన్నయ్యను ఎన్ఐఏ అధికారులు అరెస్ట్ చేశారు. అనంతరం ఆయనను హైదరాబాద్‌లోని చంచల్‌గూడ జైలుకు తరలించారు. ప్రస్తుతం ఆయన అక్కడే ఉన్నారు. మంగళవారం జనగామ జిల్లా జఫర్‌గడ్ మండల కేంద్రంలో గాదెఇన్నయ్య నిర్వహిస్తున్న అనాథాశ్రమంలో ఎన్ఐఏ అధికారులు సోదాలు నిర్వహించిన విషయం విదితమే.

## ఆనందోత్సాహాలలో మకరసంక్రాంతి వేడుకలు



తరిగొప్పుల, జనవరి 16 ప్రభాతవార్త :

భోగి, మకర సంక్రాంతి, కనుమ సంబరాలను తరిగొప్పుల మండలప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. పండుగ సందర్భంగా తరిగొప్పులలో సర్పంచ్ అర్జులజ్యోతి మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎడ్లబండి పోటీలు నిర్వహించగా గెలుపొందిన రైతులకు ప్రథమ బహుమతిగా 5వేలు, రెండవ బహుమతి 3వేలు, మూడవ బహుమతి 2వేలు రూపాయల ప్రోత్సహకం అందజేశారు. అదేవిధంగా సోలిపురం గ్రామసర్పంచ్ దండెం శ్రీనివాస్ ఆధ్వర్యంలో కబడ్డీ, వాలీబాల్ ఆటల పోటీలు నిర్వహించారు. ‌ర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక వికాసానికి దోహదపడతాయని, అలాగే యువకులలో ఉన్న ప్రతిభను వెలికి తీసే అవకాశం ఉంటుందని అన్నారు. కబడ్డీ, వాలీబాల్ పోటీలలో గెలుపొందిన జట్లకు ఈనెల 26వ తేదీన బహుమతుల ప్రదానం జరుగుతుందనితెలిపారు. పండుగ వేళ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమం లో నాయకులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

## రేషన్‌షాపును చేరువలో తీసుకురావాలని వినతి

తరిగొప్పుల, జనవరి 16 ప్రభాతవార్త :

రేషన్ షాప్ అందుబాటులో లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, చౌకధరల దుకాణాన్ని గ్రామంలోనే ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జాల్బాయ్‌తండా గ్రామ సర్పంచ్ సభవత్ అల్పతినాయక్ ఆధ్వర్యంలోఎంఆర్ఓ మహిపాల్ రెడ్డికి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. అల్పతి మాట్లాడుతూ రేషన్ తీసుకునే లబ్ధిదారుల ఇబ్బందులు తలెత్తుతున్నాయని, సమస్యను దృష్టిలో పెట్టుకొని అధికారులు వెంటనే స్పందించి గ్రామంలో రేషన్ దుకాణాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.

## విజేతలకు బహుమతుల ప్రధానం



నర్మెట, జనవరి 16 ప్రభాతవార్త :

సంక్రాంతి సందర్భంగా ఆయా గ్రామాలలో నిర్వహించిన క్రికెట్ క్రీడలు శుక్రవారంతో ముగిసాయి. ఈ సందర్భంగా నర్మెట మండలకేంద్రంలోని మోడల్ స్కూల్లో నిర్వహించిన పోటీల్లో 20జట్లు పాల్గొనగా ఎల్లం బజార్ ఏ టీం ప్రథమ బహుమతి, నర్మెట ఏ టీం ద్వితీయ బహుమతిని గెలుపొందిగా సర్పంచ్ గోపగోని శ్రీధర్‌గౌడ్ నగదుతో పాటు షీల్డను అందజేశారు. ఆగాపేట 11 టీంలు పాల్గొనగా ఎల్లం బజార్ ఒకటి ప్రథమ, శివాజీ బీ టీం ద్వితీయ, శివాజీ తృతీయస్థానంలో నిలువగా సర్పంచ్ డాక్టర్ పగిడిపాటి రాజు బహుమతులను అందజేశారు.

## యువత క్రీడల్లో రాణించాలి

బచ్చన్నపేట, జనవరి 16 ప్రభాతవార్త :

యువత క్రీడల్లో రాణించాలని, ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని విఎస్ఆర్ నగర్ గ్రామ సర్పంచ్ గోడుగు రేణుక కమలకర్ అన్నారు. కట్కూర్, విఎస్ఆర్ నగర్ గ్రామాలు కలిపి సంక్రాంతి సంబరాలు క్రీడోత్సవాలను నిర్వహించగా ఆ క్రీడలలో గెలుపొందిన విఎస్ఆర్ నగర్ యువ క్రీడాకారులను విఎస్ఆర్ నగర్ గ్రామసర్పంచ్ గొడుగు రేణుక కమలాకర్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు వారిని శాలువలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో విఎస్ఆర్ నగర్ పాలకమండలి సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# జనగామ వార్త



## మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లు సజావుగా నిర్వహించాలి



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అధికారులు ఏర్పాట్లను సజావుగా చేయాలనీ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. మున్సిపల్ రిజర్వేషన్ ప్రక్రియ పైన శుక్రవారం సంబంధిత అధికారులతో కలెక్టర్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో వార్డుల రిజర్వేషన్ పైన ప్రభుత్వం నోటిఫికేషన్‌లో తెలిపిన మార్గనిర్దేశకాల ప్రకారం సీట్ల కేటాయింపు జరగాలన్నారు. పారదర్శక విధానం ద్వారా స్థానిక సంస్థల ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఈసమావేశంలో ఆర్డివోలు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుభద్రతపై అవగాహన కార్యక్రమం



జనగామ టౌన్, జనవరి 16 ప్రభాతవార్త :

జాతీయ రోడ్డుభద్రత మాసోత్సవాలలో భాగంగా శుక్రవారం రవాణాశాఖ జనగామ వారి ఆధ్వర్యంలో జనగామ చౌరస్తాలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాహనాన్ని నడిపే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వాహనం డ్రైవర్లకు అవగాహన కల్పించారు. అదేవిధంగా మాధ్యమిక ప్రసారాల ద్వారా అవగాహన కల్పించడం జరిగిందని రవాణాశాఖ అధికారులు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంవిఐ మహేష్ గౌడ్, కానిస్టేబుల్ సమద్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాస్థాయిలో ప్రతిభకనబరిచిన వీఎస్‌ఆర్ నగర్ అమ్మాయిలు

బచ్చన్నపేట, జనవరి 16 ప్రభాతవార్త :



విజయ డైరీమిల్క్ షార్డ్ జనగామ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలలో జిల్లా స్థాయిలో విఎస్ఆర్ నగర్ గ్రామానికి చెందిన వెంకట్రాం దీప్తి, గోడుగు అఖీల ప్రతిభ కనబరిచారు. శుక్రవారం విజయ డైరీమిల్క్ షార్డ్ జనగామ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ గొపాల్‌సింగ్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లా స్దాయిలో ముగ్గులపోటీ నిర్వహించగా విజయ పాలఉత్పత్తిదారుల సహకార సంఘం విఎస్ఆర్ నగర్ తరపున వెంకట్రాం దీప్తీ, గోడుగు అఖిల ముగ్గులు వేసి జిల్లాస్దాయిలో ద్వీతియ బహుమతి సాధించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ధర్మరెడ్డి, ఉపాద్యాక్షుడు డి. నాగరాజు, మేనేజర్ డాక్టర్ నరేష్, బిఎంసి అధ్యక్షుడు జోగారెడ్డి, సూపర్వేజర్ నర్ర శ్రీనివాస్ రెడ్డి, విఎస్ఆర్ నగర్ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం వి. కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ముని్సపల్ ఎన్నికల కోసమే హడావిడి శంకుస్థాపనలు

నర్సంపేట, జనవరి 16, ప్రభాతవార్త

మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొనే కాంగ్రెస్ నాయకులు హడావిడిగా శంకుస్థాపనలు చేసి ప్రజలను మభ్యపెడుతున్నారని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గ ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో స్థానిక ఎమ్మెల్యే మాధవ రెడ్డి గెలిచి రెండు సంవత్సరాల తరువాత మొదటి సారి వార్డులలో పర్యటిస్తున్నారని, శంకుస్థాపనలు రోజుకు 4 ,5 వార్డులలో శంకుస్థాపన రాళ్ళను నిలబెడుతున్నారు. ప్రధానంగా నిలిచిపోయిన అభివృద్ధి పనులకు బాధ్యులు ఎవరు జరుగుతున్నటువంటి పనులను ఆపింది ఎవరన్నారు. రెండేళ్ల కాలంలో నర్సంపేటలో పాలన చేసింది ఎవరన్నారు. మున్సిపాలిటీ ఎన్నికలు అంటూ ప్రభుత్వ ప్రకటన చేసింది నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో స్థానిక ఎమ్మెల్యే వారు గెలిచిన తర్వాత మొట్టమొదటిసారి వార్డులలో పర్యటిస్తున్నారన్నారు. ప్రధానంగా నిలిచిపోయిన అభివృద్ధి పనులకు బాధ్యులెవరు జరుగుతున్నటువంటి పనులను ఆపింది ఎవరని ప్రశ్నించారు. రెండేళ్ల కాలంలో నర్సంపేటలో పాలన చేసింది ఎవరు? నేను ఎమ్మెల్యే ఉన్నప్పుడు బిఆర్ఎస్ పాలకవర్గం నర్సంపేటలో ఉన్నప్పుడు ఆనాడు మంజూరు చేసిన నిధుల వివరాలు ఖర్చయిన నిధుల వివరాలు పనులైన వివరాలు నిలువ నిధులు ఉన్నటువంటి పనుల వివరాలు అర్ధాంతరంగా ఆపింది ఎవరన్నారు. ఆనాడు మాధవరెడ్డి కన్స్ట్రక్షన్ కంపెనీ శ్రీమత కన్స్ట్రక్షన్ తప్పు చేసినందుకు పనులు సకాలంలో చేయనందుకు బ్లాక్ లిస్టో ఉండేది. మా ప్రభుత్వం మారగానే మీరు శాసనసభ్యులు కాగానే అంత ముందు ఉన్నా కాంట్రాక్టర్ లు వారి కాంట్రాక్ట్ పనులను లేకుండా చేసినారుమీ సొంత కాంట్రాక్టు ఏజెన్సీ కోసం, నియోజకవర్గంలో టెండర్లు వేసేవారు కాంట్రాక్టు పట్టేవారు లేకుండా చేసారన్నారు. నిధులన్నీ పోగుచేసుకొని మీ కంపెనీ మీద మళ్ళీ టెండర్లు వేసుకున్నారు. కాంట్రాక్టర్ మాధవ రెడ్డి తన సొంత ఏజెన్సీ పేరుతో నాణ్యత లేని సిసి రోడ్లను వేస్తున్నారన్నారు. మున్సిపాలిటీ అధికారులకు, ఇంజనీరింగ్ అధికారులు జాగ్రత్తగా పనులు పరిశీలించండి లేదంటే మీరు జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. సిసి రోడ్లు ,డ్రైనేజీలు పగుల్లు వస్తున్నవి అక్కడక్కడ పోసినటువంటి సైడ్ డ్రైనేజీలు కూలిపోతున్నవన్నారు. మున్సిపాలిటీలో మీరు చేస్తున్నా శంకుస్థాపనల కు ఒక్క వర్క్ కైనా ప్రోసీడింగ్ వచ్చిందా చెప్పాలన్నారు. ఎక్కడినుంచి ఎక్కడికి ఎంత కాస్ట్ అని చెప్పగలరా.. పాత జీవోలను కొత్త జీవోలు చేసినావ్ ఇవాళ ఒక్క వర్కు కూడా వర్క్ వైస్ ప్రోసీడింగ్ లేదు.. మున్సిపాలిటీ ఎన్నికల కోసం మీరు చేసేది మోసం కాకుంటే, చిల్లర రాజకీయాలు కాకుంటే మీరు రేపు ఈ సమయానికి ప్రెస్ మీట్ పెట్టి 24 గంటల్లో నర్సంపేట మున్సిపాలిటీ ప్రజలకు విలీన గ్రామాల ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. రెండేళ్ల కిందనే వేయాల్సిన రోడ్లు ఎందుకు ఆపినారు. నియోజకవర్గంలో ఎవరు కాంట్రాక్టు పనులు చేయకుండా బెదిరిస్తున్నారన్నారు. అన్ని కుల సంఘాలకు ఆత్మ గౌరవ భవనాలు ఇస్తామంటే నీ వెంబడి తిరిగేటువంటి మార్కెట్ చైర్మన్ దొంగ నాటకాలు ఆడి కోర్టు కెళ్ళి స్టేలు తీసుకువచ్చారు. 15 కోట్ల రూపాయలు మట్టి పాలు చేసినారు కోర్టులో నిధుల మూలుగుతున్నావన్నారు. కులసంగాల భావనల కోసం మళ్ళీ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ నుంచి మున్సిపల్ శాఖ నుంచి 15 కోట్ల రూపాయలు స్పెషల్ గ్రాండ్ కింద నేను తీసుకువచ్చినాను మళ్లీ టెండర్లు, అగ్రిమెంట్లు అయినవి,కొన్ని బిల్డింగులు పూర్తయినాయి కొన్ని పునాది లెవెల్ ఉన్నవన్నారు. కుల సంఘ భవనాలు ఆపిన ఎమ్మెల్యే మాధవరెడ్డి నియోజకవర్గం లోని అన్ని కులాలకు క్షమాపణ చెప్పాలి.. అరాచకాలు,అవినీతి అబద్దాలతో ఎక్కువ కాలం పాలన చేయలేరు. మీకు పెద్దరికం ఉంటది రాజకీయాల మిగిలేది ఇదే సంపాదనలు కాంట్రాక్టులు అరాచకాలు కబ్జాలు కాదన్నారు. రెండేళ్ల నుంచి అభివృద్ధిని ఆపింది మీరే ఇవాళ బొమ్మలు దిగి సోషల్ మీడియాలో పెట్టేది మీరే అన్నారు. నర్సంపేటలో ఏం జరుగుతుందో కాంగ్రెస్ వచ్చిన తర్వాత ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు మునిగాల వెంకటరెడ్డి, రాయిడి రవీందర్‌రెడ్డి, తక్కళ్లపల్లి రవీందర్‌రావు, నల్ల మనోహర్‌రెడ్డి, లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, గోనె యువరాజు, నామాల సత్యనారాయణ, మండల శ్రీనివాస్, నాగెల్లి ప్రసాద్ పాల్గొన్నారు.



# దళిత ఉద్యోగి పై దాడి కులఅహంకార దాడే..!

## నిందితున్ని కఠినంగా శిక్షించాలి అనగారిన వర్గాల ఐక్యవేదిక అధ్యక్షులు పరికి కోర్నెల్



నల్లబెల్లి, జనవరి 16, ప్రభాతవార్త

దళిత ఉద్యోగులపై దాడులు ముమ్మాటికి కుల దురహంకార దాడులే అని ఇలాంటి దాడులకు పాల్పడిన నిందితులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ నమోదు చేసి కఠినంగా శిక్షించాలని అనగారిన వర్గాల ఐక్యవేదిక వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు పరికి కోర్నెల్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఇటీవల హనుమకొండ పట్టణంలో మత్స్య శాఖలో ఫీల్డ్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తిస్తున్న పరికి జ్యోత్స్న అనే దళిత ఉద్యోగురాలపై ఇదే శాఖలో పనిచేస్తున్న డాటా ఆపరేటర్ గుండారపు చైతన్య అనే మహిళ దాడి చేయడం శోచనీయమన్నారు. బాధితురాలు గర్భిణీ అని చూడకుండా దురుసుగా ప్రవర్తిస్తూ కులం పేరుతో దూషించి పిడుగులు గుద్ది గాయపరిచిన నిందితురాలను కఠినంగా శిక్షించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తోటి ఉద్యోగుల ముందు అవమానపరిచే విధంగా ఒక దళిత మహిళపై దాడి చేసిన వ్యక్తి తోపాటు ఆమెకు సహకరించిన ఉన్నతాధికారులపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని మరో మారు ఇలాంటి దాడులు జరగ కుండా చూడాలని ఆయన పేర్కొన్నారు. లేని పక్షంలో దళిత సంఘాలతో పాటు అణగారిన వర్గాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# సంక్షేమ పథకాలకు చిరునామా బిఆర్ఎస్

## -మాజీ ఎమ్మెల్యే పెద్ది

నల్లబెల్లి, జనవరి 16, ప్రభాతవార్త

ప్రజలకు సంక్షేమ పథకాలను అందించే ఏకైక ప్రభుత్వం అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వమని.రాష్ట్ర అభివృద్ధికి చిరునామా బిఆర్ఎస్ ఏ అని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కనకం సాల్మన్ తోపాటు కనకం రవిచందర్, వక్కల కట్టయ్యలు మాజీ ఎమ్మెల్యే పెద్ది సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ముందుగా పెద్ది వారికి పార్టీ కండువా కప్పి అనంతరం ఆయన



మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం పేరుతో ప్రజలను అన్ని విధాలా మోసం చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని ఆచరణకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి రాగానే వాటిని విస్మరించి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాలు ప్రజలకు నేరుగా అందాలంటే కేవలం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని గమనించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీని బలపరుస్తూ చేరుతున్నారన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు నానబోయిన రాజారాం. కొత్తపెల్లి కోటిలింగాచారి. మాజీ సొసైటీ డైరెక్టర్ సట్ల శ్రీనివాస్ గౌడ్. నాయకులు నాగేలి ప్రకాశ్, సామల దేవేందర్. బూస సదయ్య తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## మద్యం కోసం వెళితే... రాడ్డుతో దాడి

చెన్నారావుపేట, జనవరి 16, ప్రభాతవార్త



మద్యం కోసం బెల్టుషాపుకు వెళ్లిన ఓ యువకుడిపై రాడ్డుతో దాడి జరిగిన సంఘటన మండలంలోని చెన్నారావుపేట గ్రామ శివారు ఈర్యతండాలో గురువారం రాత్రి నెలకొంది. బాధితుడి తండ్రి రాదారపు సూరయ్య పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఇతని కొడుకు రాదారపు గణేష్ హైదరాబాద్‌లో నివాసం ఉంటాడన్నారు. సంక్రాంతి పర్వదినాన ఇంటికి రాగానే అదే రోజు రాత్రి బంధువులతో కలిసి మద్యం కోసం ఈర్యతండాకు వెళ్లారన్నారు. బెల్టుషాపులో మద్యం కొనుగోలు చేయగా ఆ క్రమంలో షాపు నిర్వాహకుడు అజ్మీర రాజుతో గొడవ జరిగిందన్నారు. ఈ క్రమంలో క్షణికావేశానికి లోనైన షాపు యజమాని రాజు రాడ్డుతో తలపై తీవ్రంగా కొట్టాడన్నారు. తీవ్ర గాయాలైన బాధితున్ని చికిత్స నిమిత్తం వరంగల్‌లోని ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారన్నారు. ప్రస్తుతం గణేష్ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందన్నారు. కాగా బాధితుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజేష్‌రెడ్డి తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ



చెన్నారావుపేట, జనవరి 16, ప్రభాతవార్త

మండలంలోని ఖాదర్‌పేట గ్రామంలో మృతురాలి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం పరామర్శించారు. గ్రామానికి చెందిన కేశపాక మల్లికాంబ గత కొంత కాలంగా అనారోగ్యానికి గురైంది. ఈ క్రమంలో ఆరోగ్యం విషమించి గురువారం రాత్రి మృతిచెందింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు గూడ మహేందర్, ఉపసర్పంచ్ చాపల మధులు అక్కడికి చేరుకొని ఆమె మృతిపట్ల విచారం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట స్థానిక నాయకులు కూస వెంకటరెడ్డి, ఉప్పుల దేవేందర్, పెండ్లి అయిలయ్య, అరిగెల రాజేష్, పెంతాల రాజు, పెండ్లి రాజేందర్, కర్జాకర్, అంజిరెడ్డి, గూడ ప్రవీణ్, నిలుగొండ సూరయ్య, లక్ష్మణ్, రమణారెడ్డి, అరోరి యాదగిరి, కేశపాక మల్లయ్య, కొమ్ముల బాబు తదితరులు ఉన్నారు.

## యువకుడికి ఎమ్మెల్యే అభినందన

చెన్నారావుపేట, జనవరి 16, ప్రభాతవార్త



మండలంలోని అక్కల్‌చెడ గ్రామానికి చెందిన భూక్య ప్రకాష్ అనే యువకుడిని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అభినందించారు. ఇటీవలే యువకుడు కటక్‌లో జరిగిన జూనియర్ నేషనల్ ఫెన్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన విషయం తెలిసిందే. ఈ మేరకు యువకుడి కుటుంబం, బందువులు శుక్రవారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యువకుడికి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇదే స్ఫూర్తితో జాతీయ స్థాయిలో సైతం రాణించాలన్నారు. యువకులకు, క్రీడాకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న క్రీడా విద్యా అవకాశాలను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్, గ్రామ సర్పంచ్ భూక్య బుజ్జి సురేష్, బానోతు వీరన్న నాయక్, లక్ష్మణ్‌నాయక్, భూక్య శ్రీనివాస్, భూక్య స్వరూప, రవి, భూక్య రాజేందర్, దినాకర్, భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్పి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**భూపాలపల్లి, జనవరి 16, ప్రభాతవార్త**

తెలంగాణ రాజ్యాధికార పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ ఆధ్వర్యంలో, రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో శుక్రవారం మెగా రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించడం జరిగింది. తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న జన్మదినం సందర్భంగా శుక్రవారం భూపాలపల్లిలో రవి పటేల్ నివాసం వద్ద టిఆర్పి నాయకులు, కార్యకర్తల సమక్షంలో భారీ స్థాయిలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత, ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆయురారోగ్యాలతో ఉండాలని, తెలంగాణ రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల అభ్యున్నతికి మరింత కృషి చేయాలని పాల్గొన్నవారు ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రవి పటేల్ మాట్లాడుతూ -భూపాలపల్లిలో ప్రతి



సంవత్సరం తీన్మార్ మల్లన్న గారి జన్మదినాన్ని పురస్కరించుకొని మెగా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నామని, ఈ రక్తదానం ద్వారా అనేకమంది ప్రాణాలు కాపాడబడాలని కోరుకుంటున్నామని తెలిపారు. పేద, మధ్యతరగతి ప్రజలకు ఎలాంటి అవసరం వచ్చినా తెలంగాణ రాజ్యాధికార పార్టీ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో టిఆర్పి పార్టీ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపులు, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మధ్య నిరంతరం ఉంటామని తెలిపారు.

అన్ని దానాల్లో రక్తదానం అత్యంత గొప్పదని తీన్మార్ మల్లన్న గారు ఎప్పుడూ ప్రేరణనిస్తూ ఉంటారని పేర్కొన్నారు. భవిష్యత్తులో భూపాలపల్లి జిల్లాలో తెలంగాణ రాజ్యాధికార పార్టీని మరింత బలోపేతం చేస్తూ గడపగడపకు సేవా కార్యక్రమాలు చేపడతామని, 2028లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధికారంలోకి వచ్చి తీన్మార్ మల్లన్న గారు బహుజనుల పక్షాన ముఖ్యమంత్రిగా పరిపాలన చేపడతారని రవి పటేల్ ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్పి పార్టీ నాయకులు ఎస్పీకే సాగర్, ఇనుగాల ప్రణయ్ రాజ్, పిట్టల వెంకటేష్, గంధం సతీష్, జినుకల శ్రీను, మడే సంతోష్, రొడ్డ శ్రీనివాస్, మేనం సంతోష్, పింగిడి శంకరయ్య, నవీన్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అలాగే తీన్మార్ మల్లన్న అభిమానులు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## జిఎం కు వినతిపత్రం అందజేసిన ఐఎన్‌టియుసి నాయకులు

**భూపాలపల్లి, జనవరి 16, ప్రభాతవార్త**



ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశానుసారం, బ్రాంచ్ సెక్రటరీలు షేక్ హుస్సేన్, బొడ్డు అశోక్ ఆధ్వర్యంలో శుక్రవారం భూపాలపల్లి జనరల్ మేనేజర్ కు మెమోరాండం సమర్పించడమైనది. ఇటీవల కేటీకే 5 అండర్ గ్రౌండ్ మైను, ఫైవ్ బి సెక్షన్ లో ఒక భాగమైన ఎస్ఎస్ 16 ప్యానెల్ను మైనింగ్ ఇన్స్పెక్టర్ సందర్శించి పని స్థలాలకు పర్మిషన్ లేదని తాత్కాలికంగా బంద్ చేయడమైనది. తద్వారా యాజమాన్యం కేటీకే ఫైవ్ ఇంక్లైన్ నుండి కేటీకే 8 ఇంక్లైన్ కు అన్ని డిసిగ్నేషన్లకు సంబంధించిన 100 మంది ఉద్యోగులను బదిలీ చేస్తున్నామని నోటీసు బోర్డుల ద్వారా తెలియజేయడమైనది. వెనువెంటనే స్పందించిన సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ఆధ్వర్యంలో కేటీకే ఫైవ్ ఇంక్లైన్ కార్మికులకు, బందు చేసినటువంటి పని స్థలాలకు పర్మిషన్ తీసుకురావాలని మరియు అప్పటివరకు కార్మికులకు తాత్కాలికంగా ఇక్కడే పని కల్పించాలని యాజమాన్యానికి మెమోరాణం సమర్పించడమైనది. స్పందించిన భూపాలపల్లి జనరల్ మేనేజర్ గారు, ఒక్క నెలలో పని స్థలాలకు పర్మిషన్ తీసుకువచ్చి కార్మికులకు పని కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగినది. సెంట్రల్ జనరల్ సెక్రెటరీ పసునూటి రాజేందర్, బ్రాంచ్ సెక్రటరీ కుడుదుల శంకర్, రవి కిరణ్, బీసీఓబిసి సెక్రటరీ నవీన్, మండల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర ఉత్సవ నూతన కమిటీ ఎన్నిక

**మొగుళ్లపల్లి, జనవరి16: ప్రభాత వార్త:**

మండలంలోని ములకలపల్లి మొగుళ్లపల్లిలో. 28 నుండి 31వరకు రెండు గ్రామాల మధ్య జరగనున్న మినీ మేడారం జాతర ఉత్సవాలను నిర్వహించేందుకు మొగుళ్ళపల్లి సర్పంచ్ చాట్ల విజయ రవీందర్, ములకలపల్లి సర్పంచ్ గాదం శ్రీవాణి రమేష్, ఆధ్వర్యంలో. మినీ మేడారం జాతర ఉత్సవ కమిటీని గురువారం ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా ఆలూరి గంగాధర్ రావు, ప్రధాన కార్యదర్శి. చదువు అన్నారెడ్డి ఎన్నికయ్యారు .ఈ నెల 17న శ్రీ సమ్మక్క సారలమ్మ ఆలయ ప్రాంగణంలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు వివిధ రకాల షాపులను నిర్వహించేందుకు వేలంపాటను నిర్వహించడం జరుగుతుందని. నిర్వాహకులు వేలం పాటలో పాల్గొనాల్సిందిగా ఉత్సవ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు తెలిపారు.

## క్రీడలతో నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయి

**మొగుళ్లపల్లి, జనవరి16, ప్రభాత వార్త:**

క్రీడలతో నాయకత్వ లక్షణాలు పెంపొందడమే కాకుండా, మానసిక ఉల్లాసం కలుగుతుందని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సూచించారు. మండలంలోని పిడిసిల్ల గ్రామంలో నైనకంటే రంగారెడ్డి జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలను మాజీ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించు కోవాలని అన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చుని, క్రీడా పోటీల్లో ప్రతిఒక్కరూ గెలుపు, ఓటములను పట్టించుకోకుండా క్రీడాస్ఫూర్తిని చాటాలని సూచించారు. కబడ్డీ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు క్రీడలు నిర్వహిస్తున్న మాజీ సర్పంచ్ నైనకంటి ప్రభాకర్ రెడ్డిని ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు జోరుక సదయ్య, నైనకంటే మమతా ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచులు పెంతల రాజేందర్ రెడ్డి దానవీని రాములు, తదితరులు పాల్గొన్నారు



## యాదవ సంఘం ఆధ్వర్యంలో ఏ,ఆర్ పల్లి సర్పంచ్ కి ఘన సన్మానం

**చిట్యాల జనవరి 16 ప్రభాతవార్త :**



అఖిలభారత యాదవ సంఘం జయశంకర్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు మేకల సంపత్ యాదవ్, ఆధ్వర్యంలో జిల్లాలో ఎన్నికైన నూతన గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డ్ మెంబర్లను శుక్రవారం జిల్లా కేంద్రంలో ఘనంగా సన్మానం చేశారు. మండలంలోని ఏలేటి రామయ్య పల్లి నూతన గ్రామ సర్పంచ్ కొడారి అశోక్ యాదవ్,ను సన్మానించారు. ఆయనతోపాటు కైలాపూర్, కొత్తపేట, వరికోల్ పల్లి ,నైన్ పాక , వెంచరామి, సర్పంచులను సైతం ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు కన్నె వీణ కుమార్ ,కాట్రేవుల కుమార్ యాదవ్, గొర్రె సాగర్ యాదవ్, మర్రి నరేష్ కుమార్ , అప్పం కిషన్, పోతన వేణ ఐలయ్య , తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ని సన్మానించిన సినీ గేయ రచయిత మిట్టపల్లి సురేందర్.

**చిట్యాల, జనవరి 16 ప్రభాతవార్త**



చిట్యాల నూతన సర్పంచ్ తౌటం లక్షి ్మ ని సినీ గేయ రచయిత, నంది అవార్డు గ్రహీత మిట్టపల్లి సురేందర్ శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఆమెతోపాటు ఉప సర్పంచ్ బుర్ర వెంకటేష్ గౌడ్, వార్డు సభ్యులు నవీన్ పంచాయతీ పాలకవర్గ సభ్యులను మిట్టప ల్లి మిత్రమండలి వ్యవస్థాప కుడు పుల్ల సతీష్ ఆధ్వర్యంలో సినీ గేయ రచయిత నంది అ వార్డు గ్రహీత మిట్టపల్లి సురేం దర్ ఘనంగా సన్మానించారు. ఈ సంద ర్భంగా మిట్టపల్లి సురేందర్ మాట్లాడుతూ గ్రామపం చా యతీని ఆదర్శ గ్రామ పంచా యితీ గా అభివృ ద్ధి పదంలో ముందుకు నడపాలని అ న్నారు. క్రీడా ప్రాంగణం ల్లో జరుగుతున్నటువంటి క్రెకెట్ టోర్నమెంట్ ను మిట్టపల్లి సురేందర్ సర్పంచ్ తౌటం లక్షి ్మ, ఉపసర్పంచ్ బుర్ర వెంకటేష్, తౌటం నవిన్ లు సందర్శించి క్రీడాకారులను అభినందిం చారు .ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పుల్ల నిర్మల, చెర్ల చం దు, మైదం శ్రావ్య, మిట్టపల్లి మి త్రమండలి సభ్యులు గో ల్కొండ బుచ్చన్న, కలకోట మ హేందర్ ,, సింగర్ ఈశ్వర్ ప్రసా ద్, దేవన్న, జన్నె యూ గేందర్, గురుకుంట్ల కిరణ్, పుల్ల సుమ న్, రాయిని శ్రీకాంత్, మహేష్, పాల శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మదూకర్

**భూపాలపల్లి రూరల్, జనవరి 16, ప్రభాతవార్త**



భూపాలపల్లి మండలం ఆజాంనగర్ గ్రామంలో కాటారం మండలం ఒడిపిల వంచ గ్రామ సర్పంచ్ నరివెద్ది మాధవి తల్లి గూడెపు కొమరమ్మ ఇటీవల మరణించగా శుక్రవారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ కొమరమ్మ దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, కాటారం యూత్ మండల అధ్యక్షులు రామిల్ల కిరణ్, కాటారం సర్పంచ్ పంతకాని సడవలి, మాజీ ఎంపిటిసి తోట జనార్ధన్, శ్రీలక్షి ్మ చౌదరి, చీమల వంశీ , ఉప్పు సంతోష్ తదితరులు ఉన్నారు.

## బాధిత కుటింబీకులకు పుట్ట పరామర్శ

**మహాదేవపూర్, జనవరి 16, ప్రభాతవార్త**



మహదేవపూర్ మండలం బొమ్మాపూర్ గ్రామంలో వెన్నపురెడ్డి బాల్ రెడ్డి మరణించగ వారి పార్థీవ దేహాన్ని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ సందర్శించి నివాళులు అర్పించారు. అదేవిధంగా వేమునూరి రోహిత్ రెడ్డి ఇటివల మరణించగ వారి దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు మ్ వారి వెంట బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# రాంజీ చట్టం విత్తనబిల్లు పత్రాలు దగ్ధం

మహబూబాబాద్ అగ్రికల్చర్, జనవరి16, ప్రభాతవార్త:

మహబూబాబాద్ పట్టణంలోని తహశీల్దారు కార్యాలయం ఎదుట శుక్రవారం ఎస్‌కేయం ఆధ్వర్యంలో రాంజి చట్టం విత్తన బిల్లు విద్యుత్ బిల్లు పత్రాలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఏఐకెఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న మాట్లాడుతూ ఇటీవల కేంద్రం తీసుకొచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం పేరు మార్చుతూ చట్టాన్ని తీసుకొచ్చారని మండిపడ్డారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీలతో ఎలాంటి చర్చలు




జరుపకుండా శీతాకాల సమావేశంలో హడావిడిగా బిల్లులను ప్రవేశపెట్టి మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం పేరు మార్చడంతో పాటు కేంద్రం నిధులను తగ్గించుకుంటూ రాష్ట్ర ప్రభుత్వాలపై 40శాతం, విదిస్తూ కేంద్రం 60శాతం భరిస్తామంటూ బిల్లును చట్టంగా మార్చడం జరిగిందని ఇది ఉపాధి కూలీలను మోసం చేయడమేనని అన్నారు. గుజ్జు దేవేందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బండారి ఐలయ్య, రాజన్న, రవి, లింగన్న, ఉపేందర్, ఉపేంద్రచారి, పాపయ్య, రాజమౌళి, సోమయ్య, రామ్మూర్తి, మురళి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## కాకతీయ నగర్‌లో అంగరంగ వైభవంగా ముగ్గుల పోటీలు

బయ్యారం, జనవరి16, ప్రభాతవార్త:



బయ్యారం మండలకేంద్రం కాకతీయనగర్‌లో గత 12సంవత్సరాల నుండి ఆనవాయితీగా సంక్రాంతి పండుగ సందర్భంగా అంగరంగ వైభవంగా ముగ్గుల పోటీలు కాకతీయ నగర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని కమిటీ బాధ్యులు తెలిపారు. ఈ ముగ్గుల పోటీల్లో ప్రథమ బహుమతి మారం ప్రత్యూష, రెండవ బహుమతి చిట్టెబోయిన కీర్తి, మూడవ బహుమతి మారం ప్రవళిక, నాల్గవ బహుమతి భవానిలు గెల్చుకోగా సర్పంచ్ శాంతికిషన్‌నాయక్, ఉపసర్పంచ్ ఎనుగుల ఉమరంజిత్, వార్డు సభ్యులు సునిత, అజయ్, కళింగరెడ్డిలు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి న్యాయనిర్ణేతలుగా సాద్వీమని, రమణమ్మలు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మారం శ్రీనివాస్‌రెడ్డి, వీరన్న, నాయిని శ్రీనివాస్‌రెడ్డి, సోమిరెడ్డి, నిమ్మల సోమిరెడ్డి, ఐలయనయ, ఉపేందర్, రామకృష్ణరెడ్డి, వీరమల్లు, కోటేష్, ఉమ, సరిత, శాంతవెంకటేశ్వరరావు, చందు, మల్లయ్య, ప్రదీప్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## అరైవ్ అలైవ్ రోడ్డు భద్రతా అవగాహన

-సీఐ రవీందర్

బయ్యారం, జనవరి16, ప్రభాతవార్త:

మహబూబాబాద్ జిల్లా ఎస్పి డాక్టర్ శబరీష్ ఆదేశానుసారం శుక్రవారం బయ్యారం ఎంపిడివో కార్యాలయంలో అరైవ్ అలైవ్ క్యాంపెయిన్‌లో భాగంగా గార్ల, బయ్యారం సీఐ ఎల్.రవీందర్ పాల్గొని తహశీల్దారు కార్యాలయ సిబ్బంది, ఎంపిడివో కార్యాలయ సిబ్బంది, వైద్యశాఖ సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండలంలో గత సంవత్సరం జరిగిన రోడ్డు ప్రమాదాల గురించి వివరిస్తూ దానికి గల కారణాలను తెలిపారు. ప్రతి ఒక్కరు విధిగా హెల్మెట్ ధరించి సీట్ బెల్టు పెట్టుకోవాలని, మద్యం సేవించి వాహనాలు నడుపరాదని, మైనర్లకు డ్రైవింగ్ ఇవ్వరాదని, సెల్‌ఫోన్ డ్రైవింగ్ చేయరాదని, ఓవర్‌లోడ్ వాహనాలను నడుపరాదని వివరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు నాగరాజు, ఎంపిడివో దీపిక, ఎంపివో చంద్రమోహన్, ఎస్సై తిరుపతి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో అరైవ్‌అలైవ్

మహబూబాబాద్ టౌన్, జనవరి16, ప్రభాతవార్త:



అరైవ్‌అలైవ్ కార్యక్రమంలో మహబూబాబాద్ రూరల్ ఎస్సై దీపిక రోడ్డుభద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గత సంవత్సరం జరిగిన రోడ్డు ప్రమాదాల గురించి వివరిస్తూ దానికి గల కారణాలను తెలిపారు. పట్టణంలోని రెవెన్యూ, మున్సిపల్, ఎలక్ట్రిసిటి, ఇరిగేషన్, వైద్యసిబ్బంది, ఫార్మసి కాలేజి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు విధిగా హెల్మెట్ ధరించి సీట్ బెల్టు పెట్టుకోవాలని, మద్యం సేవించి వాహనాలు నడుపరాదని, మైనర్లకు డ్రైవింగ్ ఇవ్వరాదని, సెల్‌ఫోన్ డ్రైవింగ్ చేయరాదని, ఓవర్‌లోడ్ వాహనాలను నడుపరాదని వివరించారు. వాహనాలు నడిపే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం అన్నిశాఖల సిబ్బంది ట్రాఫిక్ రూల్స్ కచ్చితంగా పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అశోక్, ఉమ, బ్లూకోర్టు సిబ్బంది రాందాస్, బాపూజి పాల్గొన్నారు.

## ఉపసర్పంచ్ ఎన్నిక చెల్లదంటూ ఎమ్మెల్యేకు వినతి

బయ్యారం, జనవరి16, ప్రభాతవార్త:



మండలంలోని కాచనపల్లి గ్రామపంచాయతీకి చెందిన ఉపసర్పంచ్ ఎన్నిక చెల్లదంటూ ఎమ్మెల్యే కోరం కనకయ్యకు వార్డు సభ్యులు విన్నవించారు. శుక్రవారం వార్డు సభ్యులు కోటెం సావిత్రమ్మ, చాట్ల కుమారి, అలెం కృష్ణవేణి, చింత శ్రీరామ్, బానోత్ సోమిలను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను వార్డు సభ్యులు శాలువాతో సత్కరించి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. కాచనపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కిష్టాపురం గ్రామం నుండి మామిడి గుండాల వెల్లే రహదారి లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న నాయకులు గత ఎన్నికల్లో భాగంగా వారు ప్రచారానికి వచ్చిన సమయంలో రోడ్డు విషయమై అడుగగా మంజూరు చేయిస్తానని చెప్పడంతో కాచనపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ మండల అధ్యక్షులు అలెం కృష్ణ, బొల్లి మల్సూర్, పర్షిక, రాజు, పాండురాజు, రాంబాబు, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కలిగి ఉండాలి

-జిల్లా ఎస్పి శబరీష్

మహబూబాబాద్ క్రైమ్, ప్రభాతవార్త:



ప్రజలు, వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పి డాక్టర్ శబరీష్ సూచించారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో సంబంధిత పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఎస్పి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనేనని అన్నారు. అరైవ్ అలైవ్ కార్యక్రమం ప్రధాన లక్ష్యం ప్రతి వ్యక్తి సురక్షితంగా తన గమ్యస్థానానికి చేరుకోవడమేనన్నారు. ముఖ్యంగా పోలీస్ ఉద్యోగులు రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ ప్రజలకు ఆదర్శంగా నిలువాలని ఎస్పి పిలుపునిచ్చారు. అనంతరం రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటిస్తూ ట్రాఫిక్ నిబంధనలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కృషిచేస్తామని అన్ని విభాగాల సిబ్బందితో కలసి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి అడ్మిన్ గండ్రాతి మోహన్, సీఐ మహేందర్ రెడ్డి, ఆర్.ఐ భాస్కర్, ట్రాఫిక్ ఎస్సై అరుణ్‌కుమార్, ఎస్సై ప్రశాంత్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాచనపల్లిలో వెల్లివిరిసిన సంక్రాంతి సంబరాలు

బయ్యారం, జనవరి16, ప్రభాతవార్త:



బయ్యారం మండలం కచనపల్లి గ్రామపంచాయతీలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. పండుగను పురస్కరించుకొని మహిళలకు ఇందిరమ్మ చీరెల పంపిణీ, యువతకు వాలీబాల్ క్రీడలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాచనపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ యాలం రేవతి, ఉప సర్పంచ్ ధరావత్ శ్రీనులు హాజరై విజేతలకు బహుమతులు, మహిళలకు ఇందిరమ్మ చీరెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పస్తాం రవి, కొట్టెం వెంకటేవ్వర్లు, చాట్ల కుమారి, కొట్టెం సావిత్రి, గ్రామ పెద్దలు సోమ్లు, నారాయణ, పాపారావు, వెంకటయ్య, దేవయ్య, ప్రమీల, సుభద్ర, రమేష్, కన్నయ్య, ముత్యాలు, ప్రమీల, చంద్రశేఖర్, హరీష్, భారతి, గ్రామ, యువత, మహిళలు పాల్గొన్నారు.

## ఫెర్టిలైజర్ షాపులను తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ శాఖ అధికారి

బయ్యారం, జనవరి16, ప్రభాతవార్త:

బయ్యారం మండలం కొత్తపేట గ్రామపంచాయతీ పరిధిలో ఎరువుల విక్రయ కేంద్రాలు సాయిబాబా ట్రేడర్స్, బిస్మిల్లా ఎంటర్‌ప్రైజేస్, మదీనా ట్రేడర్స్‌లను జిల్లా వ్యవసాయ అధికారి బి.సరిత తనిఖీ చేసి సంబందిత డీలర్లు అన్ని రికార్డులను కచ్చితంగా సక్రమంగా నిర్వహించాలని, రైతులకు యూరియా సక్రమంగా అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో కె.రాజు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మల్లన్న కళ్యాణోత్సవం

## దేవతలను దర్శించుకున్న ఎమ్మెల్యే

## అలరించిన బోనాల వేడుక

*గూడూరు, జనవరి 16, ప్రభాతవార్త*

మండలంలోని మచ్చర్ల శివారు అడవుల్లోని దేవుని గుట్ట వద్ద జరిగిన మూడురోజుల మల్లన్న జాతర సందడి శుక్రవారం నాటితో ముగిసింది. మకర సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతి సంవత్సరం మచ్చర్ల యాదవ సంఘం ఆధ్వర్యంలో మల్లిఖార్జున స్వామి జాతర నిర్వహించడం గత యాభై సంవత్సరాలుగా ఆనవాయితిగా వస్తున్నది. ఈ క్రమంలో ఈసారి కూడా ఈనెల 14 నుండి ప్రారంభమైన జాతర మూడు రోజుల పాటు జరగగా పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చి మల్లిఖార్జునస్వామిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. జాతర ప్రారంభమైన రెండవ రోజు ఈనెల 15న మల్లిఖార్జునస్వామి, మేడలమ్మ, కేతమ్మల కళ్యాణోత్సవ వేడుక కనువిందుగా జరిగింది. ఒగ్గు కథల పారాయణం, పట్నాలు తొక్కుడు సంబురాలతో కళ్యాణ ఘట్టం ఘనంగా నిర్వహించారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి గురువారం జాతరను సందర్శించారు. మల్లిఖార్జునస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు స్వాగతం పలికి కంణధారణ చేసిన జాతర కమిటి ఆయనను శాలువాతో సత్కరించింది. జాతర అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేసింది. ఇదిలా ఉండగా కాంగ్రెస్ నాయకుడు బుడిగె సతీష్‌గౌడ్ ఆర్థిక సహకారంతో నూతనంగా ప్రతిష్టించిన భ్రమరాంబికాదేవి అమ్మవారిని కూడా ఎమ్మెల్యే దర్శించుకున్నారు. అదేరోజు సాయంత్రం యాదవ కుటుంబాల వారు నిర్వహించిన మల్లన్న బోనాల సమర్పణ వేడుక జాతరకు హాజరైన భక్తులను అలరించింది. చిన్నారుల నృత్యాలు, శివసత్తుల పూనకాల నడుమ మహిళలు బోనాలతో గుడి ప్రదక్షిణ చేసి దేవతలకు సమర్పించారు. ఆ తర్వాత గుట్టపై వేడుకలకు స్వస్తి పలికి కింద ఉన్న ఎల్లమ్మ తల్లి గుడికి చేరుకొని అక్కడ కార్యక్రమాలు ప్రారంభించారు. చివిరి రోజు శుక్రవారం ఎల్లమ్మతల్లికి పూజల నిర్వహణ, పట్నాలు తొక్కుడు, ఒగ్గు కథ పారాయణం కొనసాగించారు. ఆ తర్వాత ఎల్లమ్మతల్లికి, బద్దిపోచమ్మతల్లికి బోనాలు సమర్పించారు. వివిధ ప్రాంతాల









నుండి కుటుంబ సమేతంగా పెద్దెత్తున తరలివచ్చిన భక్తులు వనభోజన కార్యక్రమాలు చేపట్టారు. జాతర విజయవంతం కావడం పట్ల నిర్వహణ కమిటి ప్రతినిధులు ఆవుల రాములు, కాడబోయిన నర్సయ్య ఆనందం వ్యక్తం చేసారు.

# అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ స్వాధీనం.. ..

## ట్రాక్టర్ డ్రైవర్ పై కేసు నమోదు..

*శాయంపేట,జనవరి 16,(ప్రభాత వార్త)*

ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను శుక్రవారం శాయంపేట పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..మండల కేంద్రంలో శుక్రవారం హెడ్ కానిస్టేబుల్ కృష్ణమోహన్, కానిస్టేబుల్ శ్రీనివాస్, మురళి ఉదయం 10 గంటల సమయంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, (ఎస్వికే )ఫంక్షన్ హాల్ కు చేరుకోగా, మాందారిపేట నుండి శాయంపేటకు ట్రాక్టర్ ఇసుక లోడుతో వస్తుండగా, ట్రాక్టర్ ను ఆపి, ఇసుక అనుమతి పత్రాలు ఉన్నాయా అని టాక్టర్ డ్రైవర్ ను అడగగా ఎలాంటి అనుమతులు లేవని చెప్పారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలని దురుద్దేశంతో అనుమతులు లేకుండా మండల కేంద్రంలో అక్రమ ఇసుక రవాణా చేస్తున్నట్టు ట్రాక్టర్ డ్రైవర్ నెగ్గుల శివ మారుతి, టేకుమట్ల మండలం, సుబ్బక్కపల్లి గ్రామ నివాసి పోలీసుల కు తెలిపారు. దీంతో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను స్వాధీనం చేసుకొని, డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జక్కుల పరమేష్ తెలిపారు. మండల కేంద్రంలో ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

# ప్రమాదాన్ని నివారించడానికి ఒక అడుగు

## మడికొండ పోలీసులు

*కాజీపేట్ జనవరి16(ప్రభాతవార్త)*

మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ముఖ్యమంత్రి, రేవంత్ రెడ్డి ప్రవేశ పెట్టిన ప్రోగ్రామ్ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న స్థానిక రోడ్లకు రోడ్డు ప్రమాదాల నివారణ కోసం స్పీడ్ బ్రేకర్స్ ను వేయించారు.ఈ స్పీడ్ బ్రేకర్స్ మడికొండ పెద్దమ్మ తల్లి టెంపుల్ రోడ్, ఎలకుర్తి ఎక్స్ రోడ్, ధర్మసాగర్ ఓ.ఆర్.ఆర్ అప్రోచ్ రోడ్స్,కి స్పీడ్ బ్రేకర్స్ వేయించారు. ఈ కార్యక్రమం లో మడికొండ ఇన్స్పెక్టర్,పుల్యాల.కిషన్, ఎస్సై.పి.రాజ్ కుమార్, సిబ్బంది, స్థానిక గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# కారంగుల.ప్రశాంత్ అనారోగ్యంతో మరణించగా,నివాళులర్పించిన మాజీ కార్పొరేటర్ తొట్ల.రాజు యాదవ్

*కాజీపేట్ జనవరి16(ప్రభాతవార్త)*

వర్ధన్నపేట నియోజకవర్గం వనమాల కనపర్తి గ్రామంలో కారంగుల.రాజు పెద్ద కుమారుడు కారంగుల.ప్రశాంత్ అనారోగ్యంతో మరణించగా వారి భౌతికానికి పూలమాల వేసి నివాళులర్పించిన మాజీ కార్పొరేటర్ తొట్ల.రాజు యాదవ్ వనమాల కనపర్తి గ్రామ సర్పంచ్,రిపిక.ఎల్లస్వామి,ఉప సర్పంచ్,నోముల.కుమార్,పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ దువ్వ.శ్రీకాంత్ కాంటెస్ట్ కార్పొరేటర్,బైరి. లింగమూర్తి మాజీ సర్పంచ్ పోలేపాక రవి స్వర్ణ వెంకటపురం సర్పంచ్ గోకే శ్రీనివాస్ వనమాల కనపర్తి నాలుగో వార్డ్ నెంబర్ రిపిక వినయ్ కిసాన్ సెల్ అధ్యక్షుడు నీలం వేణు రామాలయం చైర్మన్ పల్లెపు అర్జున్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గున్నాల గౌతం వనమాల కనపర్తి గౌడ్ సంఘం ఉపాధ్యక్షులు కారంగుల రవి 45వ డివిజన్ హనంకొండ మండల సెక్రెటరీ ఇల్లందుల సంతోష్ ఐనవోలు సోషల్ మీడియా కోఆర్డినేటర్ పోలెపాక వినయ్ కుమార్, వనమాల కనపర్తి ప్రధాన కార్యదర్శి మడ్డి దేవేందర్ గౌడ్, నాతి బిక్షపతి, దూసరి చేరాలు వల్లపు నాగరాజు, మేడం కృష్ణ, కారంగుల భాను ప్రకాష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.






# గ్రామాల్లో క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయాలి

*కేసముద్రం, జనవరి 16, ప్రభాతవార్త*

గ్రామాల్లో క్రీడ నైపుణ్యాన్ని పెంపొందించాలని మండలంలోని ఉప్పరపల్లి గ్రామ సర్పంచ్ ఏర్పుల సునీత కుమారస్వామి అన్నారు. గ్రామానికి చెందిన కంది సుమన్ జ్ఞాపకార్థం ఉప్పరపల్లి క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో



నిర్వహించిన క్రికెట్ పోటీలను సర్పంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూక్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలగజేస్తాయని యువత చెడు దారిన పడకుండా సక్రమమైన మార్గంలో నడుచుకుంటూ ఇటు క్రీడలతోపాటు చదువుల్లో కూడా రాణించాలని అన్నారు. క్రికెట్లో సుమన్ ఫ్రెండ్స్ ప్రథమ బహుమతి, ఉప్పరపల్లి క్రికెట్ అసోసియేషన్ ద్వితీయ బహుమతి గెలుపొందగా వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో దిశెట్టి సంపత్, క్రీడాకారులు మహేష్ రాములు సత్యం దిలీప్ నవీన్ రాజు ఉపేందర్ శ్రీను రమేష్ సారంగం సంతోష్ గోపి ప్రభాకర్ పాల్గొన్నారు.

# కొమ్మాలునాయక్‌కు పలువురి పరామర్శ

*గూడూరు, జనవరి 16, ప్రభాతవార్త*

పితృ వియోగానికి గురైన డిసిసి కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలునాయక్‌ను పలువురు పరామర్శించారు. గూడూరు మేజర్ పంచాయతి సర్పంచ్ వాంకుడోతు సునిత భర్త కొమ్మాలునాయక్ తండ్రి



భీమ్లానాయక్ ఈనెల 14 రాత్రి అనారోగ్యంతో మృతి చెందిన విశయం తెలిసిందే. అదే రాత్రి భీమ్లానాయక్ పార్థివదేహాన్ని వారి స్వగ్రామమైన వంపుతండాకు తరలించగా తెల్లవారి గురువారం రోజు వివిధ పార్టీల నాయకులు, ప్రముఖులు, బంధుమిత్రులు భీమ్లానాయక్ మృతదేహాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. కొమ్మాలునాయక్‌ను, సర్పంచ్ సునితను వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్ కూడా కాంగ్రెస్ నాయకులతో కలిసి భీమ్లానాయక్ మృతదేహాన్ని సందర్శించి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. తండావాసుల కన్నీటి వీడ్కోలు మధ్య అదేరోజు సాంత్రం భీమ్లానాయక్ అంత్యక్రియలు నిర్వహించారు. శుక్రవారం రోజు కూడా పలువురు కొమ్మాలునాయక్‌ను కలిసి పరామర్శించారు.

# 20న ఎక్సైజ్ స్టేషన్‌లో వాహనాల వేలం

*గూడూరు, జనవరి 16, ప్రభాతవార్త*

గూడూరు ఎక్సైజ్ స్టేషన్ ప్రాంగణంలో వాహనాల బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు సిఐ భిక్షపతి తెలిపారు. వివిధ కేసుల్లో సీజ్ చేసిన 32 ద్విచక్రవాహనాలను వేలం వేయనున్నట్లు తెలిపారు. వేలంలో పాల్గొనదలచిన వారు స్వయంగా వాహనాలను చూసుకొని వేలానికి హాజరు కావాలన్నారు. పాల్గొనేవారు వాహనం ధరలో సగం మొత్తాన్ని వేలానికి ముందు డిపాజిట్ చేయాలని తెలిపారు. విడివిడిగా వాహనాలను వేలం వేయడం జరుగుతుందని, ఈ ప్రక్రియ ఆరోజు ఉదయం 10 గంటలకు జిల్లా ఎక్సైజ్ అధికారి సమక్షంలో జరుగుతుందని సిఐ తెలిపారు.

# నగరంలో పర్యటించిన కేంద్ర ప్రభుత్వ బృందం

**మొంథా తుఫాన్ ప్రభావంతో**

**జరిగిన నష్టంపై ఆరా**

**కేంద్ర ప్రభుత్వ బృందంతో**

**వరంగల్ జిల్లా కలెక్టర్**

వరంగల్ సిటీ జనవరి 16 ప్రభాతవార్త

మొంథా తుఫాన్ ప్రభావంతో జరిగిన నష్టంపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి జరిగిన నష్టం అంచనా వేసేందుకు రాష్ట్రానికి వచ్చిన కేంద్ర ప్రభుత్వ బృందం శుక్రవారం వరంగల్ జిల్లాతో పాటు వరంగల్ నగరం జిడబ్ల్యుఎంసి పరిధిలోని పలు ప్రాంతాల్లో పర్యటించింది. నలుగురు ప్రతినిధులు పొన్ను స్వామి, నిశాంత్ మిశ్రా, శశివర్ధన్, రాహుల్ బఖేటి లతో కూడిన కేంద్ర బృందం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహాత్ బాజ్పాయి లతో కలసి వరంగల్ నగరంలోని ఎన్ ఎన్ నగర్, ఎన్టీఆర్ నగర్, మైసయ్య నగర్, కాలనిలలో పర్యటించారు. క్షేత్ర స్థాయిలో నీట మునిగిన ఇండ్లు, గృహాలకు వాటిల్లిన నష్టం, వాహనాలు, ఇంటి సామగ్రి నష్టం, నీటి మునిగిన ట్రాన్స్ఫార్మర్స్, పడిపోయిన విద్యుత్ స్తంభాల ప్రాంతాలను కేంద్ర బృందం పరిశీలించి అధికారులకు, స్థానికులను తుఫాను వల్ల జరిగిన నష్టం గురించి అడిగి తెలుసుకున్నారు. వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని చంద్రుగొండ, బొగ్గులకుంట తండా, దీక్ష కుంట గ్రామాల్లో



తుఫాను ప్రభావంతో ఆయా ప్రాంతాల్లో ధ్వంసమైన రోడ్లు కల్వర్టులు, బ్రిడ్జిలకు వాటిల్లిన నష్టం, నీట మునిగిన వరి పంట, దెబ్బతిన్న పంట పొలాలు పశువుల నష్టం, దీక్ష కుంటలో కూలిన ప్రభుత్వ పాఠశాల భవనం లను కేంద్ర బృందం సభ్యులు పరిశీలించారు. తుఫాను వల్ల వాటిల్లిన పంట నష్టం గురించి కేంద్ర బృందానికి స్థానిక రైతులు వివరించారు. డిఆర్ ఓ విజయలక్ష్మి ౹, ఎన్ పిడిసిఎల్ ఎస్ ఈ గౌతమ్, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా పశు సంవర్ధక అధికారి బాలరాజు, డిఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, జిల్లా సంక్షేమ అధికారి, జిడబ్ల్యూ ఎంసీ ఎస్ ఈ సత్యనారాయణ, ఎంహెచ్ ఓ డాక్టర్ రాజేష్, ఖిలా వరంగల్ తహసీల్దార్ ఇక్బాల్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సీఎం పర్యటన ఏర్పాట్లపై మంత్రి సీతక్క పరిశీలన

**మేడారంలో హెలిప్యాడ్,**

**సభా ప్రాంగణ పనుల తనిఖీ**

**శనివారం సాయంత్రం లోపు అన్ని**

**ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశం**

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.

ఈ నెల 18న సీఎం రేవంత్ రెడ్డి మేడారం పర్యటన నేపథ్యంలో చేపట్టిన ఏర్పాట్లను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క శుక్రవారం సాయంత్రం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్‌లు పాల్గొన్నారు. ముఖ్య అతిథుల కోసం ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్, టెంట్ సిటీ, సాంస్కృతిక కార్యక్రమాల సభా ప్రాంగణం, క్యూ లైన్ షెడ్లు, మీడియా టవర్ నిర్మాణాలు, ప్రధాన ఆర్చ్, ఫ్లోరింగ్ పనులను మంత్రి క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క అధికారులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు శనివారం సాయంత్రం లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. సభా ప్రాంగణ పరిసరాల్లో ఉన్న రాతి నిర్మాణాల వ్యర్థాలను వెంటనే తొలగించాలని, రహదారుల వెంట భక్తులకు తాగునీటి సదుపాయం కల్పించాలని సూచించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ఎలాంటి లోపాలు లేకుండా ఏర్పాట్లు పూర్తిచేయాలని స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్ రావు, ఆర్డీఓ వెంకటేష్, డీఎస్పీ రవీందర్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# భక్తులకు ఇబ్బందులు కల్గకుండా చూడాలి

**జయశంకర్ భూపాలపల్లి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో నిర్వహించనున్న మినీ మేడారం జాతరలకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో మండల ప్రత్యేక అధికారులు, పంచాయతీ రాజ్, విద్యుత్, ఇంజనీరింగ్, మిషన్ భగీరథ, గిరిజన సంక్షేమ శాఖ, తహసీల్దార్లు, ఎంపీడీఓలు తదితర శాఖల అధికారులతో మినీ మేడారం జాతరల నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..జాతర ప్రాంగణంలో పొదలు, పిచ్చి మొక్కలు తొలగించాలని, భక్తుల సౌకర్యార్థం త్రాగునీరు, మరుగుదొడ్లు, తాత్కాలిక మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యం,



పారిశుద్ధ్య కార్యక్రమాలు వంటి మౌలిక సదుపాయాలు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు. జాతర సమయంలో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని, మిషన్ భగీరథ ద్వారా పరిశుభ్రమైన త్రాగునీరు అందించాలని ఆదేశించారు. జాతరలు జరిగే మార్గాల్లో రోడ్లకు ఇరువైపుల పొదలు, పిచ్చి మొక్కలు తొలగించాలని, మూల మలుపుల వద్ద సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని, దెబ్బతిన్న రోడ్లు మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. స్థానిక తహసీల్దార్లు, ఎంపీడీఓలు జాతర జరిగే ప్రదేశాలను పరిశీలించి చేయాల్సిన సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. జాతరలు నిర్వహించే మండలాల్లో మండల ప్రత్యేక అధికారులు పూర్తి బాధ్యత తీసుకోవాలని, భూపాలపల్లి మండలంలో కమలాపూర్, గుర్రంపేట ప్రాంతాల్లో రెండు జాతరలు జరుగుతున్నందున ఇద్దరు ప్రత్యేక అధికారులను నియమించినట్లు తెలిపారు. ఈ నెల 23వ తేదీ వరకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసి, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి మినీ మేడారం జాతరలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి ౹, సీపీఓ బాబురావు, పీఆర్ ఈఈ వెంకటేశ్వర్లు, మండల ప్రత్యేక అధికారులు సునీల్, బాబురావు, విద్యుత్ శాఖ డీఈ రాజిరెడ్డి, ఆర్డీవో హరికృష్ణ, డీఎల్పీఓ మల్లికార్జున రెడ్డి, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు తదితరులు పాల్గొన్నారు.

# మేడారంలో విద్యుత్ పనులు దాదాపు పూర్తి

**ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి**

**జాతరలో అంతరాయం లేకుండా**

**విద్యుత్ సరఫరా భద్రతకు తొలి సారిగా**

**కవర్డ్ కండక్టర్ ఏర్పాటు.**

**స్వయంగా పర్యవేక్షించిన ఎన్పీడీసీఎల్**

**సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి.**

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.

రాష్ట్ర మంత్రి వర్గ సమావేశం ఈ నెల 18న మేడారంలో జరగనున్న నేపథ్యంలో, సమ్మక్క-సారలమ్మ మహాజాతరకు సంబంధించి చేపట్టిన విద్యుత్ సరఫరా పనులు దాదాపుగా పూర్తయ్యాయని ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి వెల్లడించారు. శుక్రవారం మేడారానికి చేరుకుని జాతర విద్యుత్ ఏర్పాట్లను ఆయన స్వయంగా పర్యవేక్షి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యుత్ భద్రత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా మొట్టమొదటి సారిగా కవర్డ్ కండక్టర్ వ్యవస్థను అమలు చేశామని తెలిపారు. 11 కేవీ లైన్లు 26 కిలోమీటర్లు, 33 కేవీ లైన్లు 11 కిలోమీటర్ల మేర పనులు పూర్తయ్యాయని చెప్పారు. ఆరు టవర్ల నిర్మాణ పనులు ముగిశాయని, జంపన్న వాగు ఇరువైపులా ఉన్న విద్యుత్ లైన్లకు సేఫ్టీ గార్డింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటివరకు వివిధ సామర్థ్యాల గల 200 ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్లకు సేఫ్టీ మీటర్లు, ఏఎంఆర్ పరికరాలు అమర్చి కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతరం లోడ్ పరిస్థితిని పర్యవేక్షి స్తున్నట్లు చెప్పారు. అవసరమైన చోట్ల అదనంగా ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసే పనులు కూడా పూర్తిచేయాలని అధికారులను



ఆదేశించారు. మేడారం జాతరకు సంబంధించిన పార్కింగ్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా పనులన్నీ పూర్తయ్యాయని పేర్కొన్నారు. కన్నెపల్లి అమ్మవారి దేవాలయం వద్ద లైన్లను పరిశీలించి, అన్ని ట్రాన్స్‌ఫార్మర్లకు ఫెన్సింగ్ తప్పనిసరిగా పూర్తిచేయాలని సూచించారు. విద్యుత్ భద్రత దృష్ట్యా ఎల్‌టీ లైన్లలో స్పేసర్లు ఏర్పాటు చేసినట్లు వివరించారు. జాతర సమయంలో ఎక్కడా విద్యుత్ అంతరాయం కలగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని, మొత్తం 350 మంది సిబ్బంది విధుల్లో ఉంటారని తెలిపారు. ఇందుకు ఏజెన్సీల సిబ్బంది కూడా సహకరిస్తారని చెప్పారు. అందరికీ డ్యూటీ చార్టులు కేటాయించినట్లు వెల్లడించారు. జాతర అవసరాల కోసం నిర్మిస్తున్న 33/11 కేవీ నార్లాపూర్ సబ్‌స్టేషన్‌లో మిగిలిపోయిన పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందుగానే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, జాతరను విజయవంతం చేయడంలో విద్యుత్ శాఖ పూర్తి సహకారం అందిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) వి. మోహన్ రావు, చీఫ్ ఇంజనీర్ కె. రాజు చౌహాన్, ములుగు ఎస్ఈ ఆనందం, భూపాలపల్లి ఎస్ఈ మల్హారు, ములుగు డీఈ పి. నాగేశ్వర రావు, ఎంఆర్‌టీ !! కన్‌స్ట్రక్షన్ డీఈ సదానందం, డీఈ (టెక్నికల్) భాస్కర్, ఈఈ (సివిల్) వెంకట్ రామ్, ఏడీఈలు రాజేష్, వేణుగోపాల్, సందీప్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలను ప్రోత్సహించడం మన అందరి బాధ్యత

**నల్లబెల్లి, జనవరి 16, ప్రభాతవార్త**

యువత చెడు వ్యసనాలకు వెళ్లకుండా వారిని క్రీడల వైపు మళ్లించి ప్రోత్సహించడం మన అందరి బాధ్యతని నల్లబెల్లి గ్రామ సర్పంచ్ నాగేల్లి జ్యోతి ప్రకాష్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించి యువజ్యోతి యూత్ క్లబ్ గౌరవాధ్యక్షుడు దామ సాంబయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ వ్యాసరచన ముగ్గుల పోటీల విజయతకు బహుమతి ప్రధాన కార్యక్రమాన్ని స్థానిక గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జ్యోతి మాట్లాడుతూ క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యంతో పాటు స్నేహ సంబంధాలు మెరుగుపడతాయని ఆమె పేర్కొన్నారు. గత 26 సంవత్సరాల నుండి నిస్వార్థంగా క్రీడల అభివృద్ధి తన ధ్యేయంగా నిర్విరామంగా ప్రతి



సంవత్సరం క్రీడలు నిర్వహిస్తున్న దామ సాంబయ్య ను సర్పంచ్ తో పాటు వక్తలు అభినందించారు. అనంతరం విజేతలకు బహుమతి ప్రధానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల ఐక్యవేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి. అన్నగారిన వర్గాల ఐక్యవేదిక వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు పరికి కోర్నెల్. తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య. ప్రధానోపాధ్యాయుడు యాకూబ్ రెడ్డి. ఉపాధ్యాయులు గోవర్ధన్. రమేష్. మాజీ సర్పంచ్ గుండాల కుమారస్వామి. వివిధ సంఘాల నాయకులు తడక అశోక్ గౌడ్ క్యాతం శ్రీనివాస్. పాండవుల రాంబాబు. కోటగిరి నారాయణ. బహుమతుల దాతలు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని పలు గ్రామాలలో యువజన సంఘాల ఆధ్వర్యంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని వివిధ క్రీడలు నిర్వహించారు. ఆయా గ్రామాల సర్పంచు ల చేతుల మీదుగా విజేతలకు బహుమతి ప్రధాన కార్యక్రమం చేపట్టారు. మొత్తంగా సంక్రాంతి పండగ మండలంలోని అన్ని గ్రామాలలో ఆనందోత్సవాల మధ్య వివిధ క్రీడల మధ్య మండల ప్రజలు సంతోషంగా జరుపుకున్నారు.

## జాతరలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ప్రారంభం

**నల్లబెల్లి, జనవరి 16, ప్రభాతవార్త**



మండలంలోని నాగరాజు పల్లి శివారు మద్ది మేడారం జాతరలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను ఇటీవల ఏర్పాటు చేయగా ఆ నూతన ట్రాన్స్ఫారంను జాతర చైర్మన్ పబ్బు రాజేష్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రాబోయే మేడారం సమ్మక్క సారలమ్మ జాతరలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తుగా జాతర ప్రాంగణంలో అభివృద్ధి పనులను చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. గతంలో జరిగిన జాతరను విద్యుత్ సమస్యతో పాటు కనీస సౌకర్యాల విషయంలో భక్తులు ఇబ్బందులను ఎదుర్కొన్నారని అలాంటి ఇబ్బందులను అధిగమించేందుకే ఇటీవల ప్రభుత్వం నిధులు విడుదల చేయడంతో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చొరవతో ఈ అభివృద్ధి పనులను చేపట్టినట్లు చైర్మన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఎరుకల లలిత రఘున, ఏడాకుల సరోజన సంపత్ రెడ్డి. గుండ్లపాడు మాజీ సర్పంచ్ కడదురి. కట్టయ్య. జాతర పూజారి దురిశెట్టి నాగరాజు. హరికృష్ణ. మాజీ పిఏసిఎస్ డైరెక్టర్ చిట్యాల ఉపేందర్ రెడ్డి. చెంచు కుమారస్వామి. కదురు. నాగరాజు. చెంచు. కుమారస్వామి. దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు. మందలింగారెడ్డి. సారీనేని గోపాలరావు. కన్నబోయిన సాంబయ్య పెద్దల బుచ్చిరెడ్డి. కదులు దామోదర్. వల్ల పైడి. చెంచు. మహిపాల్. గోనె. విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక వేలం వాయిదా

**తల్లాడ, జనవరి 16, ప్రభాతవార్త**

పట్టుకున్న ఇసుకను శుక్రవారం వేలం వేయాల్సి ఉండగా అనివార్య కారణాలవల్ల వాయిదా వేయడం జరిగిందని తహసీల్దార్ టి. కరుణాకర్ రెడ్డి తెలిపారు. త్వరలోనే వేలం వేసే తేదీని ప్రకటన చేస్తామని తహసీల్దార్ తెలిపారు.

## ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు



**తల్లాడ, జనవరి 16, ప్రభాతవార్త**

మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలో బొడ్రాయి యూత్, వెంకటాచలపతి దేవస్థానం ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలకు ప్రజల నుండి మంచి స్పందన లభించింది. గ్రామానికి చెందిన ప్రవాస భారతీయుడు శీలం నరేందర్‌రెడ్డి, స్వప్న దంపతుల సహకారంతో కార్యక్రమం ఏర్పాటు చేసి, బహుమతులు కూడా ఎన్ఆర్ఐ స్థాయిలో విజేతలకు అందజేశారు. అన్ని కులాల వారు బేదాభిప్రాయం లేకుండా రంగుల పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోటీలకు న్యాయ నిర్ణేతలుగా న్యాయవాదులు అయితగాని జనార్ధన్, కోటేరు స్పందనారెడ్డి, మౌనికా రెడ్డి, కాటినేని దుర్గ, దారా ప్రమీల వ్యవహరించారు. ఈ సందర్భంగా 120 మంది వేసిన ముగ్గులు సాంప్రదాయాలతో పాటు సమైక్యతా భావాన్ని గుండెకు హత్తుకునేలా ముగ్గులు వేశారని న్యాయ నిర్ణేతలు అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఇటుకల చలపతి గౌడ్, బోజెడ్ల దిలీప్, అయిలూరి చిన్న కృష్ణారెడ్డి, సంధ్య, లోకేష్‌రెడ్డి, విజయలక్ష్మి పాల్గొన్నారు.

## తల్లాడలో గోదా దేవి కళ్యాణం



**తల్లాడ, జనవరి 16, ప్రభాతవార్త**

శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యం లో గోదా దేవి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షుడు దాళంశెట్టి శ్రీనివాసరావు, చలమల రాధాకృష్ణమూర్తి, కంభంపాటి కాలేశ్వరరావు, కోటగిరి రాధ, యాసా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ

**నర్మెట, జనవరి 16 ప్రభాతవార్త :**



నర్మెట మండలంలోని ఆగపేటకు చెందిన నక్క మల్లయ్య అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. కాగా, ఎమ్మెల్యే డాక్టర్ పుల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదేశాలతో సర్పంచ్ డాక్టర్ పగటిపాటిరాజు మృతుడు కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. పరామర్శించినవారిలో ఉపసర్పంచ్ అనిల్‌కుమార్, వార్డు సభ్యులు శ్వేతా కళ్యాణి, జయంతి, శ్రీవాణి, సునీత, నాయకులు పరమేష్, ఆంజనేయులు, కార్తీక్, మాజీ ఎంపీటీసీ బుడ్డా స్నేహలత, భాస్కర్ తదితరులు ఉన్నారు.

## తుమ్మల, దయానంద్‌లను కలిసిన మండల కాంగ్రెస్ నాయకులు



**తల్లాడ, జనవరి 16, ప్రభాతవార్త**

వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర



నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్‌లను తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు, పలువురు సర్పంచ్‌లు కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. గండుగులపల్లిలో మంత్రి తుమ్మలను కలవగా స్థానిక సంస్థల ఎన్నికల మాదిరిగానే మున్సిపాలిటి ఎన్నికల్లో కూడా సత్తా చాటాలని కోరారు. దయానంద్ మాట్లాడుతూ పంచాయితీ ఎన్నికల్లో జరిగిన సంఘటనలు పునారవృతం కాకుండా చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దుండేటి వీరారెడ్డి, తూము వీరభద్రరావు, పైడిపల్లి రవి, మారెళ్ళ మల్లిఖార్జునరావు, తవిడిశెట్టి యుగంధర్, తాళ్ళ జోసెఫ్, కోడూరి రాము, పగడాల లచ్చిరెడ్డి, సర్పంచ్‌లు పోట్రు శరత్, మర్సకట్ల ఇందిర, మోదుగు తిరుమలరావు పాల్గొన్నారు.

## పొంగులేటిని కలిసిన కుర్నవల్లి సర్పంచ్



**తల్లాడ, జనవరి 16, ప్రభాతవార్త**

రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కుర్నవల్లి సర్పంచ్ ఎక్కిరాల శేషమ్మ కలవగా ఆశీర్వదించారు. గెలిచిన తరువాత పొంగులేటి, ఎమ్మెల్యేలు నియోజక వర్గ స్థాయిలో సర్పంచ్‌ల సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయగా హాజరు కాని శేషమ్మ శుక్రవారం ఖమ్మంలో పొంగులేటిని కలవడం కాంగ్రెస్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ కార్యక్రమంలో అయిలూరి వెంకట కోటారెడ్డి, గంటల వెంకటాచారి, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో చురుకుగా పాల్గొనాలి

### -షీటీం ఎస్ఐ స్వాతి



**నర్సంపేట, జనవరి 16, ప్రభాతవార్త**

మహిళలు అన్ని రంగాల్లో చురుకుగా పాల్గొంటేనే సమాజం సంపూర్ణంగా అభివృద్ధి చెందుతుందని షీ టీం ఎస్సై స్వాతి అన్నారు. నూతన మున్సిపాలిటీ విలీన గ్రామంలో ఒకటి అయిన మహేశ్వరం గ్రామంలో అరుణోదయ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో 201011 పదవ తరగతి మిత్రులు తమ చిన్ననాటి మిత్రుడు శశిప్రీతం జ్ఞాపకార్థంగా ముగ్గుల పోటీల కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇట్టి కార్యక్రమనికి ముఖ్య అతిధిగా నర్సంపేట షీ టీం ఎస్సై స్వాతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుడి ఏ సమస్య వచ్చినా దీటుగా ఎదుర్కొని పోరాడే తత్వం అలవాటు చేసుకోవాలి అని తెలిపారు. అలాగే గ్రామ మహిళలకి షీ టీం గూర్చి అవగాహన కల్పించారు. అనంతరం పోటీలలో గెలిచిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఇట్టి కార్యక్రమంలో వారి ప్రధానోపాధ్యాయులు మోర్తాల గోపాల్ రావు, శశిప్రీతం కుటుంబ సభ్యులు కొయ్యడ విజయ, జనప్రియ, సంతోష్, ఉపాధ్యాయులు పెండ్యాల పురుషోత్తం, ఆకారపు కృష్ణమూర్తి, జినుకల నర్సింహారాములు, పోరెడ్డి నర్సి రెడ్డి, మాడుగుల రాజిరెడ్డి, బాబు, పురపాలక సంఘ సిబ్బంది, న్యాయ నిర్ణేతలు, మిత్రులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

**దుగ్గొండి, జనవరి 16, ప్రభాతవార్త**



సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని స్థానిక ఎస్ఐ రావుల రణదీర్‌రెడ్డి అన్నారు. మండలంలోని గండి మహేశ్వరం గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు తలుచుకుంటే ఏ పనినైనా సాదిస్తారన్నారు. అనంతరం గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. మొదటి బహుమతి తొగరు అఖిల 3016, రెండవ బహుమతి పొశాల ప్రియాంక 2016, తృతీయ బహుమతి కూరతోట విజయ, 1016లు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కూరతోట స్వప్న సురేష్, పోలోజు బిక్షపతి, రవి, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్‌స్టార్ బ్లడ్ డోనర్స్ ఆధ్వర్యంలో రక్తదానం

గార్ల,జనవరి16,ప్రభాతవార్త:



గార్ల మండలంలోని మారుమూల గ్రామమైన పినిరెడ్డిగూడెంలో యువత ఏర్పాటు చేసిన రెడ్ స్టార్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎంతో మంది రోగులకు రక్తదానం చేయడం అభినందనీయమని సర్పంచ్ బానోత్ పార్వతిహతిరాంనాయక్, ఎస్సై బి.సాయికుమార్‌లు అన్నారు. రెడ్‌స్టార్ బ్లడ్ డోనర్స్ ఏడవ వార్షికోత్సవం సందర్భంగా గురువారం స్థానిక బస్టాండ్‌లో తలసేమియా బాధితులకు ఏర్పాటు చేసిన మహారక్తదాన శిభిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. అన్నిదానాల కంటే రక్తదానం గొప్పదన్నారు. మానవతా దృక్పథంతో రక్తదాతలు ముందుకు వచ్చి రక్తదానం చేయాలన్నారు. ఇప్పటి వరకు అనేక ప్రాంతాల్లో 837మందికి రెడ్‌స్టార్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ద్వారా రక్తదానం చేసినట్లు క్లబ్ కన్వీనర్ చింత కొండలరావు, కోకన్వీనర్ వంగూరి ప్రణయ్‌కృష్ణలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జరీనాబేగం, నోడల్ అధికారి డాక్టర్ రాజ్‌కుమార్‌జాదవ్, కందునూరి శ్రీనివాస్, వెంకటరెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, పినిరెడ్డిగూడెం ఉపసర్పంచ్ కొండల్‌రావు, వెంకటేశ్వర్లు, ఎల్లయ్య, వీరభద్రం, వెంకన్న, కొండయ్య, ఉపేందర్, శ్రీనివాస్, సుధీర్, అనిల్, నాగేంద్రబాబు, నరేష్, శివకుమార్, రణధీర్, శ్రీకాంత్, ఉపేందర్, వెంకటేశ్వర్లు, ప్రణయ్, సాయి, శాంతికుమార్, మహేష్, వినీత్, సాయి, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## మృత కుటుంబాలకు పుట్ట మధు పరామర్శ

పలిమెల, జనవరి 16, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమేల మండలం పంకెన గ్రామంలో మోతె సమ్మయ్య, దుర్గం మొండయ్య లు ఇటీవల మరణించగ వారి కుటుంబాలను శుక్రవారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించి ఓదార్చారు. మృతుల కుటుంబాలకు ఆత్మశాంతి చేకూరేలా ప్రగాడ సంతాపం వ్యక్తం చేశారు. వారివెంట బిఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## బదిలీపై వచ్చిన సిఐని కలిసిన కాంగ్రెస్ నాయకులు

బయ్యారం,ప్రభాత వార్త,,జనవరి 16,

గార్ల బయ్యారం సీఐ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఎల్.రవీందర్ ను స్థానిక పోలీస్ స్టేషను లో శుక్రవారం మండల కాంగ్రెస్ నాయకులు మాజీ మండల అధ్యక్షుడు రేలాగిరెడ్డి,మాజీ ఎంపీపీ గుగులోత్ కిషన్ నాయక్,బయ్యారం పట్టణ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి,ఇతర నాయకులు పెద్దినేని వెంకటేశ్వరరావు,కొండ్రెడ్డి సోమిరెడ్డి తదితరులు కలిసి సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మండల రాజకీయలపై,ఇతర విషయాలపై సీఐ నాయకులను అడిగి తెలుసుకున్నారు.



## మృతుడి కుటుంబానికి పూర్వ విద్యార్థుల సహాయం

బయ్యారం,ప్రభాత వార్త,జనవరి 16.



బయ్యారం మండలం కేంద్రంలో ముస్తఫా నగర్ కు చెందిన ఫిజికల్ డైరెక్టర్ షేక్ బిక్కం(43) ఇటీవల మరణించారు.బాధిత కుటుంబానికి బయ్యారం హైస్కూలులో బిక్కంతో పదవ తరగతి వరకు చదువుకున్న పూర్వ విద్యార్థులు వారి కుటుంబానికి పదివేలు ఆర్థిక సాయం చేశారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ మా చిన్న నాటి మిత్రుడి ఆకస్మిక మరణం మా అందరికీ తీరని లోటు అని వారు కన్నీటిపర్యంతం అయ్యారు..తదానంతరం బిక్కం తల్లిని,కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ కార్యక్రమంలో కొండూరు రవికుమార్,వల్లాల వెంకన్న, మీరా సయ్యద్,మీరా, కిషన్ గంట కృష్ణ రాఘవరెడ్డి, నర్సిరెడ్డి, మంగీలాల్, కోమలి, షమీనా, కవిత, ఆఫీజ్, తదితరులు పాల్గొన్నారు.

## ఊరంతా క్యాలెండర్ల పంపిణీ ప్రారంభించిన డిఇఓ

మల్యాల /ప్రభాతవార్త

మండలంలోని లంబాడి పెల్లి లో బి.ఆర్.ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మిల్కురి మల్లారెడ్డి గ్రామ అభివృద్ధి ధ్యేయంగా ప్రజలకు అవగాహన కల్పిస్తూ రూపొందించిన 2026 క్యాలెండర్ ను సంక్రాంతి పర్వదినం సందర్భంగా కరీంనగర్ డీఈవో శ్రీరామ్ మొండయ్య, మై విలేజ్ షో గంగవ్వ లు కలిసి ఆవిష్కరించారు, ఈ సందర్భంగా, లంబాడి పెల్లి గ్రామంలోని ప్రతి ఇంటికి ప్రతి సంవత్సరం క్యాలెండర్ ను అందజేసినట్టే ఈ సంవత్సరం కూడా పంపిణీ చేస్తున్నట్లు మల్లారెడ్డి తెలిపారు, కార్యక్రమంలో నారాయణ, దుర్గయ్య, మల్లయ్య, మధు పాల్గొన్నారు,అంతేకాకుండా, గ్రామంలో ముగ్గులు, ఆటల పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు,

## మల్యాల లో 78 వ భారత సైనిక దినోత్సవం

మల్యాల/ ప్రభాతవార్త

మల్యాల మండల కేంద్రంలో 78వ భారత సైనిక దినోత్సవం నిర్వహించారు, దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన జవానులకు సలాం చేస్తూ, జై భారత్ , జై సలాం , నినాదాలతో మల్యాల లోని బ్లాక్ చౌరస్తా లోని అంబేద్కర్ విగ్రహం నుండి అంగడి బజార్ వరకు యువకులు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు, ఈ సందర్భంగా దేశం కోసం నిరంతరం సరిహద్దుల్లో విధులు నిర్వహిస్తున్న సైనికులకు వందనాలు తెలిపారు, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి సైన్యంలో చేరే దేశ సేవ చేయాలని అన్నారు,

## ముగ్గుల పోటీ విజేతలకు బహుమతుల అందజేత

మల్యాల/ ప్రభాతవార్త

మండలంలోని గొల్లపల్లిలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలను నిర్వహించారు, ఈ సందర్భంగా గ్రామానికి చెందిన అనేకమంది యువతులు ఉత్సాహంగా ముగ్గుల పోటీలలో పాల్గొని తమ ప్రతిభ చాటారు, ఈ ముగ్గుల పోటీలను గ్రామస్తులు ఆసక్తిగా తిలకించారు, ఈ సందర్భంగా, పోటీలలో ఎంపికైన వారికి ఉత్తమ బహుమతులను గ్రామ సర్పంచ్ గడ్డం నడిపి మల్లేశం అందజేశారు, కార్యక్రమంలో వార్డు సభ్యులు, యువకులు పాల్గొన్నారు,



## కొండగట్టు గౌడ నిత్యాన్నదానం సత్రం అభివృద్ధి కమిటీ ఎన్నిక

మల్యాల/ ప్రభాత వార్త



మల్యాల మండలం కొండగట్టు గౌడ నిత్యాన్నదానం సత్రం అభివృద్ధి కమిటీని శుక్రవారం ఏక గ్రీవంగా నియామకం చేసినట్లు ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ మంద వేణుగోపాల్ గౌడ్ తెలిపారు. ట్రస్ట్ గౌరవ చైర్మన్ గా గంధమల్ల రాములు గౌడ్ (హైదరాబాద్ ), వైస్ చైర్మన్ లుగా బుర్ర అంజయ్య గౌడ్ (కొండగట్టు ),గొల్లపెల్లి చంద్రశేఖర్ గౌడ్ (జగిత్యాల ),జనరల్ సెక్రటరీ గా మడ్డి శ్రీనివాస్ గౌడ్ (గుండి ), ట్రెజరర్ గా గొల్లపెల్లి వెంకట రమణ గౌడ్ (జగిత్యాల ),అధికార ప్రతినిధి గా దూలం కళ్యాణ్ కుమార్ గౌడ్ (సర్పంచ్ బూరుగుపల్లి ), జాయింట్ సెక్రటరీలుగా కోల రాజేశం గౌడ్ (కొండగట్టు )బుర్ర జలందర్ గౌడ్ (చల్ గల్ )గొల్లపెల్లి సత్యం గౌడ్ (జగిత్యాల )అబ్బూరి మల్లేశం గౌడ్ (చల్ గల్ ),ప్రచార కార్యదర్శులుగా కోరెపు శ్రీకాంత్ గౌడ్ (నిజామాబాద్ )మాచెర్ల భాస్కర్ గౌడ్ (బూరుగుపల్లి )బుర్ర ప్రమోద్ గౌడ్ (చల్ గల్ ), లీగల్ అడ్వైజర్లుగా ఆమిదాల కరుణాకర్ గౌడ్ (హైదరాబాద్ )దూలం తిరుపతి గౌడ్ (కరీంనగర్ ),ముఖ్య సలహాదారులుగా కరబూజ శ్రీనివాస్ గౌడ్(మల్యాల) మర్రిపెల్లి నారాయణ గౌడ్ (ఇటిక్యాల) ఉత్కం సాయగౌడ్ (ఇటిక్యాల )డాక్టర్ ఎస్ సురేష్ గౌడ్ (కరీంనగర్ )డాక్టర్ బుర్ర ప్రశాంత్ కుమార్ గౌడ్ (జగిత్యాల ),ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ఏపూరి పర్షరాం గౌడ్ (సర్పంచ్ కల్లెడ)మూల శ్రీనివాస్ గౌడ్ (మండల గౌడ సంఘం అధ్యక్షులు బుగ్గారం) బాలగోని మల్లేశం గౌడ్ (కరీంనగర్ )తాళ్ళ రాజశేఖర్ గౌడ్ (మల్యాల )గుర్రం మహేష్ గౌడ్ (మత్యంపేట )మంద సాగర్ గౌడ్ (మల్యాల ) దాసరి రాకేష్ గౌడ్ (గంగాధర )మంజ లక్ష్మి నారాయణ గౌడ్ (బూరుగుపల్లి ) పెరుమాండ్ల నారాయణ గౌడ్ (కరీంనగర్ )కరబూజ నర్సయ్య గౌడ్ (అడ్వకేట్ జగిత్యాల ) అబ్బోరి రాజ నర్సయ్య గౌడ్ (మెట్ పల్లి )ఏకగ్రీవంగా నియామకం చేసినట్లు తెలిపారు ,కొండగట్టు పుణ్యక్షేత్రానికి ఎంతో మంది గౌడ కులస్తులు దర్శనం కు వస్తారని,వారికి సౌకర్యార్థం నిత్యాన్నదానం సత్రం ఏర్పాటు చేసి నిరంతరంగా అన్నదాన సేవలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.

## కొండగట్టులో కొబ్బరికాయ కొడితే రూ 10 వసూల్ !

మల్యాల/ ప్రభాతవార్త

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో భక్తులు కొబ్బరికాయ కొట్టేచోట వసుళ్ల పర్వానికి కొందరు తెర లేపినట్లు సామాజిక మాధ్యమాలలో వైరల్ అవుతుంది, భక్తులు ఎంతో దూరం నుంచి ఎన్నో కోరికలతో స్వామివారి సన్నిధి కి వచ్చి టెంకాయ మొక్కు తీర్చుకునేందుకు వస్తే కొబ్బరికాయలు కొట్టే స్థలం వద్ద భక్తుల నుండి అక్రమంగా రూ,10 లను వసూలు చేస్తున్నట్లు అంజన్న భక్తులు సోషల్ మీడియాలో ఆవేదన వ్యక్తం చేశారు, ఆలయ అధికారులకు ఈ సంగతి తెలియదా లేక పట్టించుకోరా?అని ప్రశ్నించారు, అంజన్న సన్నిధిలో ఇదేం అవినీతి బాగోతం అని పలువురు భక్తులు విమర్శిస్తున్నారు,కొండగట్టు దేవస్థానంలో భక్తులు నిలువు దోపిడీకి గురవుతున్న పట్టించుకునే వారు కరువయ్యారని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఇప్పటికైనా అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు,

## చక్రబంధంలో మల్యాల అంగడి బజార్

మల్యాల /ప్రభాతవార్త

మల్యాల మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయం ముందు అంగడి బజార్ ప్రాతం ప్రతి శుక్రవారం చక్రబంధంలా తలపిస్తుంది, ప్రతి శుక్రవారం జరిగే వారసంతకు వచ్చే వాహనాల ప్రజల రద్దీతో అంగడిమర్రి రద్దీగా మారుతుంది, అంత బాగానే ఉన్నా,, అంగడి బజార్ రోడ్డు మాత్రం ట్రాఫిక్ చక్రబంధంలో వాహనదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, ఒకవైపు వార సంతకు వచ్చిన జనం, మరోవైపు పెగడపల్లి, తక్కలపల్లి ,తాటిపల్లి, బలవంతపూర్ ఇతర ప్రాంతాలకు వెళ్లే వాహనదారుల రద్దీతో వాహనదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, అంగడి వద్ద వాహనాలతో ట్రాఫిక్ జామ్ ఏర్పడుతుంది, దీనివల్ల సంతకు వచ్చే జనం స్థానికులు కూడా అవస్థలు పడుతున్నారు, ఈ ప్రాంతం నుండి వెళ్లేందుకు వాహనదారులు రాకపోకలకు కూడా అనేక అవస్థలు పడుతున్నారు , అంగడి మరీ వద్ద ట్రాఫిక్ నియంత్రణకు, ఆటోలు వాహనాల పార్కింగ్, రోడ్డు ఇరువైపులా చిరు దుకాణాలను సంతకు మార్పించి, సంతలో కూడా రోడ్డు మార్గం సాఫీగా ఉండేందుకు గ్రామపంచాయతీ తో పాటు పోలీసులు కూడా తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు,